వాడుక గల వారంలో పుస్తకాల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
19-5-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 107 పేజీలు: 16 వెల: 6.50

## భారత్ మామిడి పండ్లను తిరస్కరించిన అమెరికా

## లష్కరే ఉగ్రవాది సైఫుల్లా ఖలీద్ హతం

5లో

# ఉచిత బస్సు రాష్ట్రమంతా వర్తింపు!



## ప్రభుత్వానికి యేటా రూ. 3,182 కోట్ల భారం

**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:** సూపర్ సిక్స్ ఎన్నికల హామీల్లో ఒకటైన కూటమి ప్రభుత్వ మహిళలకు ఉచిత బస్ ప్రయాణ పథకం అమలు తేదీ ఖరారైంది. ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాలో ఉచిత బస్సు అమలుకు సిద్ధం కావడం ఇదే ప్రథమం కావొచ్చు. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ఆగస్టు 15 నుంచి అమలు చేయనున్నట్లు నిన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.ఈ పథకంపై ఆయన స్పష్టతను ఇచ్చారు.దీని వలన ఆర్థిక భారంపడినా, ఆర్టీసీని నష్టాలకు గురిచేయని రీతిలో చర్యలు తీసుకోవాలన్నది సిఎం చంద్రబాబు ఆలోచన ప్రస్తుతం బస్సుల్లో ప్రయాణికుల ఆక్యుపెన్సీ రేషియో 69 శాతం ఉండగా, అది 94 శాతానికి చేరుకుంటుందని భావిస్తున్నారు. తెలంగాణ, కర్ణాటకల మాదిరిగానే రాష్ట్రమంతా వర్తించేలా మహిళలకు ఉచిత ప్రయాణం అమలుచేసే అవకాశం ఉందని తెలుస్తోంది.జిల్లాలకే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని భావించినా ప్రభుత్వం ఆ ఉద్దేశం మార్చుకుంటుందంటున్నారు.

ఈ క్రమంలో ఈ పథకం వల్ల ప్రభుత్వంపై ఏటా రూ.3,182 కోట్ల మేర భారం పడనుందని అంచనా వేస్తున్నట్లు ఎపి రోడ్డు రవాణాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేసారు. సిఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా ఈ పథకం ఉంటుందని వివరించారు.పథకాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు తీసుకుని వెళ్లగలమన్న దీమా చంద్రబాబుది. మహిళా ప్రయాణికుల సంఖ్య కూడా నిత్యం మరో 10.84 లక్షలకు పెరుగుతుందని ప్రాథమికంగా >>2

## ప్రజాభిప్రాయం మేరకే

# పథకాల అమలు

● 10 అంశాలపై ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ ● వచ్చే నెలనుంచే 'తల్లికి వందనం' కార్యక్రమం ● పలు సర్వేల నుంచి కూడా సమాచార సేకరణ ● అవినీతి రహితంగా కార్యాచరణ: సిఎం చంద్రబాబు



**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజాభిప్రాయానికి అనుగుణంగానే అభివృద్ధి కార్య క్రమాలను అమలు చేస్తున్నామని సిఎం చంద్ర బాబు తెలిపారు.ప్రతి పథకం విషయంలో లబ్ధిదారులకు నేరుగా ఫోన్ చేసి వారికి విషయాన్ని తెలిపి,వారి సూచనలు తీసుకుంటున్నామని వివరిం చారు. 'ఎక్స్'వేదికగా ఆయన రాష్ట్రంలో 10 అంశా లపై ఐవిఆర్ఎస్‌తో ద్వారా ప్రజల నుంచి తీసు కుంటున్న ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నామన్నారు. అందువలనే కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను కచ్చితంగా అమలు చేయగలుగుతున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలు విషయంలోను ఐవి ఆర్ఎస్ ద్వారా అనేకవిషయాలపై ఒక అవగాహ నకు వస్తున్నామన్నారచు.ఐవిఆర్ఎస్ పాటు వివిధ రూపాల్లో నేరుగా లబ్ధిదారుల నుంచి అభిప్రాయాల సేకరణ తీసుకుంటున్నామన్నారు. పింఛన్ల పంపిణీ, దీపం పథకంఅమలు, అన్న క్యాంటీన్ నిర్వహణ, ఇసుక సరఫరా, ఆసు పత్రులు, దేవాలయాల్లో సేవలపై వివిధ రూపాల్లో సమాచారం సేకరణ..'ప్రజలే ముందు' (పీపుల్‌పస్ట్) అనే విధానంలో ప్రజల అభిప్రాయాలు, అంచనాల మేరకు ప్రతి ఉద్యోగి, ప్రతి అధికారి, ప్రతి విభాగం పనిచేయాలని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల లబ్ధిదారుల నుంచి నేరుగా సేకరించిన సమాచారం ఆధారంగా ఎప్పటికప్పుడు సమీక్షను నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ సేవలపై నేరుగా లబ్ధిదారులు ఏమంటు న్నారు అనే అంశంపై ఐవిఆర్ఎస్‌తో పాటు వివిధ రూపాల్లో సర్వేలు నిర్వహించారు. ఈ సర్వే రిపోర్టుల ఆధారంగా శాఖల వారీగా అధికారులత చర్చిస్తున్నామన్నారు. వారి ద్వారా నివేదికలను తీసుకుని అమలు చేస్తున్నామన్నారు..ఎవరు ఏం చెప్పినా లబ్ధిదారుల మాటే ఫైనల్ అని, ప్రజలు క్షేత్ర స్థాయి నుంచి ఇచ్చిన ఫీడ్‌బ్యాక్‌నే ప్రామా ణికంగా తీసుకుంటామని అధికారులకు సిఎం స్పష్టం చేశారు. కొన్ని శాఖల్లో కింది స్థాయి సిబ్బంది నుంచి పైస్థాయి వరకు విధానాల అమల్లో ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం అవ్వడంపై సిఎం సంతోషంగా ఉదన్నారు. కొన్ని శాఖల్లో 11నెలల కాలంలో అనుకున్న స్థాయిలో మార్పు రాకపోవ డంపై సిఎం లోతుగా సమీక్షించారు. కారణాలు తెలుసుకుని దానికి అనుగుణంగా మార్పులు తేవా లని అధికారులకు సూచనలు చేసామన్నారు. ప్రభుత్వ సేవల్లో వేగం, నాణ్యత పెరగాలని, పథ కాల పంపిణీలో 1 శాతంకూడా అవినీతి ఉండకూ డదని స్పష్టం చేశారు. ప్రజల సంతృప్తి అంశంలో క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితుల ఆధారంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలని సూచించారు. పథకాల లబ్ధిదారుల నుంచి నేరుగా సేకరించిన సమాచారం ఆధారంగా ఆయా శాఖల పనితీరుపై అధికారులతో సీఎం చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ సిబ్బంది, ఉద్యోగులు, అధికారులపై వచ్చిన ఫీడ్ బ్యాక్‌పై అధికారులు చంద్రబాబుకు నివేదిక అందించారు.

పింఛన్ల పంపిణీ, దీపం పథకం అమలు, అన్న క్యాంటీన్ నిర్వహణ, ఇసుక సరఫరా వంటి పథకాలు, పాలసీలపై వివిధ రూపాల్లో సేకరించిన సమాచారంపైనా చంద్రబాబు ఆరా తీశారు. ప్రభు త్వానికి సంబంధించిన ఏడు శాఖల్లో పథకాలు, కార్యక్రమాలపై సేకరించిన సర్వే ఫలితా లపై అధికారులు ముఖ్యమంత్రికి ప్రజెంటే >>2

## పది రోజుల్లో కేరళకు 'నైరుతి'

**విజయవాడ,మే 18,ప్రభాతవార్త ప్రతినిధి:** నైరుతి ఋతుపవనాలు మరో పది రోజుల్లో కేరళను తాకనున్నాయని వాతావరణ విభాగం (ఎఐండి) వెల్లడించింది. వాస్తవానికి ఇవి ఈ నెల 22న అండమాన్‌ను,26న శ్రీలంకను తాకొచ్చని భావించగా.. అందుకు పది రోజుల ముందుగానే శ్రీలంకలోకి ప్రవేశించాయి. ప్రస్తుతం శ్రీలంక,అండమాన్‌లో విస్తరించాయి. తాజాగా ఈ నెల 27 నాటికి కేరళను తాకే అవకాశం కనిపిస్తోందని ఐఎండి తెలిపింది. రాబోయే రోజుల్లో మరింత వేగంగా కదలడా నికి అనుకూల పరిస్థితులున్నాయని చెప్పింది. మరో వైపు పశ్చిమ బంగాళాఖాతంలో ఉపరి తల ఆవర్తనంకొనసాగుతోంది. దీని ప్రభావంతో రాగల మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షా లకు అవకాశం ఉందని ఐఎండి పేర్కొంది.

## ప్రధాని పర్యటన ఏర్పాట్లపై మంత్రుల కమిటీ

**విజయవాడ మే 18 ప్రభాతవార్త ప్రతినిధి:** వచ్చేనెల 21న ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు పర్యవేక్షించేం దుకు ఐదుగురు మంత్రులతో కూడిన కమిటీని ప్రభుత్వంనియమించింది. కమిటీలో మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, కందుల దుర్గేష్ ఉన్నారు. కన్వీనర్‌గా వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు వ్యవహరిస్తారని ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది.

## మాజీ ఎంపి నందిగం సురేష్ అరెస్ట్

**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీకి చెందిన మాజీ ఎంపి నందిగం సురేష్‌ను పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. టిడిపి కార్యకర్త ఇసకపల్లి రాజుపై దాడి కేసులో సురేశ్ అరెస్టు అయినట్లు వెల్లడైంది. నందిగం సురేశ్ ను ప్రస్తుతం తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రాజధాని పరిధిలోని ఉద్దండ రాయునిపాలెంలో టిడిపి నేత రాజుపై వైఎస్సా ర్సీకి చెందిన మాజీ ఎంపి నందిగం సురేశ్ దాడికి పాల్పడ్డారన్నది అభియోగం. శనివారం రాత్రి ఈ ఘటన చోటుచేసు >>2

## చికిత్స కోసం అమెరికాకు కొడాలి నాని!

**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:** గుండె సమస్యతో భాధపడుతూ ముంబయి లోని ఓ ఆస్పత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్న వైఎస్సార్సీ నేత,మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వర రావు(నాని) హైదరాబాద్ చేరుకు న్నారు. మెరుగైన చికిత్స కోసం అమెరికాకు వెళ్లే యోచనలో నాని ఉన్నట్లు సమా >>2

## 'సీమ' రైల్వే ప్రాజెక్టులకు

# రూ. 13,878 కోట్లు



### కొత్త రైలు మార్గాల నిర్మాణానికి రూ.8,358.12 కోట్లు

### డబ్లింగ్ రైలు మార్గాలకు రూ.3,344.77 కోట్లు

### రైల్వే విద్యుదీకరణ పనులకు రూ.2,113.82 కోట్లు

### ప్రాజెక్టు నిర్మాణాల సర్వేల నిర్వహణ, భూసేకరణ తుది సర్వేలకు రూ.61.31 కోట్లు

**గుంతకల్లు రైల్వే,మే 18,ప్రభాతవార్త:** ప్రస్తుత 2025-26ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాయలసీమ జిల్లాలలో కొత్తగా చేపట్టనున్న, పనులు జరుగుతున్న వివిధ ప్రాజెక్టులకు రూ.13,878.29కోట్లను రైల్వే శాఖ కేటాయించింది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో సమర్పిం చిన బడ్జెట్‌లో రైల్వే శాఖకు కేటాయించిన ఈనిధులను రైల్వే శాఖ కన్సాలిడేటెడ్ బడ్జెట్ స్టేట్‌మెంట్ (సిబిఎస్)లో రాష్ట్రంలోని రాయలసీమ ప్రాంతంలో జరుగు తున్న వివిధరైల్వేప్రాజెక్టులను మంజూరుచేసిన నిధులవివరాలు ఇలా వున్నాయి.

**నూతన రైలు మార్గాలు :**

కంభం-ప్రొద్దుటూరు రైలు మార్గానికి రూ.1,575.55కోట్లు, రాష్ట్ర రాజధాని అమరావతి మీదుగా విజయవాడ-గుంటూరు మధ్య నిర్మించనున్న రైలు మార్గానికి రూ.2,679.59కోట్లు, మునిరాబాద్-మహబూబ్‌నగర్ ప్రాజెక్టుకు రూ.1,813కోట్లు, కళ్యాణదుర్గం మీదుగా రాయదుర్గం-తుముకూరు రైలు మార్గానికి రూ.1,687.19కోట్లు, మరికుప్పం-కుప్పం ప్రాజెక్టుకు రూ.279.65 కోట్లు, మలుగూర్-పాలసముద్రంకు రూ.323.14కోట్లు చొప్పున కేటాయిం చారు. ధర్మవరం-పాకాల-కాట్పాడి డబ్లింగ్ రైలు మార్గానికి రూ.2,900 కోట్లు, ఎర్రగుంట్ల బైపాస్ లైన్ నిర్మాణానికి రూ.48.74కోట్లు, యలహంక-పెనుకొండకు రూ.988.37కోట్లు, పెనుకొండ-ధర్మవరం డబ్లింగ్ ప్రాజెక్టుకు రూ.307.66కోట్లు చొప్పున కేటాయించారు.

**రైల్వే విద్యుదీకరణ ప్రాజెక్టులకు :**

యలహంక-పెనుకొండ-శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం ధర్మవరం-గుత్తి విద్యుత్‌రైలుమార్గానికి రూ.402.13 కోట్లు, నల్లపాడు-గుంతకలు >>2

## పిఎస్ఎల్‌వి సి-61 రాకెట్ విఫలం



### రక్షణ ఉపగ్రహం కక్ష్యకు చేరకముందే గతి తప్పిన రాకెట్

### సాంకేతిక లోపాలను విశ్లేషిస్తున్నామన్న ఇస్రో చైర్మన్ వి. నారాయణన్

### కీలక ఉపగ్రహ వైఫల్యంతో అందరిలో నిరాశ, నిస్పృహలు



ఇస్రో చైర్మన్ నారాయణన్

**శ్రీహరికోట (తడ),మే 18, ప్రభాతవార్త:** కోట్లాది మంది భారతీయులు ఎన్నో ఆశలతో ఎదురు చూసిన ఉపగ్రహ ప్రయోగ విజయం సిద్ధించలేదు. సరిహద్దు రక్షణలో అత్యంత కీలకం అవుతుందని భావించిన ఇఒఎస్09 ఉపగ్రహం నిర్ణీత కక్ష్యకు చేరలేదు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కుతిరుగులేని విజయాలు అందించిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస్ఎల్‌వి-సి61) ఈ సారి గతి తప్పింది. ఆదివారం ఉదయం ఉదయం సరిగ్గా 5.59 గంటలకు శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగించిన పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్ విఫలం చెందింది. కేవలం 6 నిమిషాల 16 సెకన్ల వ్యవధిలోనే దారి తప్పింది. నాలుగు దశలతో నిర్మించిన ఈ రాకెట్ మొదటి, రెండు దశలు విజయవంతంగా దాటుకుని మూడో దశలో దిశ మారిపోయింది. అది ఘన ఇంధన దశ. 1993 సెప్టెంబర్ 20న పిఎస్ఎల్‌వి సిరీస్ ప్రారంభమయింది. ఈ సిరీస్‌లోని మొట్టమొదటి రాకెట్ పిఎస్ఎల్‌వి-డి1 కూడా సరిగ్గా మూడవ దశలోనే గతి తప్పింది. అయితే ఆ తర్వాత ఎన్నో పిఎస్ఎల్‌విలు మరెన్నో గఘన విజయాలు అందిం చాయి. భారత్ ఇప్పటివరకు 63 పిఎస్ఎల్‌వి రాకెట్లు ప్రయోగించగా, ఇది మూడవ వైఫల్యం మాత్రమే. శ్రీహరికోట నుంచి రాకెట్ నింగికి దూసు కెళ్లినతర్వాత 376.8 సెకన్లకు దారి మళ్లి నట్లు సంకేతాలువచ్చాయి. ఈ రాకెట్‌ను >>2



ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఘటనలో మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

# హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం

### నగల దుకాణం దగ్ధం, 17 మంది దుర్మరణం

### మృతులలో 8 మంది చిన్నారులు

**హైదరాబాద్, (చార్మినార్) మే 18, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని చార్మినార్ సమీపంలో గల గుల్జార్‌హౌజ్ వద్ద నగల దుకాణం యజమాని ఇంట్లో ఆదివారం ఉదయం సంభవించిన భారీ అగ్ని ప్రమాదంలో 17 మంది దుర్మరణం చెందగా నలుగురిని అగ్నిమాపక శాఖ సిబ్బంది కాపాడారు. కాగా మృతులంతా నగల దు కాణం యజమానితో పాటు ఆయన సోదరుడు వారి కుటుంబీకులే కావడం, మృతుల్లో ఎనిమిది మంది చిన్నారులు, ఐదుగురు మహిళలువుండడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. గ్రౌండ్ ఫ్లోర్‌లో గల నగల దుకాణంలో ఏసి కంప్రెషర్ పేలడం వల్ల ఒక్కసారిగా మంటలు, పొగ చెలరేగి, నిమిషాల వ్య వధిలో మొదటి అంతస్తుకు, రెండవ అంత స్తుకు వ్యాపించడంతో ఆ సమయంలో గాడ నిద్రలో వున్న వారు పొగతో ఊపిరి ఆడకుండా స్పృహ కోల్పోయారు. నగల దుకాణంలో మంటలు చెలరేగిన విషయమై అగ్ని మాపక శాఖ అధికారు లకు సమాచారం అందగానే పది నిమిషాల వ్యవ ధిలో మొగల్‌పురా ఫైర్ స్టేషన్‌నుంచి రెండు యంత్రాలు, ఆ తరువాత మరో ఎనిమిది అగ్ని మాపక యంత్రాలను రంగంలో దించి మంటలను ఆర్పారు.మూడుగంటలు శ్రమించిన తరు వాతే మంటలు అదుపులోకి వచ్చాయి. >>2

# అలిపిరి వద్ద బేస్ క్యాంప్



### తిరుమల భక్తుల కోసం వసతి సౌకర్యం, దర్శన కౌంటర్లు ఏర్పాటు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల విజన్ 2047 అమలులో భాగంగా కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం దేశం నలు మూలల నుండేగాక విదేశాల నుండి విచ్చేస్తున్న భక్తులకు వసతి,దర్శన సదుపాయాలు మరింత సులభం చేయడానికి వీలుగా తిరుపతి అలిపిరి వద్ద బేస్‌క్యాంపు ఏర్పాటుకు టిటిడి సిద్ధమైంది. సుమారు 15హెక్టార్ల విస్తీర్ణంలో అభివృద్ధికి ప్రణాళి కలు రూపొందించారు. ఇక్కడే భక్తులకు వసతి సౌకర్యంతో బాటు దర్శన టిక్కెట్లు, టోకెన్లు జారీ చేసే కౌంటర్ల ఏర్పాటుకు నిర్ణయించారు.ఇందుకు అన్ని సమకూర్చేలా తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి, అధికారులు కూడా ముందుకు కదులుతున్నారు. దేశంలోని అనేక ప్రాంతాలనుండి దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రతి రోజూ లక్షమందివరకు భక్తులు వస్తున్నారు. కొండపై 50వేలమంది భక్తులు రద్దీ పెరిగిత 1,2 క్యూకాంప్లెక్స్ క్యూలైన్లు నిండిపోయి వెలుపలకు క్యూలైన్లు విస్తరిస్తున్నాయి. విపరీతమైన రద్దీతో శ్రీవారి దర్శనానికి 20గంటల నుండి 30గంటల సమయం పడుతోంది. దీంతో రద్దీకి అనుగుణంగా టిటిడి కొన్ని ప్రత్యామ్నాయ చర్యలు, నిర్ణయాలు తీసుకుంటోంది. భక్తులు తిరుమలకు చేరుకుంటే వీలైనంత వరకు త్వరగా నాలుగైదు గంటల్లోనే దేవుని దర్శనం చేయించేలా కృత్రిమమేధ (ఏఐ) ఆధారిత సేవలను ప్రారంభించాలని ఆలోచన ఉంది. ఇదే సమయంలో తిరుపతి అలిపిరిలో బేస్‌క్యాంపు ఏర్పాటు చేయడం వల్ల వసతి, దర్శన కౌంటర్లు అందుబాటులోకి తీసుకువస్తే సుమారు 30వేలమంది వరకు భక్తులు ఈ >>2



ప్రమాదానికి గురైన కారును బావిలోనుంచి బయటకు తీస్తున్న దృశ్యం (ఇన్‌సెట్) ప్రమాదానికి గురైన కారు

# వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లిన కారు

### ముగ్గురు మృతి, ప్రాణాలతో బయటపడ్డ ఇద్దరు, పీలేరు వద్ద దుర్ఘటన

**పీలేరు మే 18 ప్రభాతవార్త:** పీలేరు మండలంలో ఓ కారు వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లడంతో ముగ్గురు మృతి చెందగా, ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. కర్ణాటక రాష్ట్రం చింతామణి పరిసర గ్రామాలకు చెందిన ఐదుగురు వ్యక్తులు కేటరింగ్ నిర్వహించుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు వీరందరూ పీలేరులో కేటరింగ్ నిర్వహించడానికి ఒప్పుకున్నారు తమిళనాడు రాష్ట్రం హోసూరులో క్యాటరింగ్ నిర్వహించి ఆదివారం అర్ధరాత్రి12 గంటల ప్రాంతంలో పీలేరు బయలుదేరారు. మరో 10 నిమిషాలు ప్రయాణిస్తే పీలేరుకు చేరుకుంటారు ఈ >>2

19-5pg2exHMNWJQE.qxd:19-5pg2exHMNWJQE.qxd 1/1/02 7:54 AM Page 1





గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఆదివారం తిరంగా యాత్రలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# పథకాల అమలు

>> షన్ ఇచ్చారు. ఐవీఆర్ఎస్‌తోపాటు ఇతర రూపాల్లో లబ్ధిదారుల నుంచి సేకరించిన వివరాల ఆధారంగా రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయగా.. ప్రజల సంతృప్తి అంశంలో క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితుల ఆధారంగా ముందుకెళ్లాలని సీఎం ఆదేశించారు. ప్రజలే ఫస్ట్ అనే విధానంలో ప్రజల అభిప్రాయాలు, అంచనాల మేరకు పనిచేయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. సిఎంకు అధికారులు ఇచ్చిన ప్రజెంటేషన్‌లో వివరాలు ఇలా ఉన్నాయి. వీటిని అనుసరించి ప్రతి నెలా 1వ తేదీన ఇంటివద్దే ఫింఛన్ అందుతుందా అనే ప్రశ్నకు 94శాతం మంది లబ్ధిదారుల నుంచి సంతృప్తి వ్యక్తమైంది. పింఛను అందించిన ఉద్యోగుల ప్రవర్తనపై 90 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. మీరు పింఛను తీసుకుంటున్నప్పుడు అవినీతి గమనించారా అన్న ప్రశ్నకు 12శాతం మంది అక్కడక్కడా అవినీతి జరుగుతుందని ఫిర్యాదు చేశారు. అన్న క్యాంటీన్‌లో పారిశుధ్యంపై 82 శాతం మంది, ఆహారంలో నాణ్యతపై 91 శాతం మంది, సమయపాలనపై 84 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ధాన్యం సేకరణ విధానంపై 89.92 శాతం మంది రైతుల నుంచి సంతృప్తి వ్యక్తమైంది. గోనె సంచుల విషయంలో 30 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యతకు తగ్గ ధర లభించిందని 84 శాతం మంది అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 7 ఆలయాల్లో దర్శనాల తీరుపై సర్వే నిర్వహించగా 70 శాతం మంది భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. వసతులపై 37 శాతంమంది భక్తుల్లో అసంతృప్తి కనిపించింది. ప్రసాదంపై మాత్రం 81 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో ఆసుపత్రుల్లో అడ్మిషన్‌పై 90 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. సేవల విషయంలో 87 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యమిత్రల పనితీరుపై 87 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరుపైన అధికారులు సిఎం చంద్రబాబుకు పలు విషయాలు వివరించారు. వైద్యులు, సిబ్బంది అందుబాటుపై 65 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవినీతి జరుగుతుందని 37 శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేశారు.

ప్రజల అభిప్రాయాలను సాదా సీదా తీసుకోకండి., ప్రతిదీ మనం రికార్డు చేసుకుంటున్నాం, ఆయా అంశాలను మనం పరిష్కరించడంతో పాటు వివిధ ప్రభుత్వశాఖల పనితీరు బాగుపడాలని సిఎం వ్యాఖ్యానించారు. వైద్య, ఆరోగ్య శాఖపై వచ్చే ఫిర్యాదుల విషయంలో అలెర్ట్‌గా ఉండాలన్నారు. ఈ శాఖలో అవినీతి ఆరోపణలు, పనితీరుపై వచ్చే అభియోగాలపై ఎప్పటికప్పుడు చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. గతంలో ఎన్నడు లేని వైద్యశాఖపై మనం దృష్టి పెట్టామన్నారు. ప్రస్తుత తరుణాన్ని పరిశీలించి, వ్యాధుల నియంత్రణకు అప్రమత్తంగా ఉండాలన్నారు. కొత్త వేరియెంట్లు వస్తే వెంటనే అవి వ్యాప్తి చెంద కుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇది మనకు అత్యంత కీలకంశంగా భావించా లన్నారు. వైద్యశాఖ అలసత్వం వ్యవహరించిన అనేకమంది వైద్యులను నిర్మోహ మాటంగా చర్యలు తీసుకున్నామన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, మార్గదర్శకాలు పాటిస్తూ గిరిజనులకు న్యాయం చేస్తామని తెలిపారు. మా ప్రభుత్వం ఇటువంటి కీలక నిర్ణయాలను ఐవిఆర్ఎస్‌తో ద్వారానే తెలుసుకుంటుందన్నారు. 'తల్లికి వందనం' వచ్చే నెలో విద్యాసంవ త్సరం ఆరంభం నాటికి అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.

# బంగాళాఖాతంలో 'శక్తి' తుఫాను

### పలు జిల్లాలను అప్రమత్తం చేసిన వాతావరణ శాఖ

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** దక్షిణ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తమిళనాడు నుంచి ఆంధ్రప్రదేశ్ వైపు కదులుతోంది. రానున్న రోజుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఇది తుపానుగా మారనుంది. దీనికి 'శక్తి' తుపాను అని పేరు పెట్టారు. దీంతో వారం రోజుల పాటు తెలంగాణ, ఎపి లోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. వీటి ప్రభావంతో వారం రోజుల పాటు తెలంగాణ, ఎపి సహా దక్షిణాది రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, పిడుగులు పడే అవకాశంకూడా ఉందని, వర్షంపడే సమయంలో చెట్ల కిందకు వెళ్లకూడదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. తెలంగాణలో అక్కడక్కడా భారీ వర్షం కురుస్తుందని ఐఎండీ తెలిపింది. సాయంత్రం 5గంటల తరువాత పశ్చిమ తెలంగాణలో వర్షం మొదలై రాతంత్రా కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలోని గద్వాల్, మహబూ నగర్, నిజామాబాద్, బెల్లంపల్లి, జగిత్యాల ఇలా కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే, గాలి వేగాన్ని బట్టి వర్షం పడే ప్రాంతాలు మారే అవకాశాలుఉన్నాయి. మరోవైపు రాబోయే మూడురోజుల్లో తెలంగా ణలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాగల మూడు రోజులలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుండి ఐదు డిగ్రీలు తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకూ వాతావరణం మేఘావృతం అయ్యి ఉంటుంది.

# అలిపిరి వద్ద బేస్ క్యాంప్

>> క్యాంప్‌లోనే ఉండేందుకు వీలుంటుంది. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కూడా అవసరమైన మౌలిక వసతులకు టిటిడికి అనుమతులు ఇచ్చింది. కొండపై రద్దీని నియంత్రించేందుకు వీలుగా అలిపిరిలో బేస్‌క్యాంపు ఏర్పాటుపై దృష్టి సారిస్తున్నారు. సాదారణ రోజుల్లోనే తిరుమలకు 80వేలమంది నుండి 90వేలమంది వరకు భక్తులు చేరుకుంటున్నారు. ఇక వారాంతం, ప్రత్యేక పర్వదినాల్లో, విశేషమైన ఉత్సవాల రోజుల్లో 1.50లక్షలమంది వరకు కూడా భక్తులు తిరుమలకు వస్తున్నారు. గత ఏడాది కాలంలో తిరుమలలో విజన్ 2047కి శ్రీకారంచుట్టేలా పనులు చేపట్టేందుకు ప్రస్తుత టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సిఇ సత్యనారాయణ సమన్వయంతో వ్యవహరిస్తున్నారు. అలిపిరి పాతచెక్ పోస్టు ప్రాంతంలో సమీప స్థలాలను కలుపుకునిగానీ, దేవలోక్ ప్రాంతంలోగానీ బేస్‌క్యాంపు ఏర్పాటుకు స్థలాల పరిశీలన జరిగింది.

**బేస్‌క్యాంపుతోనే యాత్రికులకు సకల సేవలు:**

ఇప్పటికే అలిపిరి వద్ద ఇందుకోసం స్థలాన్ని కూడా టిటిడి పరిశీలించింది. ప్రస్తుతం తిరుమలలో 7,790 గదులు, వెయ్యికిపైగా మఠాల్లోని గదులు, మూడు యాత్రికుల వసతి సముదాయాల్లో 7వేల వరకు లాకర్లు సదుపాయం ఉన్నాయి. వీటన్నిటిలో 40వేలమంది నుండి 50వేలమంది వరకు భక్తులకు వసతి పొందుతున్నారు. ఆపై భక్తులు కొండకు చేరుకున్నా ఆరుబయట, ఖాళీస్థలాల్లో, ఉద్యానవనాల్లో విశ్రాంతి తీసుకోవడం, తలదాచుకోవడం కనిపిస్తుంది. సామాన్యభక్తులకు ఇబ్బందులు తప్పడంలేదు. భక్తులకు సంతోషకరమైన దర్శనంతోబాటు సంతృప్తికర వసతి కల్పించేందుకు బేస్‌క్యాంపు ప్రధానంగా నిలవనుంది. దేశంలోని పలుప్రాంతాలనుండి తిరుపతికి చేరుకునే ప్రైవేటు వాహనాలు, యాత్రికుల వాహనాలను అలిపిరి బేస్‌క్యాంపుకు అనుసంధానం చేసి, ఇక్కడ వసతి కల్పించడం వల్ల శేషాచలం అడవిలో కొలువైన తిరుమలకు వాహనాలు కాలుష్యం, పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకునే వీలుకలుగుతుంది. ఘాట్‌లో అనుభవంలేని వాహనాల డ్రైవర్లు ప్రమాదాలకు గురవుతున్నారు. అలిపిరి నుండి భక్తులను ఆర్టీసి బస్సులద్వారా తిరుమలకు చేరవేయాలనేది ప్రధాన ఉద్దేశ్యం కూడా తెలుస్తోంది. బేస్‌క్యాంపులో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా వివిధ రకాల ఏర్పాట్లు చేయనున్నారు. ఈ ప్రణాళికలు రూపొందించి ఆమోదించడంతో టెండర్లు పిలిచి పనులు చేపట్టేందుకు టిటిడి వేగంగా ప్రయత్నిస్తోంది.

# రాకెట్ విఫలం

>> నియంత్రిస్తున్న త్రివేండ్రంలోని ఇస్రో వారి భూకేంద్రం మొట్టమొదట ఈ వైఫల్యం గుర్తించింది. అప్పటిదాకా అంతా బాగానే ఉంది. మొదట ఆరు స్ట్రాపాన్లు, మొదటి ఘన ఇంధన దశ, రెండవ ద్రవ ఇంధన దశ నిర్ణీత కాలంలో ముగిసింది. మూడవ ఘన ఇంధన దశ వైఫల్యం కొంపముంచింది. ఈ దశను శ్రీహరికోటలోనే రూపొందించారు. 3.6 మీటర్ల పొడవు, రెండు మీటర్ల వ్యాసం, హెచ్‌టిబిడి అనే ఘన ఇంధనాన్ని ఇందులో నింపారు. 7.65 టన్నుల ఘన ఇంధనంతో ఈ మూడో దశ నిర్మాణమైంది.

**ఉత్కంఠ భరిత క్షణాలు..**

త్రివేండ్రం నుంచి వైఫల్యం నీడలు తొలిసారి బయటపడిన తర్వాత రాకెట్ ప్రయోగ దృశ్యాలను దూరదర్శన్ లైవ్ నిలిపివేశారు. అప్పుడే రాకెట్ గతి తప్పినట్లు శ్రీహరికోటలోని మీడియా సెంటర్‌లో పెద్ద తెరలపై వీక్షించి పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. స్క్రీన్ మీద రాకెట్ దారి మళ్లినట్లు ఒక దృశ్యం కనిపించింది కూడా. మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి ప్రయోగాన్ని వీక్షించిన ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్‌తో పాటు ఇతర శాస్త్రవేత్తలు, 18 మంది కేంద్ర పార్లమెంటరీ కమిటీబృందం సభ్యులు, మాజీ ఛైర్మన్ ఎఎస్ కిరణ్‌కుమార్ తదితరులు రాకెట్ ప్రయోగం ఏమయిందన్న సందేహాలతో ఉన్నారు. ఆ తర్వాత కొద్ది క్షణాలకు దూరదర్శన్ వారు మళ్లీ లైవ్ ప్రసారం చేశారు. అయితే ఈ సారి రాకెట్ ప్రయోగ దృశ్యాలు కాకుండా ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ మిషన్ కంట్రోల్ సెంటర్‌నుంచి ప్రసంగిస్తున్నారు. ఈ ఉపగ్రహాన్ని నిర్ణీత కక్ష్యలో ప్రవేశ పెట్టలేకపోతున్నాం. కారణాలను విశ్లేషించి మళ్లీ చెప్తాం అంటూ దూరద ర్శన్‌లో క్లుప్తంగా మాట్లాడి వెళ్లిపోయారు. ఆతర్వాత ఛైర్మన్ నారాయణన్‌తో పాటు షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ మీడియాసెంటర్‌కు హడావుడిగావచ్చి పిఎస్ రాకెట్ ప్రయోగం విజయవంతం కాలేదనిచెప్పి క్షణాల్లోనే వెనుతిరిగారు.

**ఉపగ్రహం ఏమైంది ? నాలుగో దశ ఎక్కడ ?**

అంతరిక్షంలోని రెండు వేర్వేరు కక్ష్యల్లో పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్ ఉపగ్రహాన్ని, నాలుగవ దశను ప్రవేశపెట్టేలా ఇస్రో శాస్త్రవేత్తలు ప్రణాళికలు రూపొందించారు. మొదటగా భూమికి 534 కిలోమీటర్ల ఎత్తులోని సన్ సింక్రోనస్ పోలార్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టిన తర్వాత రాకెట్ నాలుగో దశను మరో కక్ష్య వైపు తీసుకెళ్లాల్సి ఉంది. ఈ నాలుగో దశలో మరిన్ని పరిశోధనల కోసం కొంచెం దిగువ కక్ష్యలో భూమికి 351 కిలోమీటర్ల ఎత్తులో ప్రవేశపెట్టాల్సి ఉంది. ఈ రెండు కార్యక్రమాలు పిఎస్ఎల్‌వి-సి61 చేయలేకపోయింది. ఇక ఈ ప్రయో గంలో నాలుగో దశ పరిశోధనలకు కొన్ని ఉపకరణాలు పంపించి ఉన్నారు. ఈ కీలక దశ రాకెట్‌తో పాటే గతితప్పిందా? ఒక వేళ నాలుగో దశ చివరిక్షణాల్లో అంటుకుని దాన్ని నిర్ణీతకక్ష్యకు చేరువఅవుతుందా? అనే దిశలో శాస్త్రవేత్తలు భూకేంద్రాలనుంచి పరిశోధనలుచేస్తున్నారా? అన్న చర్చలు జరుగుతున్నాయి.

# బావిలోకి దూసుకెళ్లిన కారు

>> క్రమంలోనే నిద్రమత్తు ఆవహించడంతో వీరు ప్రయాణిస్తున్న కారు రోడ్డు పక్కనే ఉన్న పాడుబడ్డ వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లింది. పీలేరు సిఐ యుగంధర్ కథనం మేరకు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడు హుసూరు నుంచి ఐదుగురు వ్యక్తులు పీలేరులో క్యాటరింగ్ నిర్వహించడానికి ఆదివారం రాత్రి 12 గంటలకు కారులో బయలుదేరారు. మరో పది నిమిషాల్లో అనుకున్న ప్రాంతానికి చేరుకుంటారు. ఈ క్రమంలో పీలేరు మండలం బాలంవారిపల్లె పంచాయతీ కురవపల్లె సమీసంలోకి రాగానే 4 గంటల ప్రాంతంలో వీరు ప్రయాణిస్తున్న కారు రోడ్డు పక్కనే ఉన్న పాడుపడ్డ వ్యవసాయ బావిలోకి దూసుకొంది. బావిలోకి దూకిన కారు తలకిందలై పూర్తిగా నీటిలో మునిగిపోయింది. వీరిలో కారు వెనుక సీట్లో కూర్చొన్న ఇద్దరు వ్యక్తులు సాహసించి కారు అద్దాలు పగలకొట్టి బయటపడగలిగారు. మిగతా ముగ్గురు బయటకు వచ్చే క్రమంలో ఊపిరాడక కారులో ఇరుక్కుని మృతి చెందారు మృతి చెందిన వారిలో చింతామణి చాంద్రహళ్లి గ్రామానికి చెందిన శివానంద (45) కారులో చిక్కుకుని మృతి చెందాడు. ఇతనికి భార్య కవిత(40), చందన (17), భార్గవ్(15) ఇద్దరు పిల్లలు ఉన్నారు. సొలుగుటూరు గ్రామానికి చెందిన లోకేశ్(40) ఉండగా ఇతనికి భార్య చందన (35) అమూల్య (10), బాస్కర్(8) అనే పిల్లలు ఉన్నారు. .. కోలారు జిల్లా పొగుటూరుకు చెందిన చలపతి(48) మృతి చెందగా ఇతనికి భార్య చైత్ర(45), వినీత్ (15), వినీత(13) ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాలను మరణోత్తర పరీక్షల నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడికి చేరుకున్న మృతుల కుటుంబ సభ్యులు బోరున విలపించడాన్ని చూపరులను కుటతడి పెట్టించాయి. బావిలోకి దూసుకెళ్లి నీటిలోనే తిరగబడిన కారులోంచి శాంద్రహళ్లి చిక్బల్లాపూర్కు చెందిన తిప్పారెడ్డి(43), సునీల్(23) సాహసించి కారు వెనుక అద్దాలు పగలగొట్టి బయటపడి మృత్యుంజయులుగా మిగిలారు. వీరు బయటపడడంతో ఈ ప్రమాదం వెలుగుచూసింది లేదంటే బావిలో నీరు అయిపోతే గాని కారు పడిన సంఘటన తెలిసేదికాదు. కారులోంచి బయటపడ్డ ఇద్దరు వ్యక్తుల ద్వారా విషయం తెలుసుకున్న స్థానిక గ్రామస్థులు సహాయక చర్యలు చేపట్టారు. రైతులు స్వచ్ఛందంగా మోటార్లు అమర్చి నీటిని తోడారు. సమాచారం అందుకున్న పీలేరు పోలీసులు, అ గ్రామ ప్రజలు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నాడు. మోటార్ల ద్వారా నీటిని తోడేయడంతో పోలీసులు క్రేన్ సాయంతో కారును బయటకు తీసి అందులో ఉన్న మృతదేహాలను వెలికితీశారు. సమాచారం అందుకున్న పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాలకు నివాళి అర్పించి ఆర్థికంగా తక్షణ సాయం అందించారు.

# సనంద్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న అమిత్‌షా

**సనంద్(గుజరాత్), మే 18:** ఆపరేషన్ సింధూర్‌తో భారత్ విజయానికి ప్రతీకగా దేశవ్యాప్తంగాజరుగుతున్న తిరంగార్యాలీల్లో కేంద్ర మంత్రులు కూడా పాల్గొంటున్నారు. గుజరాత్ బిజెపి ఆధ్వర్యంలో జరిగిన తిరంగా ర్యాలీలోకేంద్ర మంత్రి అమిత్‌షా పాల్గొ న్నారు. మువ్వన్నెల జెండాను చేతపట్టి సనంద్‌లోని నల్ సరోవర్ చౌకిడినుంచి మెక్లింగ్‌జీరోడ్డులోని మహారాణప్రతాప్ చౌక్ వరకూ పాదయాత్రచేసారు. ర్యాలీలో ముఖ్య మంత్రి భూపేంద్ర పటేల్, హర్ష్‌సంఘ్వి తదితర రాష్ట్రమంత్రులు కూడా పాల్గొన్నార. ఎక్లింగ్‌జీరోడ్డులోనే 16వ శతాబ్దపు మహాయో ధుడి విగ్రహం వద్ద నివాళి అర్పించి అనం తరం పాదయాత్రను కొనసాగించారు. స్థానిక ఎమ్మెల్యేలు, బిజెపినాయకులు, వివిధ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అత్య ధిక సంఖ్యలో పాల్గొన్నారు. సనంద్‌పరిసరాల నుంచి కూడా సామాజిక రాజకీయ కార్యకర్తలు తిరంగా యాత్రలో పాల్గొని భారత్ మాతాకీ జై అంటూ నినాదాలుచేసారు. త్రివిధ దళాల ధైర్యసాహసాలను ప్రతి ఒక్కరూ అభినందిం చారు. ఆపరేషన్‌సింధూర్ విజయవంతం చేయడంలో మన త్రివిధ దళాలశక్తిని ప్రపంచా నికి చాటిచెప్పామని, మన యోధులకు గౌరవ సూచకంగానే ఈ యాత్రలునిర్వహి స్తున్నట్లు గుజరాత్ బిజెపిరాష్ట్రయూనిట్ ప్రకటించింది.

# సురేష్ అరెస్ట్

>> కుంది. రాజుపై నందిగం సురేష్‌తో పాటు ఆయన సోదరుడు ప్రభుదాసు, బంధువులు దాడి చేశారు. తీవ్రగాయాలపాలైన రాజు మంగళగిరి ఎయిమ్స్‌లో చికిత్స పొందుతు న్నారు. ఈఘటనపై బాధితుడి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజు ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉందని వైద్యులు వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు గ్రామంలో రాత్రి 9 గంటల సమయంలో వేగంగా కారువచ్చి ఇసుకపల్లి రాజుని ఢీకొట్ట డంతో కారు డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాసేపటికే సురేష్ ఆయన అన్న ప్రభుదాస్, ఇతర బంధువులు వచ్చి అక్కడే రాజుని కొట్టి మళ్లీ ఇంటికి తీసుకెళ్లి అక్కడా చావబాదారు. ఈ ఘటనపై బాధితులు ఫిర్యాదు చేయకముందే సురేష్ భార్య రాత్రి 11 గంటలకు సమయంలో కొల్లూరు పోలీసులకు ఫిర్యాదు చేసారు.

# కొడాలి నాని!

>> చారం. హైదరాబాద్‌లోని వెంకటేశ్వరరావు విశ్రాంతి తీసుకుంటున్నారు. వైకాంగ్రెస్ పార్టీలోని అత్యంత సన్నిహితులను మినహా ఎవరినీ దగ్గరకు రానివ్వట్లేదని తెలిసింది. వైఎస్సార్సీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాలపై అసభ్య పదజాలంతో విరుచుకుపడిన నాని తెరివెనుక మట్టి, ఇసుక సహా అనేక అక్రమాలకు పాల్పడ్డా రన్న ఆరోపణలున్నాయి. ప్రస్తుతం వాటిపై విజిలెన్స్ విచారణలు జరుగుతున్నాయి.

## వారం - వర్జ్యం

తేది : 19-05-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
షష్ఠి ఉ.6.11
శ్రవణ రా.7.25
వర్జ్యం రా.11.26-1.02
దు.ము.12.31-1.23, 2) ము.3.06-3.58
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. విలువైన వస్తువులు జాగ్రత్త అవసరం.

**వృషభం :** పనులలో జాప్యం ఒరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ప్రయాణా లలో తొందరపాటు వద్దు.

**మిథునం:** ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. కీలక నిర్ణయాలలో తొందరపాటు వద్దు. స్వల్ప ధనలాభం.

**కర్కాటకం:** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గుంటారు. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం:** కుటుంబంలో సమస్యలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగతారు. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**కన్య :** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. దూర ప్రాంతాల నుండి శుభ ఆహ్వానాలు.

**తుల :** ప్రయాణాలలో నూతన పరి చయాలు పెరుగుతాయి. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రమే.

**వృశ్చికం:** ప్రముఖుల నుండి సలహాలు స్వీకరిస్తారు. పుణ్యక్షేత్రాల సందర్శనం. శుభవార్తలు అందుకుంటారు.

**ధనుస్సు:** వ్యాపారాలలో ఆటంకాలు ఏర్పడి చికాకులు పెడతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రముగా వుంటుంది.

**మకరం:** ఋణబాధలు తప్పవు. కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**కుంభం:** నూతన మిత్రులతో పరిచయాలు పెరుగుతాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మీనం:** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. దూరప్రాంతాల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఆదివారం నాగ్‌పూర్ జిల్లాలో తిరంగా యాత్రలో పాల్గొన్న మహారాష్ట్ర సిఎం ఫడ్నవిస్ తదితరులు

# రూ. 13,878 కోట్లు

>> (పెండే కల్లు-గుతి కలుపుకుని) రూ.824.9 కోట్లు, (తోరణగళ్ళు- రంజిత్‌పురా బ్రాంచిలైన్ కలుపుకొని) రూ.226.68కోట్లు, చిక్ జాజూర్-రాయదుర్గం-బళ్లారి ప్రాజెక్టుకు రూ.244.23కోట్లు, నంద్యాల-ఎర్రగుంట్లకు రూ.121.86కోట్లు, ధర్మవరం-పాకాల ప్రాజెక్టుకు రూ.239.1కోట్లు, గద్వాల-రాయచూరుకు రూ.54.92కోట్లు కేటాయించారు.

**సర్వేలు, భూసేకరణ తుది సర్వే ప్రాజెక్టులు :**

కర్నూలు జిల్లా వాసులు సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న మంత్రాలయం రోడ్డు-కర్నూలు నూతన రైలు మార్గాన్ని ఇంజనీరింగ్, ట్రాఫిక్‌లు సంయుక్తంగా నిర్వహించే ప్రాథమిక సర్వేకు రూ.0.28కోట్లు కేటాయించి ప్రాజెక్టుకు జీవం పోశారు. ధర్మవరం-బళ్లారి నూతన రైలు మార్గానికి ఇంజనీరింగ్, ట్రాఫిక్‌లు సంయుక్తంగా నిర్వహించే ప్రాథమిక సర్వేకు రూ.0.30కోట్లు, కడప, గుంతకల్లు, బళ్లారిలతో పాటు దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో మరికొన్ని రైలు మార్గాల నిర్మాణానికి ప్రాథమిక సర్వేకు రూ.1.11కోట్లు కేటాయించారు. అలాగే అమరావతి మీదుగా విజయవాడ-గుంటూరు మధ్య నిర్మించనున్న నూతన రైలు మార్గం తుది భూసేకరణ సర్వే నిర్వహణకు రూ.1.33కోట్లు, ముద్దనూరు-ముదిగుబ్బ ఆర్‌ఇటి సర్వేకు రూ.0.16కోట్లు, విశాఖపట్నం-విజయవాడ- కర్నూలుతో పాటు చేపట్టనున్న నూతన రైలు మార్గాల నిర్మాణాల తుది భూసేకరణ సర్వేలకు రూ.4.71కోట్లు, ఓబులవారి పల్లి-రేణిగుంట చతుర్భుజ రైలు మార్గాల తుది భూ సేకరణ సర్వే నిర్వహణకు రూ.1.12కోట్లు, స్వామి హళ్లి-రాయదుర్గం తుది భూసేకరణ సర్వేకు రూ.1.30కోట్లు, ములుగూరు-మడకశిర-హరియూర్ నూతన రైలు మార్గం భూసేకరణ తుది సర్వేకు రూ.2.75కోట్లు, రాయదుర్గం-తుముకూరు డబ్లింగ్ రైలుమార్గం ప్రాజెక్టు తుది భూసేకరణ సర్వే నిర్వహణకు రూ.3.88కోట్లు, హిందూపురం-చిత్రదుర్గమధ్య చేపట్టనున్న ఆర్‌ఇటిసర్వేకు రూ.0.33కోట్లు కేటాయించారు.

# రాష్ట్రమంతా వర్తింపు

>> అంచనా వేశారు. రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, హోంమంత్రి అనిత, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణిల బృందం ఫిబ్రవరిలో కర్ణాటకలో పర్యటించింది. అక్కడ అమలవుతున్న ఉచిత బస్ పథకంపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. మరోవైపు ఈ పథకం అమలవుతున్న 5 రాష్ట్రాల్లోని పరిస్థితులపై ఆర్టీసీ యాజమాన్యం ప్రభుత్వానికి మరో నివేదిక ఇచ్చింది. ఆర్టీసీలో 11,216 బస్సులుంటే, వాటిలో 8,193 పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌ల్లో ఈ పథకం అమలు చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం 69 శాతం ఆక్యుపెన్సీ రేషియోతో టికెట్ల ద్వారా రాబడి ఏడాదికి రూ.3,708 కోట్లుగా ఉంది. అందులో 40 శాతం మహిళా ప్రయాణికుల ద్వారా వస్తున్న రాబడి 14 వందల 83 కోట్లుగా లెక్క వేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేస్తే ఓఆర్ 94 శాతానికి చేరుతుంది. టికెట్ల ద్వారా వచ్చే రాబడి రూ.5051 కోట్లకు చేరుతుంది. మహిళా ప్రయాణికుల సంఖ్య 63 శాతానికి పెరుగుతుంది. వారి టికెట్లకు చెందిన సొమ్ము ఏటా రూ3,182 కోట్లు ఉంటుంది. ఇదంతా ప్రభుత్వం భరించాలి. ఆర్టీసీ బస్సుల్లో ప్రస్తుతం నిత్యం ప్రయాణించే వారి సంఖ్య సగటున 43.59 లక్షలు. అందులో పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌ల్లో ప్రతిరోజూ ప్రయాణించే వారు 23.67 లక్షలు. వీరిలో మహిళా ప్రయాణికుల సంఖ్య 9.46 లక్షలు. దూరప్రాంత సర్వీసుల్లో ప్రయాణికులు 3.33 లక్షలు. విద్యార్థి పాస్‌లు, వివిధ రాయితీల పాస్‌లు కలిగినవారు 16.59 లక్షలు. వీరిలో మహిళలు 6.64 లక్షలు. అంటే ఉచిత ప్రయాణం అమలు చేయనున్న బస్సుల్లోని మహిళా ప్రయాణికులు 9.46 లక్షలు, మహిళా పాస్ హోల్డర్లు 6.64 లక్షలు కలిపి నిత్యం 16.10 లక్షల మంది ఉన్నారు. ఉచిత ప్రయాణ పథకం అమలు చేస్తే వీరి సంఖ్య నిత్యం 26.95 లక్షలకు చేరుతుంది. అంటే రోజుకు 10.85 లక్షల మంది మహిళలు అదనంగా ప్రయాణిస్తారని అంచనా. ఉచిత ప్రయాణ సమయంలో మహిళలకు జీరో టికెట్ జారీ చేస్తారు. మహిళలకు ఇచ్చే టికెట్‌లో సున్నా ఉంటుంది. కానీ, ఈపోస్ యంత్రంలో మాత్రం టికెట్ ధర నమోదవుతుంది. ఇలా మహిళా ప్రయాణికులకు జారీ చేసిన టికెట్ల విలువను ఆర్టీసీ లెక్కించి, ప్రతినెలా ప్రభుత్వానికి అందజేస్తుంది. ఆ మొత్తాన్ని ప్రభుత్వం రీయింబర్స్ చేయాల్సి ఉంటుంది. ఆగష్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని ప్రకటించిన సీఎం చంద్రబాబుకు మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. సామాన్య ప్రజల కోసం ముఖ్యమంత్రి చొరవ అభినందనీయమన్నారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు భారీ ఊరటనిచ్చారన్నారు. చంద్రబాబు ప్రజా సంకల్పమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణమని తెలిపారు. మహిళలకు, వృద్ధులకు ప్రయాణంలో భద్రత, స్వేచ్ఛను కలిగించిన సీఎంకి ధన్యవాదాలు చెప్పారు. గ్రామాల నుంచి పట్టణాలకు వడివడిగా ప్రయాణించే మహిళలకు ఇది వరమని వ్యాఖ్యానించారు. ఇది కేవలం ఓ నిర్ణయం కాదు - ప్రజల పట్ల సీఎం హృదయాన్ని చూపిస్తోందన్నారు. ఉచిత బస్సు పథకంతో కుటుంబ ఆర్థిక భారం తగ్గుతుందని వెల్లడించారు. టిడిపి ప్రభుత్వం సామాజిక న్యాయం, సౌకర్యాల పాలనకు సంకేతం ఇదే అన్నారు. మహిళా సాధికారతకు చంద్రబాబు బలమైన అడుగులు వేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణంపై సిఎం చంద్రబాబు క్లారిటి ఇవ్వడంతో మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# భారీ అగ్నిప్రమాదం

>> ఈ ఘటనలో నగల దుకాణం యజమాని ప్రహ్లాద్ మోడి (72)తో పాటు ఆయన సోదరుడు రాజేందర్ మోది (65), ప్రహ్లాద్ మోది భార్య మున్నీ భాయి మోది (68), రాజేందర్ మోది భార్య సుమిత్ర (60), ప్రహ్లాద్ మోది పెద్ద కుమారుడు కుమారుడు పంకజ్ మోది (43), కో డలు వర్ష (36), కుమార్తెలు శీతల్ (35), రజని (32), రెండవ కుమారుడు సోదరుడు అభిషేక్ (31) మరణించారు. వీరితో పాటు పంకజ్ మోది పిల్లలు అన్య మోది (12) ఇదికా మోది (8). ఇరాజ్ మోది (2)లు, శీతల్ జైన్ కుమార్తె ఆరుషీ జైన్ (17), రజని కుమార్తె హార్షాలి గుప్తా (7), రాజేందర్ మోది మనవలు ప్రియాంషి అగర్వాల్ (6). హమేయ్ (7), రిషబ్ (4)లు మరణించారు. కాగా ఈ ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేయగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హుటాహుటిన ఉస్మానియా ఆసుపత్రికివెళ్లి గాయపడ్డ బా ధితులను పరామర్శిం చారు. అనంతరం ఘటనా స్థలికి చేరుకుని ప్రమాదంపై అధికా రులను అడిగి తెలుసుకున్నారు. మంటలు చెలరేగిన భవనంలో పైకి వెళ్లేందుకు ఒకటే మెట్ల మార్గం వుండడం, అది కూడా చిన్నదిగా వుండడం వల్ల ప్రమాద తీవ్రత పెరిగిందని, లోపలి భాగంలో మంటలను ఆర్పేందుకు రోబోను కూడా పంపామని అగ్నిమాపక శాఖ అధికారులు చెబుతున్నారు. పాతబస్తీలోని నగలు, ముత్యాల అమ్మకాలకు ప్రసిద్దిగాంచిన గుల్జార్‌హౌజ్ వద్ద ఓ నగల దుకాణంలో సంభవించిన భారీ అగ్నిప్రమాదం రెండు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. పూనంచంద్ అనే వ్యక్తికి చెందిన రెండంతస్తుల భవనంలో ఒక భాగంలో పూనం చంద్ జ్యువెల్లర్స్, దీని పక్కనే కృష్ణా ముత్యాల దు కాణం వుంది. భవనం మొదటి అంతస్తులో నగల దుకాణం యజమాని ప్రహ్లాద్ మోది ఆయన సోదరుడు రాజేందర్ కుమార్ మోది కుటుంబం నివసిస్తోంది. ఆయన ఇద్దరు కుమారులు పంకజ్ మోది, రెండవ కుమారుడు అభిషేక్ మోదితో పాటు పెద్ద కోడలు వర్ష వారి ముగ్గురు పిల్లలు ఇదే ఇంట్లో వుంటున్నారు. వేసవి సెలవులు కావడంతో పహ్లాద్ మోది సోదరుడు రాజేందర్ మోది, ఆయన భార్య సుమిత్రతో పాటు నగరంలోనే వుంటున్న ప్లహాద్ మోది కుమార్తెలు శీతల్ జైన్, రజని గుప్తా వారి పిల్లలంతా వేసవి విడిది కోసం తండ్రి ఇంటికి వచ్చారు. రాత్రి 12 గంటల వరకు కుటుంబ సభ్యులంతా మాట్లాడుకుని నిద్రపోయారు. ఉదయం ఆరుగంటల సమయంలో కింది భాగంలో గల నగలదుకాణంలో వున్న ఏసి కంప్రెషర్ ఒక్కసారిగా పేలిపోవడంతో నిమిషాల వ్యవధిలో మంటలు చెలరేగి దుకాణంలోని వస్తువులతో పాటు ఫర్నీచర్ అగ్నికి ఆహుతయ్యింది. వెను వెంటనే మంటలు మొదటి అంతస్తు, రెండవ అంతస్తుకు వ్యాపించాయి. మంటతోపాటు పొగకూడా మొదటి, రెండవ అంతస్తుకు వ్యాపించడంతో ఇక్కడ గాఢ నిద్రలో వున్న ప్రహ్లాద్ మోది, రాజేందర్ మోదిల కుటుంబ సభ్యులు, వారి పసిపిల్లలు ఏం జరిగిందో కూడా తెలుసుకునే వీలులేని పరిస్థితి నెలకొనడంతో ఊపిరి ఆడక ఉక్కిరి బిక్కిరి అయ్యారు. సరిగ్గా ఇదే సమయంలో స్థానికులు దీనిపై పోలీసులతో పాటు అగ్నిమాపక శాఖకు ఫిర్యాదు చేయడంతో వారు హుటాహుటిన రంగంలో దిగి అగ్నిమాపక యంత్రాలతో మంటలను ఆర్పారు. భవనం పై భాగంలో వెళ్లేందుక గల మెట్ల మార్గం చిన్నదిగా వుండడం, అక్కడ మంటలతో పాటు పొగ చూరడంతో అగ్నిమాపక సిబ్బంది ముందుకు వెళ్లలేక పోయారు. దీంతో నిచ్చన ద్వారా మొదటి అంతస్తులో వెళ్లి అక్కడ ఊపిరి ఆడకుండా స్పృహలేని పరిస్థితిలో వున్న 17 మందిని బయటకు తరలించి మల క్‌పేట యశోధ ఆసుపత్రితో పాటు హైదర్‌గూడ అపోలో, ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే వారంతా మరణించారు. వీరి మృతదేహాలను ఉస్మానియా మార్చ్యురీకి తరలించారు. పోస్టు మార్టం అనంతరం మృత దేహాలను వారి కుటుంబీకులకు అప్పగించారు.

# ఇఓఎస్ 09 వైఫల్యంతో అంతా నిరాశ

## శాస్త్రవేత్తలు డీలా..షార్ కేంద్రం వెలవెల

**శ్రీహరికోట (తడ), మే 18 ప్రభాతవార్త:** చంద్రయాన్–3తో చరిత్ర సృష్టించిన ఇస్రో అంతకు ముందు ఒకే రాకెట్ ద్వారా 104 ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించి ఉంది. మంగళయాన్, ఆదిత్య ఎల్1 వంటి ఉపగ్రహాలను అలవోకగా అంతరిక్ష కక్ష్యలోకి చేర్చి పరిశోధనలు ప్రారంభించింది. ప్రపంచం మొత్తం తనవైపు చూసేలా ఇస్రోనాలుమార్లు ఖ్యాతి అనిపించు కుంది.అయితే శాస్త్రవేత్తలు ఆదివారం ఒక్క వైఫల్యంతో డీలా పడ్డారు. అత్యంత కీలకమైన దేశ రక్షణకు పెద్దన్న పాత్ర పోషిస్తుందని అందరూ ఆశతో ఎదురుచూసిన ఇఓఎస్ 09 ఉపగ్రహం నిర్ణీత కక్ష్యకు చేరుకోలేక పోయింది.

**ఇఓఎస్ 09ను ముందుకు తెచ్చారు:** గతంలో నాసా, ఇస్రో సంయుక్తంగా రూపొందించిన అతి విలువైన ఉపగ్రహం నిసార్‌ను ఈ నెలలో ప్రయోగించాల్సి ఉంది. జిఎస్ఎల్వి–ఎఫ్16 రాకెట్‌ను ఇందుకు సిద్ధంచేశారు. అయితే ఇటీవల పాకిస్తాన్ సరిహద్దుల్లో పెహల్గాం దాడులు, తద్వారా ముదిరిన సరిహద్దు వివాదం నేపథ్యంలో దేశానికి అత్యవసరంగా ఇఓఎస్ 09 వంటి అత్యాధునికమైన, శక్తివంతమైన భూపరిశీలన ఉపగ్రహం అవసరమైంది. అందుకే దీన్ని ముందుకు జరిపి చకచకా ఏర్పాట్లు పూర్తి చేసి ఆదివారం ప్రయోగించారు. ఇస్రో ఇఓఎస్ 09కు ముందే భూపరిశీలన ఉపగ్రహాలను రూపొందించి ఉంది. ఆ సిరీస్‌లో ప్రస్తుతం ప్రయోగించిన ఉపగ్రహం 9వది. ఇది మిగిలిన వాటికన్నా ఎక్కువ శక్తివంతమైనది. ఇందులోని సింథటిక్ అపర్చర్ రాడార్ (సార్)తో పగలురాత్రి, వర్షం తుపానులు వంటి అన్ని వేళల్లో పని చేసేలా రూపొందించారు. దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పిస్తున్న మన వీర సైనికులకు శత్రుదేశం కదలికలు ఎప్పటికప్పుడు తెలుసుకునే దివ్యాస్త్రంగా దీన్ని తయారు చేశారు. పైగా వ్యవసాయ అభివృద్ధి, అటవీ సంరక్షణ, ప్రకృతి వైపరీత్యాలు పసిగట్టడం, పట్టణాభివృద్ధి వంటి సేవలను కూడా ఆశించారు. ఇటువంటి కీలక పరిణామాల తర్వాత పలుమార్లు పొరుగు దేశంపై విజయాలు సాధించి సత్తా చాటిన భారత్ ఈ ఉపగ్రహ ప్రయోగంతోను సక్సెస్‌ను అందుకుని ఉంటే మరింత బలీయమైన శక్తిగా అవతరించేదని విశ్లేషకులు అంటున్నారు.

**నాయకత్వం మార్పు తర్వాత:** ఇస్రో ఛైర్మన్‌గా సోమనాథ్ నుంచి ఈ జనవరిలో వి.నారాయణన్ బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత జరిగిన రెండవ రాకెట్ ప్రయోగమే విఫలం చెందింది. ఇది ఇస్రో 101వ రాకెట్ ప్రయోగం ఈ ఏడది జనవరి 29న 100వ రాకెట్ జిఎస్ఎల్వి-ఎఫ్15ను శ్రీహరికోట నుంచి విజయవంతంగా ప్రయోగించారు. నావిక్ ఉపగ్రహం ఎన్ఓఎస్02ని నిర్ణీత కక్ష్యలో ఆ రాకెట్ చేర్చగలిగింది. అయితే తర్వాత ఉపగ్రహం సాంకేతిక లోపానికి గురయింది. అందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇస్రో అధికారికంగా వెల్లడించలేదు. పిఎస్ఎల్వి-సి61 రాకెట్ మూడో దశలోనే దారి మళ్లడం కూడా ఇస్రో ఛైర్మన్ నారాయణన్, శాస్త్రవేత్తలను బాధిస్తోంది. వి.నారాయణన్‌కు ఛైర్మన్ హోదా రాకముందే ఎంతో అనుభవం ఉంది. దేశంలోని వివిధ ఇస్రో ప్రాజెక్టుల్లో పని చేసి ఎన్నో మెళకువలు తెలుసుకుని ఉన్నారు. ఆదివారం ప్రయోగ వైఫల్యం తర్వాత ఛైర్మన్ నారాయణన్ మొహం చిన్నబోయింది. అయితే ఇటువంటిపరిస్థితుల్లో రెండుసార్లు ఆయన మాట్లాడారు.ఒకసారి మీడియా ముందుకు వచ్చారు. మన శాస్త్రవేత్తలు ఇఓఎస్ 09 కన్నా ఎక్కువ సాంకేతిక పరిజ్ఞానం కలిగిన మరో ఉపగ్రహాన్ని అతిత్వరలోనేరూపొందించి ఈసారి గురితప్పకుండా సక్సెస్ సాధించాలని దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారు.

## తిరుమల సమాచారం



## గరుడ వారధి నిర్వహణ 'గాలి'కొదిలేశారా!?

### రెండేళ్లనే కుంగిన వారధి

**తిరుపతి,మే 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి విమానాశ్రయంనుండి తిరుమలకు వచ్చే యాత్రికుల సులభ ప్రయాణం కోసం ఇతర ప్రాంతాల నుండి తిరుపతికి చేరుకునే ప్రయాణీకుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని తిరుపతిలో రెండేళ్ళ క్రిందట అందుబాటులోకి వచ్చిన గరుఢవారధి నిర్వహణ "గాలి"కొదిలేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వారధిపై డివైడర్లు కళావిహీనంగా మారడం, వారధి రోడ్డు పాక్షికంగా దెబ్బతినడం నిర్వహణాలోపం, పర్యవేక్షణా రాహిత్యమేనని తిరుపతి ప్రజా సంఘాలు, భక్తులు ఆరోపి స్తున్నారు. గరుఢ వారదిపై లీలామహల్‌కూడలి దాటిన తరువాత ఎలివేటెడ్ కారిడార్ సమీపంలో రోడ్డు బాగా దెబ్బతింది. దీన్ని వారంరోజులుగా మరమ్మతులు చేయడానికి శ్రమిస్తున్నారు. అయినా కుంగినరోడ్డును బాగుచేయడం ఆప్కాన్స్ సంస్థ నిర్వాహకులు కూడా తలపట్టుకుంటున్నారు. తిరుపతినగరంలో ట్రాఫిక్ సమస్యలు అధిగమించేందుకు వీలుగా 2018లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధంచేసి గరుఢవారధి నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. సుమారు 694కోట్ల రూపాయలు నిదులతో టిటిడి, రాష్ట్రప్రభుత్వం స్మార్ట్‌సిటీ నుండి నిధులు విడుదల చేయడం జరిగింది. వారధి నిర్మాణంలో 90కోట్ల రూపాయలు స్మార్ట్‌స్ట్రీట్స్, కాలువల నిర్మాణం కోసం కేటాయించారు. పద్మావతిపురం నుండి కపిలతీర్థంరోడ్డులో శ్రీవారిసన్నిధివరకు,ఇటు కరకంబాడి మార్గంలో లెప్రసీ ఆస్పత్రి నుండి కపిలతీర్థం వరకు వారధి నిర్మాణం జరిగింది. ఈ వారదినిర్వాహణ ఐదేళ్ళ వరకు 25కోట్ల రూపాయలతో ఆప్కాన్స్ సంస్థకు అప్పగించారు. ఇప్పుడు వర్షాలు పడితే తిరుపతి నగరంలోని గరుడవారధి క్రిందప్రాంతాలు పూర్తిగా జలమయంగా మారుతున్నాయి. చెరువులను తలపిస్తున్నాయి. వారధిపై వాతావరణ మార్పులకనుగుణంగా వర్షాలు పడినప్పుడు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరగకుండా మార్పులుచేసి మరమ్మతులు చేయాలి. అయితే ఇవేమీ పట్టించుకోకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు వారధిపై రోడ్డుదెబ్బతింది. కుంగిపోయేలా ఇనుపరాడ్‌లు పైకొచ్చేశాయి. దీంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలు చేయాలంటే భయపడుతున్నారు. ముఖ్యంగా తిరుమలకువెళ్ళే, చిత్తూరువైపు వెళ్ళే ఆర్టీసి బస్సులు గరుఢవారధిపైనే రాకపోకలు సాగిస్తు న్నాయి. మరీ ఈ వారధి నిర్వహణ గాలికోది లేశారని బిజెపి నాయకుడు నవీన్‌కుమా ర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేగాక స్మార్ట్‌సిటీ, వారధి కాంట్రాక్టర్ అగ్రిమెంట్ ప్రకారం ఐఎస్ఓ ప్రమాణాలకనుగుణంగా ప్రమాదాలు జరగకుండా నిర్వహణ చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు.

## నీటిగుంతలో పడి ముగ్గురు చిన్నారులు మృతి

**కుప్పం, మే 18 ప్రభాతవార్త:** ఆటలాడుకునేందుకు వెళ్లిన ముగ్గురు చిన్నారులు ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి మృతి చెందిన సంఘటన చిత్తూరు జిల్లా కుప్పం మండలం దేవరాజపురం లో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన మేరకు గ్రామానికి చెందిన సుమతి,రాజా దంపతుల కుమార్తె షాలిని (6), వరలక్ష్మి,తిరుపతిల కుమార్తె గౌతమి (7) , యశోద, శరవణన్‌ల కుమారుడు అశ్విన్ (6)లు ఆదివారం తమ ఇళ్ల సమీపంలో ఉన్న చర్చి వద్దకు ఆడుకునేందుకు వచ్చారు. అక్కడే ఆటలాడుకుంటూ చర్చి సమీపంలో ఉన్న నీటి గుంత వద్దకు వెళ్లి అక్కడ ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందారు. స్థానికులు గమనించి హుటాహుటిన నీటి గుంతలో పడిన చిన్నారులను పైకి తేగా అప్పటికే వారు మృతి చెంది ఉన్నారు. కాగా ఈ విషాద సంఘటనపై ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. విషయాన్ని సిఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా సిఎం ఆదేశాలతో ప్రభుత్వం తరపున తక్షణ సాయంగా ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయల వంతున అందించాలని జిల్లా కలెక్టర్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్‌లకు ఆదేశించారు.

## జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ హెచ్చరికలతో

# శ్రీశైలం రక్షణ పనులకు రూ.25.65కోట్లతో టెండర్లు

### కుడి, ఎడమ కొండ గట్టులకు 'షాట్ క్రీటింగ్'

**రాజంపేట అర్బన్, మే 18, ప్రభాతవార్త:** జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటి(ఎన్‌డిఎస్ఎ) హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు శ్రీశైలం ప్రాజెక్టు రక్షణ పనులపై దృష్టి సారించింది. శ్రీశైలం ప్రాజెక్టు సమగ్రతకే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించిన తర్వాత జలవనరుల శాఖ స్పందించి వెంటనే రక్షణ పనులు ఈ సీజన్లోనే చేపట్టేందుకు 25.65కోట్ల నిధులను మంజూరు చేస్తూ ఉత్వర్వులు జారీ చేసింది. దీంతో శనివారం రక్షణ పనులు చేపట్టేందుకు టెండర్ ఉత్వర్వులు జారీ అయ్యాయి. శ్రీశైలం ప్రాజెక్టుకు పెద్దఎత్తున వరద ఉధృతి ఏటా పెరుగుతుండటంతో డ్యామ్ రక్షణకు నిర్మాణాత్మక చర్యలు చేపట్టాల్సిన పరిస్థితి అనివార్యమని ఇప్పటికే నిపుణులు హెచ్చరించారు. ఈ హెచ్చరికల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం డ్యాన్స్ సేఫ్టీ అథారిటికి ఓ లేఖ రాసింది. శ్రీశైలం ప్రాజెక్టును పరిశీలించి సలహాలు, నివేదిక ఇవ్వాలని కోరింది. ఈ మేరకు ఎన్‌డిఎస్ఎ ఛైర్మెన్ అనిల్ జైన్ గత నెల 29న శ్రీశైలం ప్రాజెక్టును పరిశీలించారు. కేంద్ర జల సంఘం(సిడబ్ల్యూసి) సహాయాన్ని కూడ తీసుకొని డ్యామ్ రక్షణకు తీసుకోవాల్సిన చర్యలను ఎన్డిఎస్ఎ సిఫార్సుచేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం దిగువ కుడిగట్టు పటిష్టపరిచేందుకు నిర్ణయం తీసుకుంది. అలాగే 780అడుగుల నుంచి 550అడుగుల వరకు కూడ అప్రోచ్ రోడ్డు నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకు 20.93కోట్లతో టెండర్లను పిలిచారు. అలాగే కుడి, ఎడమ కొండగట్టులకు 905 అడుగుల పైన గల భాగంలో షాట్ క్రీటింగ్ చేపట్టాలని కూడ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు 4.72కోట్లు కేటాయించారు. ఈ మేరకు ఈ రెండు పనులకు టెండర్లను ఆహ్వానిస్తూ శ్రీశైలం ప్రాజెక్టు ఎస్.ఈ టెండర్ ఉత్తర్వులు జారీ చేశారు. టెండర్లు దాఖలు చేసేందుకు జూన్ 2 చివరి గడువుగా పేర్కొన్నారు.



# వర్గ విభేదాలు వీడి 'మహానాడు' విజయవంతం చేయండి

### టిడిపి నాయకులతో ఇన్‌చార్జి మంత్రి సవిత



**పులివెందుల,మే18,ప్రభాతవార్త:** ఈనెల 27, 28, 29 తేదీలలో కడపలో జరగబోయే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పులివెందుల నియోజక వర్గంలోని టిడిపి నాయకు లను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవిత కోరారు. ఆదివారం కడపలో జరిగే మహానాడు పనులు ఏ విధంగా జరుగు తున్నాయో పరిశీలిం చడానికి వెళుతూ పట్టణంలోని టీడీపీ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మండలాల టిడిపి ఇన్చార్జిలు, నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పార్టీ లో వర్గ భేదాలు పెట్టుకోకుండా కలిసికట్టుగా సభకు భారీగా తరలి వచ్చేందుకు ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో తుం గభద్ర హెచ్ ఎల్ సి కెనాల్ ఛైర్మన్ జోగిరెడ్డి, హాజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, టిడిపి నాయకులు రఘునాథరెడ్డి, మద్దూరి వెంకట్రా మిరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, శివ మోహన్ రెడ్డి, నల్లారి భాస్కర్ రెడ్డి, ఆక్కుల విజయ్ కుమార్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

**మంత్రినికలిసిన బిజెపి నాయకులు:** పులివెందుల పర్యటనకు వచ్చిన ఇన్చర్జి మంత్రి సవితాను బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వహణ సభ్యుడు భాను ప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిసి పులివెందుల నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించారు.

## విద్యార్థిపై దాడిని ఖండించిన జగన్

**విజయవాడ,మే 18,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో ఇంజినీరింగ్ విద్యార్థి జేమ్స్‌పై జరిగిన దాడిని వైకాంగ్రెస్‌అధినేత జగన్ తీవ్రంగా ఖండించారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, దళితులు,బలహీన వర్గాలపై దాడులు నిత్యకృత్యంగా మారాయని మండిప డ్డారు.ఈమేరకు సోషల్‌మీడియాలో స్పందించారు.

## అగ్ని ప్రమాద ఘటన దిగ్భ్రాంతికరం: డి.సిఎం పవన్

**విజయవాడ.మే 18,ప్రభాతవార్తప్రతినిధి:** హైదరాబాద్ పాత బస్తీలోని గుల్జార్ హౌస్ ప్రాంతంలో చోటు చేసుకున్న ఘోర అగ్ని ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ దుర్ఘటనలో 16 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి ఆవేదన చెందాను. మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. క్షత గాత్రులకి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# గడువులోగా గృహనిర్మాణాలను పూర్తి చేయాలి: మంత్రి పార్థసారధి



గృహనిర్మాణాలపై అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి కొలుసు పార్థసారధి

**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న గృహాలను వెంటనే పూర్తీ చేయాలని,కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత నిర్దేశించిన 3 లక్షల గ్రుహాలనిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఒకేసారి 3 లక్షల మందికి గృహనిర్మాణాలు పూర్తీ చేసి లబ్దిదారులకు ఇంటి తాళాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం అన్నారు. ఆయన ఆదేశాలను వేగవంతగా అమలు చేద్దామన్నారు.రాష్ట్రంలో అమలు జరుగుతున్నా గృహనిర్మాణాల పనితీరు పై విజయవాడలోని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ప్రధాన కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశాన్ని మంత్రి నిర్వహించారు, జిల్లా అధికారులు అందరూ నిత్యం లే ఔట్లలో ఉండి లబ్దిదారులతో నిర్మాణాలను పూర్తీ చేయటానికి చర్యలు తీసుకోవాలని,నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.కింది స్థాయి సిబ్బందితో నిరంతరం పర్యవేక్షించాలని,ఇళ్ళ నిర్మాణాలలో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,నిర్మాణాలకు అవసరమైన సిమెంట్, ఇసుక లబ్దిదర్లకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, లేఔట్లలో రహదారులు, విద్యుత్,మంచినీరు వంటి మౌలిక వసతులు కల్పించటానికి చర్యలు చేపట్టాలని మంత్రి పార్ధ సారధి అధికారులకు దిశా నిర్దేశం చేసేరు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల గృహనిర్మాణ శాఖ అధికారులుతో మాట్లాడి ఇల్లనిర్మాణాల పురోగతిని తెలుసుకొని,సత్వరం నిర్మాణాలు పూర్తీ చేయటానికి అవసరమైన చర్యలను మంత్రి సూచించేరు.రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.శివప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో గృహనిర్మాణాల అమలు జరుగుతున్న తీరును మంత్రికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.ప్రతి రోజు జిల్లా అధికారులుతో సమీక్షలు నిర్వహిస్తూ నిర్మాణాలలో వేగం పెంచుతున్నామని ఆయన మంత్రికి వివరించేరు. ఈ సమావేశంలో గృహనిర్మాణ సంస్థ చీఫ్ ఇంజినీర్ వేణుగోపాల్,సుపరెండేంట్ ఇంజినీర్ జయరామాచారి, చీఫ్ జనరల్ మేనేజర్ అన్నపూర్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# భక్తులకు ఐఫోన్ అప్పగింత

**తిరుమల,మే 18ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనం కోసం వచ్చిన ఓ భక్తుల కుటుంబం యాత్రికుల వసతిసముదాయం అన్నప్రసాదం హాల్‌లో వదలివెళ్ళిన లక్షరూపాయలు విలువైన ఐఫోన్‌ను సిబ్బంది తిరిగి భక్తులకు అప్పగించారు. విజయనగరం జిల్లా చీపురుపల్లికి చెందిన డి.ధనవర్ష కుటుంబంతో శనివారం రాత్రి తిరుమలకు వచ్చారు. యాత్రికుల విశ్రాంతిసముదాయం -4లో లాకర్‌నుపొందారు. రాత్రి అన్నప్రసాదహాల్‌లో భోజనం చేసి లక్ష రూపాయలు విలువైన ఐఫోన్‌ను వదలివెళ్ళారు. ఆ తరువాత శుభ్రపరిచేసమయంలో ఫోన్‌ను గుర్తించిన సిబ్బంది ఉద్యోగి షణ్ముఖ పృధ్వీరాజ్‌కు శ్రీవారిసేవకులు అప్పగించారు. ఆ ఫోన్‌ను ప్రసారమాధ్యమాల ద్వారా తెలియజేసి సంబంధిత భక్తులకు అందజేయడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. సిబ్బంది నిజాయితీని అభినందించారు.



# భారతదేశం శక్తివంతమైన దేశమే

### ప్రధాని మోడీ నాయకత్వంలో పురోభివృద్ధి: కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి

**తిరుమల,మే 18ప్రభాతవార్తప్రతినిధి:** దేశానికి సమర్ధవంతమైన నాయకుడు ప్రధానిగా నరేంద్రమోదీ పాలనలో దేశం శక్తివంతంగా ఎదిగిందని కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి తెలిపారు. మోదీ నాయకత్వంలో అన్ని రంగాల్లోనూ పురోభివృద్ధి సాధించిందన్నారు. పాకిస్తాన్‌పై యుద్ధంలో భారత్ సైన్యం ధీటుగా ఎదుర్కొని సమాధానం చెప్పడం మోదీ పాలనకారణ మన్నారు. సైన్యానికి పూర్తిస్వేచ్ఛ, ఆర్థిక వనరులు సమకూర్చడం వంటివి ఆత్మస్థైర్యం కలిగించిందన్నారు. ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా అడుగులువేస్తోందన్నారు. ఇందుకు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు కోరినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి కుటుంబంతో కలసి విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు . ఆయనతోబాటు టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ శ్రీవారి దర్శనం చేయించారు.ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నీరజ్‌చోప్రా విజయం దేశానికి గర్వకారణం: సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

**విజయవాడ, మే 18 ప్రభాతవార్త ప్రతినిధి:** దోహా డైమండ్ లీగ్–2025లో భారత జావెలిన్ త్రో క్రీడాకారుడు నీరజ్ చోప్రా బల్లేన్ని 90.23 మీటర్ల దూరం విసిరి మరోసారి చరిత్ర సృష్టించాడని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. ఆయన సాధించిన విజయం దేశానికి గర్వకారణమని ఎక్స్ వేదికగా అభినందించారు. ఈ ఘట్టం దేశంలో పెరుగుతున్న క్రీడా ఆకాంక్షకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. నీరజ్ చోప్రా తన ఉత్తమ ప్రదర్శనతో నవభారత స్ఫూర్తిని ప్రతిబింబించారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కొనియాడారు. ధైర్యంగా సంకల్పంతో ప్రపంచాన్ని అధిగమించే దుకు సిద్ధం అని ఈ ఘనత దేశానికి గర్వకారణమని ఎక్స్ వేదికగా అభినందించారు.

## అమరావతిలో ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్

**విజయవాడ మే 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రఖ్యాత నేత్ర వైద్య,పరిశోధనాలయం ఎల్.వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ఏపీలో పూర్తిస్థాయిలో సేవలు అందించనున్నది. రాజధాని అమరావతిలో త్వరలో ఎల్.విప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ నిర్మా ణం జరగనుంది. రాయపూడి నుంచి దొండ పాడు వెళ్లే మార్గంలో సీడ్ యాక్సెస్ రహదారికి పక్కన ఈ సంస్థకు కూటమి ప్రభుత్వం 12 ఎకరాల భూమి కేటాయించింది. కొన్ని రోజుల్లో భూమిపూజ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

## విద్యుత్ అంతరాయాలపై స్పందించాలి: సిఎస్

**విజయవాడ మే 18 ప్రభాతవార్త ప్రతినిధి:** గాలివానలతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన వెంటనే యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించేందుకు సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి, ఇంధనశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి విజయానంద్ అధికారులను ఆదేశించారు.ముందస్తు సన్నద్ధతపై డిస్కంలు సీఎండీలు,వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

### డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

**విజయవాడ మే 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆరోగ్యమంతమైన సమాజ నిర్మాణానికి పరిశుభ్రత పచ్చదనం ఎంతో అవసరమని డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా పేర్కొన్నారు. కాలుష్యాన్ని నియంత్రించేందుకు, పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో శనివారం పరిశుభ్రత పచ్చదనం థీమ్‌తో స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మొక్కలు నాటి మాట్లాడారు. కార్యాలయ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాన్ని అన్ని పోలీస్ స్టేషన్లలో నిర్వహిస్తున్నామని, మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. ఐజీలు హరికృష్ణ, రవిప్రకాష్, రాజకుమారి డీఐజీలు అమ్మిరెడ్డి సెంథిల్‌కుమార్ ఫకీరప్ప, ఎస్పీలు శ్రీకాంత్ ఉమామహేశ్వర్ కమాండెంట్ నగేష్‌బాబు పాల్గొన్నారు.

## ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:** సరోజిని దామోదర్ ఫౌండేషన్ విద్యాధన్ ఉపకార వేతనాలకు జూన్ 30 వరకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆ సంస్థ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్థికంగా వెనుకబడి పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభకనబర్చిన విద్యార్థులకు కళాశాలవిద్య అభ్యసించేందుకు సహాయం చేస్తోంది.

# 125 ఆటిజం కేంద్రాల ఏర్పాటు

**విజయవాడ మే 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం 125 ఆటిజం కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు సమగ్ర శిక్షా అభియాన్ చర్యలు చేపట్టింది. మున్సిపాలిటీకి ఒకటి చొప్పున ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడంతోపాటు భవనాలు నిర్మించనున్నారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా మిన హా మిగతా 25 జిల్లాల్లోనూ వీటిని అందు బాటులోకి తీసుకురానున్నారు.

ఒక్కో కేంద్రం నిర్మాణానికి రూ.27.75 లక్షల చొప్పున ఎస్పీడీ శ్రీనివాసరావు నిధులు విడుదల చేశారు. ఈ కేంద్రాల్లో ఆటిజం విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు శిక్షణ అందిస్తారు. పిల్లలకు వచ్చే ఆరోగ్య సమస్యలు తెలుసుకునేందుకు పరీక్షలు నిర్వహిస్తారు.

# రూ.500కోట్లతో పది అంతస్తులతో అధునాతన ఆర్టీసి బస్టాండ్ టెర్మినల్

### తిరుపతిలో పాతబస్టాండు స్థానంలోనే ఇంటిగ్రేటెడ్ భవనం

**తిరుపతి,మే 18ప్రభాతవార్తప్రతినిధి:** కొన్ని దశాబ్దాల క్రిందట అప్పటి తిరుమల యాత్రికుల అవసరాలకు అనుగుణంగా తిరుపతినగరంలో నిర్మితమైన సెంట్రల్ ఆర్టీసి బస్టాండు ఇప్పటి భక్తుల రద్దీకి ,విపరీతంగా పెరిగిన ప్రయాణీల సేవలకు తగ్గట్లు లేకపోవడంతో అధునాతన నూతన ఇంటిగ్రేటెడ్ బస్టాండు టర్మినల్ నిర్మాణం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పదిసంవత్సరాల క్రిందట ప్రతిపాదనలు ఇప్పుడు అమలులోకి వస్తుండటంతో సుమారు 500 కోట్ల రూపాయలు వ్యయంతో గ్రౌండ్‌ఫ్లోర్‌తోబాటు 10 అంతస్థులతో తిరుమల ఆలయ నమూనా తరహాలో ఈ ఆర్టీసి బస్టాండు ఇంటిగ్రేటెడ్ టర్మినల్ నిర్మాణం చేయాలని ఆమోదించారు. తిరుపతి స్మార్ట్‌సిటీ,అంతర్జాతీయఖ్యాత ఉట్టిపడేలా అధునాతనంగా బస్‌స్టేషన్ నిర్మాణం పనులు మొదలుకానున్నాయి. ప్రస్తుతం 60వేలమంది ప్రయాణీకులతో ,50వేలమంది వరకు యాత్రికులతో నిత్యం రద్దీగా ఉండే తిరుపతి సెంట్రల్ బస్టాండు (ఏడుకొండలు బస్టాండ్, శ్రీహరిబస్టాండు, శ్రీనివాసాబస్టాండ్) నుండి తెలంగాణా, తమిళనాడు, కర్నాటక, పాండిచ్చేరి రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ ఆర్టీసిబస్సులతో బాటు తమిళనాడు, కర్నాటక ,పాండిచ్చేరి రాష్ట్రాల ఆర్టీసి బస్సులు తిరుపతికి వస్తున్నాయి. ఇక్కడకు వస్తున్న ప్రయాణీకుల సౌకర్యంతోబాటు అన్ని రకాల వాణిజ్యసముదాయాలకు నిలయంగా ఇంటిగ్రేటెడ్ బస్‌స్టేషన్ అభివృద్ధి చేసేందుకు డిపిఆర్ సిద్ధమైంది. బస్‌టర్మినల్ నుండి కూతవేటు దూరంలో ఉన్న రైల్వేస్టేషన్‌కు స్కైవే ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటుకానుంది. 13ఎకరాల్లో ఉన్న తిరుపతి సెంట్రల్ బస్టాండ్ ప్రస్తుతం 70వరకు ప్లాట్‌ఫామ్‌లతో గ్రామీణ ప్రాంతా లకు వెళ్లే బస్సుసర్వీసులతో నిండిపోతోంది. ఈ బస్‌స్టేషన్ నుండి తిరుమలకు నేరుగా రోడ్డుసౌకర్యం ఉంది. తిరుపతి విమానాశ్రయంకు కూడా నూతన ఫ్లైఓవర్ నిర్మాణం జరగనుంది. ఈ నిర్మాణ పనులను నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చేపట్టనుంది. నూతన టర్మినల్‌లో గ్రౌండ్‌ఫ్లోర్‌లో అన్ని ప్రాంతాలకు వెళ్ళే బస్సుప్లాట్‌ఫామ్‌లు, మొదటి అంతస్థుల నుండి ప్రయాణీకులకు సదుపాయాలు, వాణిజ్యసముదాయాలు, హోటళ్ళు, ఆర్టీసి కార్యాలయాలు, డార్మిటరీలు, డ్రైవర్ల విశ్రాంతి గదులు, ప్రవేశ,నిష్క్రమణ ద్వారాలు ఉంటాయి. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని 3లక్షలమంది వరకు ప్రయాణీలకు సరిపోయేలా ,మరో నాలుగు దశాబ్దాల వరకు ఇబ్బంది లేకుండా ఈ అధునాతన ఇంటిగ్రేటెడ్ బస్టాండు నిర్మాణం జరగనుంది. ప్రస్తుతం ఇతరరాష్ట్రాల నుండి బస్టాండుకు వస్తున్న ఆర్టీసి బస్సులతోబాటు తిరుపతి, చిత్తూరు, నెల్లూరుజిల్లాల నుండి వచ్చే గ్రామీణ ప్రాం తాల ఆర్టీసి బస్సులను తాత్కాలిక బస్టాండులు మంగళం, బైరాగిపట్టెడ, తిరుచానూరుసమీపం,మూవడమైలు ప్రాంతాల్లో ఏర్పాటుచేయాలని నిర్ణయిస్తున్నారు.ఈ స్థలాలను ఇప్పటికే ఆర్టీసి ఉన్నతాధికారులు పరిశీలించారు.



19-5Pg6exHMNWJQE.qxd:19-5Pg6exHMNWJQE.qxd 1/1/02 8:07 AM Page 1





మురళినాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మహారాష్ట్ర మంత్రి సంజయ్‌రాథోడ్

## మురళినాయక్‌కు పరమవీరచక్రకై ప్రతిపాదనలు పంపుతాం

### పెద్దకర్మ కార్యక్రమంలో మహారాష్ట్ర నీటిపారుదల మంత్రి సంజయ్‌రాథోడ్

**గోరంట్ల, మే 18 ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రమూకలను అంతమొందించడానికి ప్రారంభించిన ఆపరేషన్ సింధూర్‌లో వీరమరణం పొందిన బంజారా బిడ్డ మురళినాయక్‌కు కేంద్ర ప్రభుత్వం నుండి పరమవీరచక్ర బిరుదు అందే విధంగా మహారాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిపాదనలు పంపుతామని మహారాష్ట్ర నీటిపారుదల శాశా మంత్రి సంజయ్‌రాథోడ్ పేర్కొన్నారు. యుద్ధంలో వీరమరణం పొందిన మురళినాయక్ పెద్దకర్మ కార్యక్రమానికి ఆదివారం కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు విమానాశ్రయం నుండి రోడ్డు మార్గాన శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలోని కల్లితండాలోని వీర జవాన్ మురళి నాయక్ నివాసానికి మహారాష్ట్ర మంత్రి సంజయ్ రాథోడ్‌తో పాటు ప్రఖ్యాత తెలంగాణ సింగర్ మంగ్లీ, కర్ణాటకకు చెందిన కేంద్ర మాజీ మంత్రి చౌహాన్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మురళి నివాసంలో వారు మురళి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జోహార్లు పలికారు. అనంతరం మహారాష్ట్ర మంత్రి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి తాండాలోనూ మురళి చిత్రపటాలకు గిరిజనులు నివాళులు అర్పిస్తున్నారని దేశవ్యాప్తంగా బంజారాలు మురళి కుటుంబానికి అండగా వుంటున్నారని పేర్కొన్నారు. మురళి కుటుంబీకులు గతంలో ముంబై నగరంలో కొన్నేళ్లపాటు నివాసముండే వారని ఇప్పటికీ వారి సమీప బంధువులు అక్కడే వుంటున్నారని మురళి కుటుంబ సభ్యులను మేము స్థానికులుగా భావించి మా ప్రభుత్వం వారికి అండగా వుంటుందని అన్ని రకాల సహాయ సహకారాలు అందచేస్తామని తెలిపారు. అనంతరం మురళి అంత్యక్రియలు నిర్వహించిన సమాధి వద్దకు వెళ్లి అక్కడ నివాళులర్పించి జోహార్లు పలికారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సిఐ బోయశేఖర్ తన సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ మారుతి, బంజారా సంఘం రాష్ట్ర నాయకులు శంకర్‌లాల్‌నాయక్, గంపల రమణారెడ్డి, పుడగుండ్లపల్లి శివారెడ్డి, చింతా రామచంద్రారెడ్డి, గోరంట్ల జెడ్‌పిటిసి పాలే జయరాంనాయక్, నాగేనాయక్, సర్పంచు వాసునాయక్, రాజేష్‌నాయక్, మాజీ సర్పంచు రవినాయక్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం అటవీ ప్రాంతంలో పెద్ద పులి సంచారం



**శ్రీశైలంప్రాజెక్టు,మే18,ప్రభాతవార్త:** శ్రీశైలక్షేత్రంలో భ్రామరి పుష్పవనం సమీపంలో అదివారంనాడు పెద్ద పులి ప్రత్యక్షం అయింది. డంపుయార్డు దగ్గర జెసిపితో భూమి చదును చేస్తుండడంతో అక్కడ పనిచేస్తున్న కూలిల కంటపడడంతో జెసిపి డ్రైవర్ దగ్గర ఉన్న చరవాణిలో రికార్డు చేయడం జరిగింది. పులి అకస్మాత్తుగా వారి కంటపడడంతో ఒకింత భయోదళనకు గురిఅయా ్యరు. కూలిల కదలికలను పసిగట్టిన పెద్దపులి కొంచం సేపు అటుఇటు తిరిగి తిరిగి అటవిప్రాంతంలోకి పోవడం జరిగింది. ఈ నేపథ్యాంలోనే పెద్ద పులి సంచారంతో స్థానికుల్లో భయోంధళన మొదలైంది. గతంలో కూడా శ్రీశైలంలో నివాసం ఉండే ఓ పూజారి ఇంట్లోకి కూడా చిరుతపులి వచ్చిన సంగతి సిసి కేమేరాల్లో రికార్డు అయిన సంగతి పాఠకులకు విధితమే. పులి సంచారంపై విషయం తెలుసుకున్న స్థానిక అటవిశాఖ అధికారులు అప్రమత్తం అయి సంఘటన స్థలికి చేరుకోని పెద్దపులి ఎక్కడి నుండి వచ్చింది ఎటు వైపు మరల వెళ్లింది అని విషయంపై క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరుగుతుంది. పులి సంచా రంతో స్థానికులు కూడా ఏవ్వరు కూడా అటవిప్రాంతం వైపు వెళ్లవద్దు అని స్థానికులకు అటవిశాఖ అదికారులు అప్రమత్తం చేయడం జరుగుతుంది. జనసంచారంలోకి రాకుండా అటవిశాఖ అధికారులు చర్యలకు సిద్దమవుతున్నారు.

## కాణిపాకంలో భక్తుల వేసవి రద్దీ

### దర్శనానికి నాలుగు గంటల సమయం



**కాణిపాకం, మే 18 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి అలయంలో ఆదివారం భక్తుల వేసవి రద్దీతో కిటకిటలాడింది. సాధారణంగా ఆలయం లో వారంతపు రోజులు శని, ఆదివారాలు, వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది. ఈమేరకు ఆదివారం ప్రభుత్వ సెలవు రోజు కావడంతో పాటు విద్యాసంస్థలు, పాఠశాలలకు సెలవులు కావడంతో కాణిపాకం ఆలయ దర్శనార్థం భక్తులు వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో పాటు తిరుమల వెళ్ళే భక్తులు కూడా కాణిపాకం ఆలయ దర్శనానికి భారీగా తరలి రావడంతో ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో పోటెత్తింది. శని, ఆదివారాల్లో ఆలయంలో రద్దీ కొనసాగుతోంది.

రద్దీ కారణంగా ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో సుమారు నాలుగు గంటలకు పైగా వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. దీనితో భక్తులకు త్వరితగతిన స్వామిదర్శనం కల్పించేందుకు ఆలయ అధికా రులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

## మావోలతో కేంద్రం చర్చలు జరపాలి: జస్టిస్ చంద్రకుమార్

**విజయవాడ, మే 18 ప్రభాతవార్త ప్రతినిధి:** పాకిస్థాన్‌తో చర్చలకు సిద్ధమైన కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ ప్రశ్నించారు. ఏపీ పీస్ కమిటీ ఆద్వర్యంలో ఆయన విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. ఎవరిదైనా ప్రాణమేనని పోలీసు లైనా, మావోయిస్టులైనా ఎవరూ చనిపోకూడదని చెప్పారు. ప్రాణనష్టం నివారించడానికే మావోయిస్టులతో చర్చలు జరపాలని కోరారు. మావోయిస్టులతో చర్చలు జరపబోమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రకటించడం సరికాదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్చలు జరిపి, ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు అరసవిల్లి కృష్ణ , పిచ్చుక శ్రీనివాస్, టి.ఆంజనే యులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలు, ఉద్యోగుల ఫంక్షనరీలను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

**విజయవాడ, మే 18 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ, వార్డు సచివాలయాల హేతుబద్ధీకరణలో భాగంగా స్పెసిఫిక్ పర్పస్ ఫంక్షనరీలను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత నెల 10న జనరల్ పర్పస్ ఫంక్షనరీలను ప్రభుత్వం కేటాయించింది. అప్పట్లోనే టెక్నికల్ ఫంక్షనరీలకు సంబంధించి విడిగా మార్గదర్శకాలు జారీ చేస్తామని వెల్లడించింది. తాజా ఉత్తర్వులతో సచివాలయాల్లో ఉద్యోగుల హేతుబద్ధీకరణ ప్రక్రియ దాదాపుగా చివరి దశకు చేరుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఇప్పటివరకు 8 నుంచి 12 మంది చొప్పున ఉద్యోగుల ఉన్నారు. కొన్నిచోట్ల స్థానిక ప్రజల అవసరాలకు మించి ఎక్కువ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మరికొన్ని చోట్ల తక్కువ ఉన్నట్లు తేల్చారు. ప్రజలకు నిర్దేశించిన సేవలను సకాలంలో అందించేందుకు జనాభా ఆధారంగా సచివాలయాలను ఉద్యోగుల ను విభజించాలని నిర్ణయించి ఆ మేరకు ప్రభు త్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు కలెక్టర్లు తదుపరి చర్యలు తీసుకోవాలని గ్రామ, వార్డు సచి వా లయాల శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఆదేశించారు.

## దౌత్యపరంగా పాక్‌ను ఎండగట్టాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ,రాజ్యసభసభ్యుడు సంతోష్‌కుమార్

**తిరుపతి, మే 18ప్రభాతవార్తప్రతినిధి:** దౌత్యపరంగా పాక్‌ను ఎండగట్టే ప్రయత్నం చేయాలని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై కేంద్రం అనేక ప్రశ్నలకు జవాబుచెప్పాలన్నారు. ఉన్న ఫళంగా అగ్రదేశం ప్రకటనతో సీజ్‌ఫైర్‌కు కేంద్రం ఆమోదించడంవెనుక ఇంకా అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. దౌత్యపరంగా పాక్‌పైచర్యలు తీసుకోవాలన్నారు. ఉగ్రమూకలకు, పాకిస్తాన్ కు సంబంధం లేదని తేలితే వారితో కలసి ఆ దేశంలోకి నేరుగావెళ్ళి ఉగ్రవాదులను పట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మూడురోజుల ఏఐవైఎఫ్ జాతీయ సదస్సులో చివరగాఆదివారం సాయంత్రం సిపిఐ నారాయణ, సంతోష్‌కుమార్ మాట్లాడుతూ పాక్‌తో సీజ్ ఫైర్ విషయంలో అన్ని పార్టీల అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. ఉగ్రమూకల వ్యవహారంలో పాక్ అనుసరిస్తున్న తీరును ప్రపంచ దేశాలకు వివరించే క్రమంగా కేంద్రం ప్రకటించిన కమిటీల్లో బిజెపి ఏకపక్షనిర్ణయాలు, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు పి.హరినాథరెడ్డి, జిల్లా కార్యదర్శిపి.మురళి తదితరులు పాల్గొన్నారు.

# మినీ మహానాడుకు విశేష స్పందన



మినీ మహానాడులో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

**నెల్లూరు, మే 19, ప్రభాతవార్త-వైద్యం:** నెల్లూరు గోమతీనగర్‌లో జరిగిన సిటీ నియోజకవర్గ మినీ మహానాడుకు విశేష స్పందన లభించింది. నగర నలుమూలల నుండి తరలివచ్చిన టీడీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. పసుపుమయంగా మారిన మినీ మహానాడు ప్రాంగణం. తెలుగుతమ్ముళ్లలో నూతన జోష్ నింపింది. పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మంత్రి నారాయణ. జ్యోతిప్రజ్వలన చేసి పార్టీ జెండా ఆవిష్కరించారు. మినీ మహానాడులో అభివృద్ధి పనులపై ఏడు ప్రతిపాదనలు చేశారు.. పొంగూరు షరిణి మాట్లాడుతూ కార్యకర్తల శ్రమతోనే టీడీపీ గెలుపు సాధ్యమైందన్నారు. చరిత్రలో నిలిచిపోయేలా మా అందరి సహకారంతో నెల్లూరును స్మార్ట్ సిటీగా మారుస్తామన్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తారన్నారు. చంద్రబాబు పాలనలో సింహపురికి మంచి రోజులు వచ్చాయన్నారు.

డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ అవసరం తీరాక గాలికి వదిలేస్తారు, అండగా నిలిచిన కార్యకర్తలకు సంవత్సరానికి పది కోట్ల సొంత నిధులు ఇస్తున్న గొప్ప వ్యక్తి నారాయణ అన్నారు. కార్యకర్తలు ఆర్థికంగా ఎదిగేందుకు మంత్రి నారాయణ కృషి చేస్తున్నారన్నారు.

నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నారాయణతో నాకు 30 ఏళ్ల పరిచయం ఉంది. ఆయన ఇంత గొప్ప నాయకులు అవుతారని అనుకోలేదన్నారు. రాష్ట్రాన్ని దోచుకొని వైఎస్సార్‌సీపీ అప్పుల పాలు చేసి వెళ్ళిందన్నారు. రాష్ట్రానికి ఇప్పుడు సీఎం చంద్రబాబు ఆపద్భాంధవుడిగా మారారన్నారు. ఆయన పాలనలో అన్ని వ్యవస్థలు గాడిన పడతాయి. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ కార్యకర్తలంటే మంత్రి నారాయణకు సైనికులతో సమానం అన్నారు. మినీ మహానాడులో చేసిన ప్రతిపాదనలన్నీ అమలు చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, సిటీ టీడీపీ అధ్యక్షులు మామిడాల మధు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావు, కార్పొరే టర్లు, నాయకులు, ప్రెసిడెంట్లు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## విఆర్‌సి ఆధునీకరణ పనులు పరిశీలించిన మంత్రి నారాయణ



**నెల్లూరు, మే 19, ప్రభాతవార్త-వైద్యం:** వీఆర్ హైస్కూల్ ఆధునీకరణ పనులను రాష్ట్ర పట్టణ, పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె షరణితో కలిసి పరిశీలించారు. హైస్కూల్‌లో ఏర్పాట్లపై ఇండోర్ ప్లే ఎక్విప్‌మెంట్ ఏర్పాటుపై పొంగూరు షరిణి పలు సూచనలు ఇచ్చారు. ప్లే గ్రౌండ్ కాంపౌండ్ వాల్ నిర్మాణంలో మార్పులు చేయాలని మంత్రి నారాయణ ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ కుమార్తె షరిణి మీడియాతో మాట్లాడారు. ఐదేళ్లుగా మూతబడ్డ వీఆర్ హైస్కూల్‌పై మంత్రి నారాయణ ప్రత్యేక దృష్టి పెట్టారని, దేశంలోనే మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. పిల్లలకి చదువులతో పాటు ఆటలు కూడా ముఖ్యమన్నారు. ఆహ్లాదభరిత వాతావరణం ఉంటే పిల్లలు చదువుల్లో రాణించగలరని, పాఠశాల అంటే అన్ని సౌకర్యాలు, సదుపాయాలు ఉండాలన్నారు. అందుకు తగ్గట్టుగా వీఆర్ హైస్కూల్ సిద్దమవుతుందని తెలిపారు. జూన్ 12వ తేదీన ప్రారంభం అవుతుందన్నారు. చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొన్న పీ-4 కింద కుమార్తె షరిణి కూడా కొంతమంది విద్యార్థులను దత్తత తీసుకొంటానని చెప్పారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నానని తెలిపారు. మంత్రి లోకేష్ ఆమోదంతో రూ.15కోట్లతో ఆధునీకరణ పనులు చేపట్టామని, ఎన్సీసీ ఆధ్వర్యంలో పనులు చకచకా సాగుతున్నాయన్నారు. నిరుపేద పిల్లల భవిష్యత్తుకు బాటలు వేసేలా స్కూల్‌ని డిజైన్ చేశామన్నారు. ఏడాదికి వెయ్యి మంది చొప్పున ఐదేళ్లలో ఐదు వేల మంది పేద పిల్లలకి అడ్మిషన్ కల్పిస్తామని వెల్లడించారు. అన్ని సౌకర్యాలుఉచితంగా కల్పిస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే పీ-4తో పేరెంట్స్‌కి అండగా నిలబడతామని వీఆర్సీలో చేరబోయే పేద విద్యార్థుల్లో కొందరిని నా కూతురు షరిణి పీ-4 కింద దత్తత తీసుకోవడం గర్వంగా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్‌తో పాటు టీడీపీ ముఖ్య నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## పురావస్తు ప్రదర్శనశాలలు నాగరికతకు దర్పణాలు

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ట్రాకింగ్ చేస్తూ కొండపల్లి ఖిల్లాకు చేరుకున్న జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:** సంస్కృతి, చారిత్రక పరిరక్షణలో పురావస్తు ప్రదర్శనశాలలు (మ్యూజియాల) పాత్ర విశిష్టమైనదని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వ్యాఖ్యానించారు. చారిత్రక ఔన్నత్యాన్ని చాటిచెప్పేలా ట్రెక్కింగ్(పర్వతారోహణ)తో కొండపల్లి ఖిల్లాకు కలెక్టర్ చేరుకున్నారు. ఆదివారం అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ, ఆర్కియాలజీ, రెవెన్యూ, పర్యాటకం, పట్టణ పరిపాలన తదితర శాఖల అధికారులు, అడ్వెంచర్, టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ల ప్రతినిధులతో కలిసి కొండపల్లి కోటలోని మ్యూజియంను సందర్శించారు. కొండపల్లి బొమ్మల కళాకారుల వీధి నుంచి ఖిల్లాకు ట్రెక్కింగ్ చేశారు. కొండపల్లి ఖిల్లా ప్రాంత గొప్ప వారసత్వ పరిరక్షణపై నిబద్ధతను చాటిచెప్పే లక్ష్యంతో ఈ పర్యటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేగంగా మారుతున్న సమాజాల్లో మ్యూజియాల భవిష్యత్తు అనే ఇతివృత్తంతో ఈ ఏడాది అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. చారిత్రక ఔన్నత్యాన్ని కళ్ల ముందుంచే సజీవ తరగతిగ దులైన మ్యూజియాలను ప్రజలు ముఖ్యంగా యువత, విద్యార్థులు సందర్శించాలన్నారు. విజయవాడలోని బాపూ మ్యూజియం, కొండపల్లికోటలోని మ్యూజియం వంటివాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, డీఎఫ్‌వో సతీష్, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన, ఏపీ అడ్వెంచర్ అసోసియేషన్, విజయవాడ ప్రెసిడెంట్ తరుణ్ కాకాని, ఏపీ టూరిజం అథారిటీ కన్సల్టెంట్ సాహితి, టూర్స్ అండ్ ట్రావెల్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.



ఆకస్మిక తనిఖీ చేసి వివరాలు తెలుసుకుంటున్న ఇఓ



నృత్యనీరాజనం

## భక్తుల సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఇఓ

**ఇంద్రకీలాద్రి, మే 18, ప్రభాతవార్త :** అమ్మలగన్నమ్మ బెజవాడ కనకదుర్గమ్మవారిని దర్శించుకోడానికి వచ్చే భక్తులకందిస్తున్న సౌకర్యాలను ఇఓ వికె శీనా నాయక్ వ్యక్తిగతంగా ఎవరూ వెంటలేకుండా పరిశీలించారు. కేశఖండనశాల, దుర్గాఘాట్ లను మాస్క్ ధరించి టూవీలర్‌పై వెళ్ళి పరిశీలించారు. అక్కడ సిబ్బందిని భక్తునిలా వెళ్ళి వివరాలు తెలుసుకున్నారు. దుర్గాఘాట్లో భక్తులతో ముచ్చటించి వారి సౌకర్యాలను తెలుసుకున్నారు. కొన్ని చోట్ల స్వయంగా పరిశీలించి పరిశుభ్రత లేకపోవడం గమనించారు. టోల్‌గేట్ వద్ద బ్యారికేడ్లు గోపురం వైపు జరిపి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అక్కడ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ దేవస్థానంలోని ప్రథమ చికిత్స కేంద్రంలో ఒక డాక్టర్, నర్సును కేటాయించాలని కలెక్టర్ లక్ష్మీశాను కోరామన్నారు. రాష్ట్ర రాజధానిలోని పురాతన వారసత్వ సంపద అయిన దుర్గమ్మవారి దేవస్థానంలో భక్తులకు సౌకర్యాలు వుండేలా చర్యలు తీసుకోవడంలో భాగంగా ఈ పరిశీలన చేశామన్నారు.

**దుర్గమ్మకు నృత్యనీరాజనం :** దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం కళావేదికపై విజయవాడకు చెందిన కళాక్షేత్ర డ్యాన్స్ ఇన్స్టిట్యూట్ ఆచార్యులు గీత, మౌనిక ఆధ్వర్యంలో నృత్య విద్యార్థులు నృత్యనీరాజనం సమర్పించారు.

## వ్యాపార యాజమానులకు ఆర్థికాంశాలపై మాస్టర్ క్లాస్

**విజయవాడ, మే 18, ప్రభాతవార్త :** వ్యాపార యాజమానులకు ఆర్థిక ప్రాథమిక అంశాలపై ఎపిఎంఎస్ఇ ఆధర ్యంలో మాస్టర్ క్లాస్‌ను విజయవాడలో ఆదివారం నిర్వహించారు. ఆర్థిక నిపుణులు యు శ్రీనివాసమూర్తి, వైస్ చైర్మన్ ఇంటిగ్రేటెడ్ క్లీన్‌రూం టెక్నాలజీస్ ప్రై లిమిటెడ్, విరించి నందుల, బెంగుళూరు ఎంఎస్ఎంఇ అసోసియేట్స్, ఎంఎస్ఎంఇ వ్యవస్థాపకులకు ఆర్థిక క్రమశిక్షణ, మరియు వ్యాపార విలువను నిర్మించడానికి మార్గనిర్దేశం చేశారు. వర్కింగ్ క్యాపిటల్ నిర్వహణ, లిక్విడిటి, నగదు ప్రవాహ ప్రణాళికపై లోతైన ప్రజంటేషన్‌ను ప్రతినిథులు ప్రదర్శించారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఎంఎస్ రామచంద్రరావు, అధ్యక్షుడు డి దుర్గాప్రసాద్, కోశాదికారి జెవిఎస్ఆర్‌కె ప్రసాద్, జి ఎస్ అల్లాయ్ కాస్టింగ్స్ శ్రీనివాస్, ప్రోగ్రాం కన్వీనర్ పర్వతనేని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సజ్జల శ్రీధర్ రెడ్డి విచారణ ముగిసింది

### ప్రకటించిన సిట్

**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో నిందితుడు సజ్జల శ్రీధర్ రెడ్డి సిట్ అధికారుల మూడో రోజుల విచారణ ముగిసిందని సీట్ అధికారికంగా ప్రకటించింది. అయితే ఆయన సిట్‌కు తగిన విధంగా సహకరించనందున మరో పర్యాయం పోలీసు కస్టడీకి కోరి విచారించే అవకాశం ఉందని సిట్ అధికారులు తెలిపారు. వైకాంగ్రెస్ సామాజిక మాధ్య మాల నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన శ్రీధర్ రెడ్డిని మూడు రోజులపాటు సిట్ అధికారులు ప్రశ్నించారు. మద్యం పాలసీ రూపకల్పన, డిస్టిలరీలకు అనుమతులు, అమ్మకాలకు సంబంధించి శ్రీధర్ రెడ్డికి ప్రశ్నలు వేశారు. విచారణ తర్వాత వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. 3 రోజుల విచారణ ముగియడంతో ఏసీబీ కోర్టులో న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. అనంతరం శ్రీధర్ రెడ్డిని విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. మద్యం కేసులో 33 మంది నిందితులను సిట్ గుర్తించింది. ఇప్పటివరకు రాజ్ కసిరెడ్డి, చాణక్య, దిలీప్, సజ్జల శ్రీధర్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను అరెస్టు చేసారు. అనంతర పరిణామాల్లో ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలను అరెస్టు చేశారు. దీంతో ఈ కేసులో అరెస్టు అయినవారి సంఖ్య 7కు చేరింది. ఇక మద్యం కుంభకోణంలో ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి నేరానికి పాల్పడినట్లు పక్కా ఆధారాలు ఉన్నాయని విజయవాడ ఏసీబీ ప్రత్యేక కోర్టులో సిట్ వాదనలు వినిపించింది. ఇదే కేసులో ఇతర నిందితులు వీరిద్దరి పాత్రపై వాంగ్మూలాలిచ్చారని కోర్టుకు వివరించింది. ఇది మిగతా కేసుల్లాంటిది కాదని రూ.3,500 కోట్లకుపైగా దోచుకున్న వ్యవహారమని వాదించింది.

## జిఓ నెం.4 పట్ల విఆర్ఓ అసోసియేషన్ అసంతృప్తి

**విజయవాడ, మే 18, ప్రభాతవార్త :** ప్రతి సెక్రటేరియట్‌కు ఒక విఆర్‌ఓను కేటాయించాలని తాము పలు మార్లు రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు హేతుబద్ధంగా వివరించామని, కానీ ఒక సెక్రటేరియట్‌కు ఒక విఆర్‌ఓ, మరో సెక్రటేరియట్‌కు సర్వే అసిస్టెంట్‌కు కేటాయిస్తూ జారీ చేసిన జిఓ 4 పై విఆర్‌ఓలందరూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు వెల్లడించారు. ఏపి రాష్ట్ర గ్రామవార్డు సచివాలయాల సెక్రటరీ కాటంనేని భాస్కర్ ఆదేశాలతో ఈ జిఓ4ను ఇచ్చారన్నారు. ఇలా చేయడం వల్ల 7500 మంది గ్రామ రెవెన్యూ అధికారులు మిగులు సిబ్బందిగా చూపుతారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 14వేల మంది గ్రామ రెవెన్యూ అధికారులు పనిచేస్తుంటే ఇప్పుడు క్లస్టర్ విధానంలో 50శాతం విఆర్‌ఓలు తగ్గిపోతున్నారని, తమపై పనిభారం పెరిగిపోతుందని, మిగిలిన విఆర్‌ఓలకు ఏ బాధ్యతలు చెప్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి సచివాలయానికి ఒక విఆర్‌ఓ లేదా ప్రతి రెవెన్యూ విలేజ్‌కు ఒక విఆర్వో వుండేలా నిర్ణయం తీసుకుని తమ క్యాడర్ స్ట్రెంత్‌ను తగ్గకుండా నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నామన్నారు. లేకుంటే ఈ క్లస్టర్ విధానంపై తాము చర్చించుకుని భవిష్యత్ కార్యాచరణ నిర్ణయం తీసుకుంటామని హెచ్చరించారు.

## హిందూ ధర్మ రక్షకులు ఛత్రపతి శివాజీ మహారాజ్

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మే 18, ప్రభాతవార్త :** భారతదేశంలో హిందూత్వం, ధర్మాచరణలకు ప్రాణంపోసి ఛత్రపతి శివాజీ మహారాజ్ యువతకు దేశభక్తి, దైవభక్తిని స్ఫూర్తిగా అందించారని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఆదివారం సీతరామపురం వేడుకల మందిరంలో జరిగిన ఛత్రపతి శివాజీ మహారాజ్ కళా ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ నేటి తరానికి శివాజీ మహారాజ్ చరిత్రను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంస్కార భారతి, హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆధునాతన శాస్త్రపరిజ్ఞానంతో ప్రదర్శించిన నాటకం ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసింది. తొలుత ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చిట్టా లక్ష్మీ నరసింహాశాస్త్రి, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, రంగస్థల కళాకారులు బొబ్బిళ్ళపాటి సాయి జెండా ఊపి కళాప్రదర్శనను ప్రారంభించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ జ్యోతిప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక అధ్యక్షులు పిన్నం చినవెంగళరావు, కోర్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

**జూన్ 2న విగ్రహాల పునఃప్రతిష్ఠ:** జగ్గయ్యపేట పట్టణంలోని ప్రాచీన ధనశైల శ్రీరామాలయంలో జూన్ 2న విగ్రహాల పునఃప్రతిష్ఠ జరుగనుండగా శ్రీచినజీయర్‌స్వామి వారి ఆదేశాలతో ఆదివారం శ్రీరామాలయంలో భక్తులకు హైందవ జెండాల పంపిణీ కార్యక్ర మాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ప్రారంభిం చారు. పట్టణంలోని ప్రతి ఇంటికి ఒక జెండా, మృత్తికా కలశం ఇవ్వటం జరుగుతుందని వీటిని స్వీకరించిన వారు ప్రతిరోజూ శ్రీరామనామ జపం చేస్తూ అన్ని బియ్యపు గింజలను ఈ కలశంలో వేస్తూ 11రోజుల అనంతరం ఆలయంలో అందజే యాలని ఇలా సేకరించిన బియ్యంతో ప్రసాదం తయారుచేసి స్వామివారికి నైవేద్యం సమర్పించి పూజలుపూర్తయిన అనంతరం భక్తులకు పంపిణీ చేయటం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

**శివాలయంలో శుద్ధి:** పట్టణంలోని శ్రీచంద్రమౌళీ శ్వరస్వామి (పెద్దశివాలయం)లో ఆదివారం అన్నపూర్ణ సేవా సమితి వ్యవస్థాప కులు మహంకాళి జయప్రకాష్ ఆధ్వర్యంలో సేవా సమితి సభ్యులు 22 మంది శుద్ధి సేవా కార్య క్రమాన్ని చేపట్టారు.

# భారత్ మామిడిపండ్లను తిరస్కరించిన అమెరికా!

## 15 కంటైనర్ల పండ్లను ధ్వంసంచేసిన ఎగుమతిదారులు



**లాస్ ఏంజెల్స్, మే 18:** భారతదేశం నుంచి అమెరికాకు ఎగుమతి అయిన మామిడి పండ్లు పత్రాల్లో లోపాల కారణంగా తిరస్కరణకు గురయ్యాయి. సుమారు 15 కంటైనర్ల మామిడి పండ్లను అమెరికా అధికారులు వెనక్కి పంపారు. తప్పనిసరిగా చేయించాల్సిన ఇర్రేడియేషన్ ప్రక్రియకు సంబంధించిన డాక్యుమెంటేషన్‌లో పొరపాట్లు ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఈ పరిణామంతో భారత ఎగుమతిదారులు సుమారు 5 లక్షల డాలర్లు అంటే దాదాపు రూ.4.15 కోట్లు నష్టపోయారని అంచనా. పండ్లను వెనక్కి రప్పించేందుకు అయ్యే ఖర్చు అధికంగా ఉండటంతో, వ్యాపారులు వాటిని అమెరికాలోనే ధ్వంసం చేయాల్సి వచ్చింది. లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కో, అట్లాంటా వంటి పలు అమెరికా విమానాశ్రయాల్లో ఈ మామిడి పండ్ల షిప్‌మెంట్లను నిలిపివేశారు. ఈనెల 8, 9 తేదీల్లో ముంబైలో ఈ మామిడి పండ్లకు ఇర్రేడియేషన్ ప్రక్రియ పూర్తిచేశారు. అయితే, ఈ ప్రక్రియకు సంబంధించిన పత్రాల్లో ముఖ్యంగా పీపీక్యూ203 ఫారంలో తప్పులు దొర్లాయని అమెరికా అధికారులు గుర్తించినట్లు తేలింది. పండ్లలో పురుగులు ఉన్నందువల్ల కాకుండా, కేవలం నిర్వాహణ లోపాల వల్లే ఈ సమస్య తలెత్తినట్లు తెలుస్తోంది. ఇర్రేడియేషన్ అనేది పండ్లలోని కీటకాలను నిర్మూలించి, వాటి నిల్వ కాలాన్ని పెంచడానికి ఉపయోగించే ప్రక్రియ.

"పీపీక్యూ203 ఫారం సరిగ్గా జారీ చేయనం దున" సరకును తిరస్కరించినట్లు అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ తమకు తెలి పిందని ఓ ఎగుమతిదారు వాపోయారు. సర కును వెనక్కి పంపాలి లేదా ధ్వంసం చేయాలి. దీనికి అయ్యే ఖర్చును అమెరికా ప్రభుత్వం భరించదు అని యూఎస్‌డీఏ స్పష్టం చేసినట్లు ఆయన తెలిపారు. నవీ ముంబైలోని ఇర్రేడి యేషన్ కేంద్రంలో అమెరికా వ్యవసాయ విభాగం (యూస్‌డీఏ,ప్రతినిధి పర్యవేక్షణలోనే ఈ ప్రక్రియ జరుగుతుంది.

అమెరికాకు మామిడి పండ్ల ఎగుమతికి అవసరమైన పీపీక్యూ203 ఫారంను కూడా ఆయనే ధ్రువీకరించాలి. ఇర్రేడి యేషన్ కేంద్రంలో జరిగిన పొరపాట్లకు మేం నష్టపోవాల్సి వస్తోంది అని ఒక ఎగుమతిదారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల తొమ్మిది, 11 తేదీల మధ్య లాస్ ఏంజిల్స్ విమానాశ్రయంలో తన సరకును నిలిపివేసి, ఆ తర్వాత ధ్వంసం చేయాలని ఆదేశాలు అందుకున్న మరో ఎగుమతిదారు మాట్లాడుతూ, తప్పనిసరి ఇర్రేడియేషన్‌కు సంబంధించిన నిబంధనలు పాటించలేదని మాకు తెలిపారు. ఇది పూర్తిగా అవాస్తవం. ఇర్రేడియేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాతే మాకు పీపీక్యూ203 ఫారం ఇచ్చారు. యూఎస్‌డీఏ అధికారి జారీ చేసిన ఆ ఫారం లేకుండా ముంబై విమానాశ్రయంలో మామిడి పండ్లను విమానంలోకి ఎక్కించడానికి కూడా అనుమతించరని ఆయన అన్నారు. భారతదేశ మామిడి పండ్లకు అమెరికా ప్రధాన ఎగుమతి మార్కెట్ కావడంతో, ఈ ఘటన వాణిజ్య సంబంధాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ సమస్యపై, ప్రభావితమైన మామిడి పండ్ల పరిమాణం, పత్రాల్లోని లోపాల గురించి అడిగినప్పుడు, వ్యవసాయ, ప్రాసెస్ చేసిన ఆహార ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి అథారిటీ (అపెడా) ఛైర్మన్ కార్యాలయం స్పందిస్తూ, ఈ వ్యవహారం ముంబై వాషిలోని యూఎస్‌డీఏ ఆమోదిత మహారాష్ట్ర రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ బోర్డు (ఎంఎస్ఏఎంబీ) కేంద్రానికి సంబంధించినది. కాబట్టి దీనిపై వారినే వివరణ కోరాలని బదులిచ్చింది. వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ కింద అపెడా పనిచేస్తుంది. అయితే, ఈమెయిల్ ద్వారా వివరణ కోరినప్పటికీ ఎంఎస్ఏఎంబీ నుంచి ఎలాంటి స్పందన రాలేదు.



# కాల్పుల విరమణకు స్పష్టమైన గడువు తేదీ ఏదీలేదు..

## భారత్ రక్షణశాఖ వెల్లడి

**న్యూఢిల్లీ, మే 18:** భారత్‌పాక్ మధ్య కాల్పుల విరమణకు ముగింపు తేదీ లేదని రక్షణ శాఖ వెల్లడించింది. కాల్పుల విరమణ అవగాహనకు గడువు ముగుస్తోందనే వార్తలను రక్షణ శాఖ వర్గాలు ఖండించాయి. ఈనెల 10న ప్రకటించిన కాల్పుల విరమణ అవగాహన మేరకే కొనసాగుతోందని స్పష్టంచేశాయి. ఆరోజు భారత్‌పాక్ డీజీఎంవోల చర్చల్లో తీసుకున్న నిర్ణయాలే కొనసాగుతాయని పేర్కొన్నాయి. 10వ తేదీన డీజీఎంవోల మధ్య జరిగిన చర్చల్లో తీసుకున్న నిర్ణయాలకు కాలపరిమితి లేదని రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. ఆదివారం ఎలాంటి డీజీఎంవో స్థాయి చర్చలు లేవని తెలిపాయి. అంతకుముందు మే 12న ఇరుదేశాల డీజీఎంవోల మధ్య చర్చలు జరగగా, అందులో ఇరుపక్షాలు ఇరుపక్షాలు ఒకరిపై ఒకరు కాల్పులు జరపకూడదని నిర్ణయం తీసుకున్నారు. కవ్వింపు చర్యలకు పాల్పడొద్దని, శత్రుత్వ చర్యలు తీసుకోకూడదనే విషయాలకు కట్టుబడి ఉండాలనే దానిపై చర్చించారు. అదేవిధంగా సరిహద్దులు, ఫార్వర్డ్ బేస్ ప్రాంతాల్లో బలగాల తగ్గిం పును పరిగణించాలని ఇరు దేశాలు నిర్ణయించుకున్నాయి. మరోవైపు ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి భారత సైన్యం వెస్ట్రన్ కమాండ్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓ వీడియో పోస్ట్ చేసింది. ఉగ్రస్థావరాలు, పాకిస్తాన్ సైనిక స్థావరాలను ధ్వంసం చేసిన దృశ్యాలను అందులో పొందుపర్చింది. ఆపరేషన్ సిందూర్ పాక్‌పై ప్రతీకార దాడి కాదని పహల్గామ్ ఉగ్రదాడి బాధితులకు న్యాయం చేయడమని భారత సైన్యం పేర్కొంది. ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రవాదులు సైనిక దుస్తుల్లో వచ్చి పర్యటకులపై కాల్పులు చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ చేపట్టిన ప్రతీకార దాడులతో పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరయ్యింది. ఈ దాడుల్లో సుమారు 100మందికి పైగా ఉగ్రవాదుల మరణించినట్లు సమాచారం. అయితే, ఎదురు దాడులు చేసేందుకు దాయాది దేశం యత్నించినప్పటికీ భారత బలగాల దెబ్బకు తట్టుకోలేక పోయింది. చివరకు ఉద్రిక్తతలు తగ్గించాలని పాకిస్థాన్ కోరడంతో అందుకు భారత్ అంగీకరించడంతో కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. పరిస్థితులు తీవ్ర రూపం దాలుస్తున్న వేళ ఇరు దేశాల మధ్య పరస్పర అవగాహనతో ఉద్రిక్తతలకు తాత్కాలికంగా తెరపడింది.

# మలివిడత బెయిలౌట్ ప్యాకేజికి ఐఎంఎఫ్ సవాలక్ష షరతులు



**న్యూయార్క్, మే 18:**దాయాది దేశం పాకిస్థాన్‌కు బిగ్ షాక్. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్‌పై అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ ఫుల్ ఫోకస్ చేసింది. ఈ క్రమంలో పాకిస్థాన్ తన బెయిలౌట్ ప్రోగ్రామ్ మలి విడత విడుదల కోసం 11 కొత్త షరతులను విధించింది. ఈ పథకం ఆర్థిక, బాహ్య, సంస్కరణ లక్ష్యాలకు గణనీయమైన ప్రమాదాలను పెంచుతాయని ఐఎంఎఫ్ హెచ్చరించింది. పాకిస్థాన్‌పై విధించిన కొత్త షరతులలో రూ.17.6 ట్రిలియన్ల బడ్జెట్‌కు పార్లమెంట్ ఆమోదం, విద్యుత్ బిల్లులపై రుణ సేవల సర్ ఛార్జ్ పెంపు, మూడేళ్లకు మించి ఉపయోగించిన కార్లను దిగుమతి చేసుకోవడంపై ఉన్న పరిమితులను తొలగించడం సహా 11 షరతులు ఉన్నాయి. తాజాగా విధించిన షరతులతో ఐఎంఎఫ్ పాక్‌కు విధించిన షరతుల సంఖ్య 50కి చేరింది. గత రెండు వారాల్లో భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు గణనీయంగా పెరిగాయి. స్టాక్ మార్కెట్ లాభాల్లో ఉంది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి పాక్ రక్షణ బడ్జెట్ రూ.2.414 ట్రిలియన్లుగా ఉంది. ఇది గతేడాది పోలిస్తే రూ.252 బిలియన్లు లేదా 12శాతం ఎక్కువ. మే ప్రారంభంలో భారత్‌తో ఘర్షణ తర్వాత పాక్ సర్కార్ రూ.2.5 ట్రిలియన్లు లేదా 18శాతం ఎక్కువ బడ్జెట్ కేటాయించనుందని ఐఎంఎఫ్ నివేదికలో పేర్కొంది. 2025 జూన్ నాటికి ఐఎంఎఫ్ ఒప్పందానికి అనుగుణంగా వచ్చే ఆర్థికబడ్జెట్‌ను పార్లమెంట్ ఆమోదించాలి. అలాగే ఫెడరల్ బడ్జెట్ మొత్తాన్ని రూ.17.6 ట్రిలియన్లుగా అంచనా వేసింది ఐఎంఎఫ్. ఇందులో అభివృద్ధి వ్యయం కోసం కేటాయించిన రూ.1.07 ట్రిలియన్లు ఉంది. నాలుగు ప్రావిన్సులు కొత్త వ్యవసాయ ఆదాయపు పన్ను చట్టాలను అమలు చేయాలి. పన్ను రిటర్న్ ప్రాసెసింగ్,పన్ను చెల్లింపుదారుల గుర్తింపు, నమోదు, కమ్యూనికేషన్ క్యాంపెయిన్, సమ్మతిని మెరుగు పరచడానికి వ్యూహాల కోసం ఒక కార్యాచరణ వ్యవస్థను ఏర్పాటు చేయడం వంటివి ఉన్నాయి. ఐఎంఎఫ్ సూచించిన గవర్నెన్స్ డయాగ్నొస్టిక్ అసెస్మెంట్ ఆధారంగా ప్రభుత్వ బలోపేతానికి చేపట్టే యాక్షన్ ప్లాన్‌ను ప్రభుత్వం రూపొందించాలి. అంతేకాకుండా 2027 తర్వాతి ఆర్థిక రంగ వ్యూహాన్ని వివరించే ప్రణాళికను సిద్ధం చేయాలి. అలాగే ఇంధన రంగంలో నాలుగు కొత్త షరతులను విధించింది. ఇంధన సుంకాలను కాస్ట్ రికవరీ స్థాయిలలో నిర్వహించడానికి ప్రభుత్వం ఈ ఏడాది జులై 1 నాటికి వార్షిక విద్యుత్ సుంకాల పునర్వ్యవస్థీకరణ నోటిఫికేషన్‌లను జారీచేయాలి. 2035 నాటికి ప్రత్యేక సాంకేతిక జోన్లు, ఇతర పారిశ్రామిక ప్రాంతాలకు సంబంధించిన అన్ని ప్రోత్సాహకాలను తొలగించడానికి ప్రభుత్వం ఒక ప్రణాళికను సిద్ధం చేయాలని ఐఎంఎఫ్ షరతులు విధించింది.

# సరిహద్దుల్లో సైనిక ఆపరేషన్

## పేలని పాక్ బాంబులు, గ్రెనేడ్లను నిర్వీర్యంచేసిన దళాలు

**అఖ్నూర్(జమ్ము), మే 18:** పాకిస్థాన్‌తో సైనిక ఉద్రిక్తతలు తగ్గిన నేపథ్యంలో సైన్యం సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తోంది. స్థానికుల భద్రతకు ప్రమాదకరంగా మారిన పేలని బాంబులు, ఆర్టిలరీ షెల్స్‌ను, గ్రెనేడ్లను నిర్వీర్యం చేస్తోంది. పహల్గాంలో 26మంది పర్యాటకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రదాడికి ప్రతీకారంగా ఈనెల 7న సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9ఉగ్ర స్థావరాలపై దాడులు జరిపింది. ఆ తర్వాత పాక్ రేంజర్లు నియంత్రణ రేఖతోపాటు, అంతర్జాతీయ సరిహద్దు వెంట పెద్దఎత్తున షెల్లింగ్‌కు పాల్పడ్డారు. జనావాసాలపై పెద్దఎత్తున దాడులకు పాల్పడ్డారు. వాటిని సైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. అయితే పాకిస్థాన్ రేంజర్లు జరిపిన దాడుల్లో కొన్ని ఆర్టిలరీ షెల్స్, గ్రెనేడ్లు, బాంబులు పేలలేదు. వాటిలో కొన్ని నివాస ప్రాంతాలు, పంట పొలాల్లో పడ్డాయి. అవి స్థానికుల భద్రతకు ప్రమాదకరంగా మారాయి. అంతర్జాతీయ సరిహద్దు వెంట ఉన్న అఖ్నూర్ సెక్టార్‌లో సైన్యం ప్రత్యేక ఆపరేషన్ చేపట్టింది. పేలని బాంబులు, ఆర్టిలరీ షెల్స్, గ్రెనేడ్లను నిర్వీర్యం చేస్తోంది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు మొత్తం 16 షెల్స్‌ను సైన్యం నిర్వీర్యం చేసింది. అఖ్నూర్‌లో పెద్దఎత్తున బాంబు దాడులు జరిగాయి. షెల్స్ ఇళ్ల ముందూ, వెనుకా పడ్డాయి. కొన్ని పొలాల్లో పడ్డాయి. పేలనివి అలాగే ఉండిపోయాయి. వాటిని నిర్వీర్యం చేసేందుకు జమ్మూ నుంచి సైన్యం వచ్చింది. అఖ్నూర్‌కు ఓ బృందం వచ్చింది. రైతులు ఇచ్చిన సమాచారం మేరకు పొలాలకు వెళ్లిన సైన్యం వాటిని నిర్వీర్యం చేస్తోందని స్థానికులు చెప్పారు. పాకిస్థాన్ వైపు నుంచి పెద్దఎత్తున కాల్పులు జరిగాయి. పెద్దపెద్ద షెల్స్ పడ్డాయి. వాటిలో కొన్ని పేలలేదు. జమ్మూ నుంచి సైనిక బృందం వచ్చింది. పేలని బాంబులను నిర్వీర్యం చేస్తున్నారు. ఇప్పటి వరకు పది బాంబులను నిర్వీర్యం చేశారు. తమమ భద్రతకు ప్రమాదకరంగా మారిన షెల్స్‌ను నిర్వీర్యం చేసిన సైన్యానికి అఖ్నూర్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడు తాము నిశ్చింతగా ఉండొచ్చని సంతోషం వ్యక్తం చేశారు. లేకుంటే ఎక్కడ, ఎప్పుడు ఏ బాంబు పేలుతుందో అనే భయంతో రోజులు గడపాల్సి వచ్చేదని స్థానికులు తెలిపారు.



# రాహుల్ వ్యాఖ్యలు తప్పుదారిపట్టించేవిగా ఉన్నాయి

## భారత్ విదేశాంగ శాఖ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, మే 18:** పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై గురిపెట్టిన విషయాన్ని ఆపరేషన్ సిందూర్ మొదలుపెట్టడానికి ముందే కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌కు సమాచారం అందించిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. ఇదే విషయంపై డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఒ) లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘై ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ పేరిట పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసిన విషయాన్ని పాక్‌కు తెలియజేయడానికి ప్రయత్నించామని తెలిపారు. పాక్ లోని ఉగ్రవాద శిబిరాలపై దాడిచేసిన విషయాన్ని పాకిస్థాన్ డీజీఎంఒకు తెలియజేశాం. ఈ చర్యను పాకిస్థాన్ తిరస్కరించింది. ఆపరేషన్ సిందూర్ జరిగిన వెంటనే పాక్ ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసిన విషయాన్ని చెప్పేందుకు ప్రయత్నించామని, పాకిస్థాన్ ఈ విషయంపై తీవ్రంగా స్పందించిందని డీజీఎంఒ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘై వ్యాఖ్యానించారు. అంతకుముందు పాక్ ఉగ్రవాద వ్యవస్థలపై గురిపెట్టిన విషయాన్ని ఆపరేషన్ సిందూర్ మొదలుపెట్టడానికి ముందే కేంద్ర సర్కారు ఆ దేశానికి చెప్పి తప్పు చేసిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు.


పాక్‌పై దాడి గురించి ఆ దేశానికి ముందే సమాచారం ఇవ్వడం నేరం. కేంద్ర ప్రభుత్వం ఇదే పని చేసిందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ బహిరంగంగా అంగీకరించారు. వారికి అలా వెల్లడించడానికి ఎవరు అధికారం ఇచ్చారు. దాని ఫలితంగా ఈ ఆపరేషన్లో భారత వాయుసేన ఎన్ని విమానాలు కోల్పోయిందో చెప్పాలని రాహుల్ సోషల్‌మీడియాలో ప్రశ్నలు గుప్పించారు. దీనికి జైశంకర్ వ్యాఖ్యల వీడియోను జోడించారు. అయితే రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. ఈ వ్యాఖ్యలు వాస్తవాలను పూర్తిగా తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని పేర్కొంది. ఆపరేషన్ సిందూర్ మొదలైన తొలి దశలో చేసిన హెచ్చరికను, ఆపరేషన్‌కు ముందు చేసినట్లు ఆరోపించడం తప్పుడు వ్యాఖ్యగా తెలిపింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట వైమానిక దాడులు జరిపింది. టెర్రర్ గ్రూప్స్ లష్కరే తోయిబా, జైషే మహ్మద్ స్థావరాలపై విరుచుకుపడింది. దీంతో దాదాపు 100 మంది ముష్కరులు హతమయ్యారు. ఆ తర్వాత పాక్ కూడా భారత్‌పై క్షిపణ దాడులు చేసేందుకు ప్రయత్నించగా, ఇండియన్ ఆర్మీ తిప్పికొట్టింది. ఆ తర్వాత ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది.

# పాకిస్థాన్‌లో తీవ్రమౌతున్న ఆహార సంక్షోభం

## 11 మిలియన్ల మందికి దక్కని పౌష్టికాహారం



**న్యూయార్క్, మే 18:** పాకిస్థాన్ తీవ్ర ఆహార సంక్షోభంలో ఉందని ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలోని ఆహార, వ్యవసాయ సంస్థ నివేదికలో తేలింది. 11 మిలియన్ల మందిపై ఈ ఆహార కొరత ప్రభావం ఉంటుందని అంచనా వేసింది. 2024 నవంబర్ నుంచి 2025 మార్చి వరకు పాక్‌లో అధిక స్థాయిలో ఆహార సంక్షోభం కొనసాగిందని వెల్లడైంది. ఆహార సంక్షోభాలపై ప్రపంచ నివేదికను ఎఫ్ఏఓ విడుదల చేసింది. దీని ప్రకారం బలూచిస్థాన్, సింధ్, ఖైబర్ పఖ్తుంఖ్వా వంటి వరద ప్రభావిత జిల్లాల్లో 11 మిలియన్ల మంది లేదా జనాభాలో 22శాతం మంది తీవ్రమైన ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొంటారని అంచనా. ఇందులో 1.7 మిలియన్ల మంది పరిస్థితి మరింత దారుణంగా ఉందని తేల్చింది. 2024 గరిష్ఠ స్థాయి ఆహార కొరతతో పోలిస్తే 2025లో మరో 38 శాతం పెరిగే అవకాశం ఉంది. గతేడాది పోలిస్తే ఆహార కొరత తగ్గినప్పటికీ వాతావరణ పరిస్థితులు ప్రజల జీవనోపాధిని ప్రభావితం చేస్తాయి. 2023 నవంబర్ నుంచి 2024 జనవరి మధ్య 11.8 మిలియన్ల ప్రజలు అధిక స్థాయిలో తీవ్రమైన ఆహార కొరతను ఎదుర్కొన్నారు. 2023 మార్చి 2024 జనవరి వరకు 6 నుంచి 59 నెలల వయసు గల 2.1 మిలియన్ల మంది పిల్లలు పోషకాహార లోపంతో ఇబ్బందిపడుతున్నారు. గర్భిణీలు, పాలిచ్చే బాలింతల్లో పోషకాహార లోపం ఎక్కువగా ఉంది. అలాగే సింధ్, ఖైబర్ పఖ్తుంఖ్వాలో చాలా మంది చిన్నారులు తక్కువ బరువుతో జన్మిస్తున్నారు. శీతాకాలంలో విరేచనాలు, తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, మలేరియాతో బాధపడుతున్నారు. పారిశుధ్య సౌకర్యాలు, సురక్షితమైన తాగునీరు అందుబాటులోకి లేకపోవడం ఆందోళన కలిగించే విషయమని ఎఫ్ఏఓ తన నివేదికలో తెలిపింది.



## విస్తరిస్తున్న కొత్త కరోనా


### పెరుగుతున్న కేసులు..కొత్త వ్యాక్సిన్‌కు ఆమోదం!

**న్యూఢిల్లీ, మే 18:** ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో, ముఖ్యంగా ఆసియా దేశాల్లో (హాంకాంగ్-సింగపూర్) పెరుగుతున్న కరోనా కేసులు ఆరోగ్య నిపుణుల్లో ఆందోళనను రేకెత్తించాయి. గత కొన్ని వారాల్లో కరోనా కేసులు గణనీయంగా పెరిగాయని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. కరోనా ఇన్‌ఫెక్షన్ కేసులు పెరగడమే కాకుండా చాలాచోట్ల ఆస్పత్రుల్లో చేరే రోగులు సంఖ్య పెరిగింది. ఈ పెరుగుతున్న కేసులకు కొత్త వేరియంట్ కారణమని ఇప్పటివరకు నిపుణులు ప్రకటించలేదు. అయితే, వ్యాక్సిన్ రోగ నిరోధక శక్తి తగ్గుతోందని, ఫలితంగా వైరస్ ప్రభావం మరోసారి కనిపిస్తోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తుగా కరోనాకు బూస్టర్ వ్యాక్సిన్ తీసుకోవాలనిఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. తద్వారా రక్షణ ఉంటుందన్నారు. గతంలో ఫ్లూ మాదిరిగానే కోవిడ్ వ్యాక్సిన్ తీసుకోవాలని పలు ఆరోగ్య సంస్థలు సూచిస్తున్నాయి. ఈ క్రమంలో బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం హాంకాంగ్, సింగపూర్ వంటి నగరాల్లో ఆస్పత్రిలో చేరడం, మరణాలతోపాటు కొత్త కొవిడ్ కేసులు పెరుగుతున్నాయి. ఆరోగ్య సంస్థలు ప్రజలను అప్రమత్తం చేశాయి. మరోవైపు పెరుగుతున్న ముప్పు మధ్య యుఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డిఎ) నోవావాక్స్ కొత్త వ్యాక్సిన్‌ను ఆమోదించింది. అమెరికాకు చెందిన నెబ్రాస్కా మెడిసిన్‌లో అంటువ్యాధుల నిపుణుడు డాక్టర్ మార్క్ ఇ రూప్ మాట్లాడుతూ ప్రస్తుతం అమెరికాతో సహా ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో ఎల్‌పి 8.1వేరియంట్ ద్వారా కేసులు పెరుగుతున్నాయన్నారు. 70శాతం కేసులకు ఈ వేరియంట్ కారణమని 9శాతం కేసులకు ఎక్స్ఎఫ్‌సి వేరియంట్ కారణమన్నారు. కాలక్రమేణా ప్రజల రోగనిరోధక శక్తి బలహీ నపడడం వల్ల వైరస్ మరింత సులభంగా వ్యాపిస్తుందని పలు నివేదికలు పేర్కొన్నాయి.

# మెరైన్ ఉత్పత్తుల్లో నాలుగో అతిపెద్ద దేశంగా భారత్



**న్యూఢిల్లీ, మే 18:** దేశ ఆర్థిక వ్యవస్థను పెంచడానికి తయారీ రంగానికి ప్రాధాన్యత ఉన్న చోట ప్రోత్సహిస్తోంది. మరోవైపు, ఎగుమతులను పెంచడంపై ప్రభుత్వం వేగంగా కృషి చేస్తోంది. అటువంటి పరిస్థితిలో, ప్రభుత్వం పడిన కష్టానికి ఇప్పుడు ఫలితం కనిపిస్తోంది. ఇప్పుడు, ఎగుమతులకు సంబంధించి భారతదేశానికి వచ్చిన వార్తలను బట్టి, ప్రపంచ స్థాయిలో భారతదేశం తన బలాన్ని అమాంతం పెంచుకుంటోంది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, భారతదేశం ఇప్పుడు సముద్ర ఉత్పత్తుల ఎగుమతి పరంగా ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద దేశంగా అవతరించింది. భారతదేశం ఇప్పుడు సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులలో నాల్గవ అతిపెద్దదిగా అవతరించింది. 2014-15లో 105 దేశాలు భారతీయ సముద్ర ఉత్పత్తులను దిగుమతి చేసుకోగా, 2025 ఆర్థిక సంవత్సరంలో 130 దేశాలు పెరిగాయని వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. 2024-25లో, భారతదేశం 16.85 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ఎంటి) సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేయగా, 201415లో ఇది 10.51 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంది. ఆక్వాకల్చర్ పద్ధతుల్లో పురోగతి, మెరుగైన కోల్డ్ చైన్ మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ నాణ్యత నిబంధనలకు కట్టుబడి ఉంది. దీంతో దేశ సముద్ర ఎగుమతులు 2015 ఆర్థిక సంవత్సరంలో 5.4 బిలియన్ల నుండి 2024-25 నాటికి 7.2 బిలియన్లకు పెరుగుతాయని అంచనా. ఎగుమతి గమ్యస్థానాలు ఈ వైవిధ్యీకరణ మార్కెట్ నష్టాలను తగ్గిస్తుంది. దీర్ఘకాలిక వృద్ధికి అవకాశాలను తెరుస్తుందని ఆయన అన్నారు. సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో భారతదేశం ర్యాంకింగ్ 2014-15లో ఎనిమిదవ స్థానం నుండి నాలుగు స్థానాలు మెరుగుపడింది. ఇది ప్రపంచ మార్కెట్‌లో దాని పెరుగుతున్న పోటీతత్వాన్ని, విశ్వసనీయతను సూచిస్తుంది. ఈ కాలంలో 3.15 శాతం సమ్మేళన వార్షిక వృద్ధి రేటుతో, భారతదేశం ప్రపంచ సగటు వృద్ధి రేటు 2.7 శాతం కంటే ముందుంది, అంతర్జాతీయ మత్స్యరంగంలో దాని వృద్ధి స్థానాన్ని మరింత బలోపేతం చేసింది.



# అమెరికాలో టోర్నడోల బీభత్సం

**మిస్సోరి, మే 18:** అమెరికాలోని లారెల్ కౌంటీలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో టోర్నడో బీభత్సం సృష్టించింది. దీంతో సుమారు 21 మంది ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల కోసం రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండడంతో మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ తుఫాన్, టోర్నడోల ఎఫెక్ట్‌తో ప్రభావిత ప్రాంతాల్లో గురువారం ఎమర్జెన్సీ ప్రకటించారు. భారీ ఈదురుగాలతో స్థంభాలు విరిగిపడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొటున్నారు. మిస్సోరీలో, కెంటకీ రాష్ట్రాల్లో శుక్రవారం టోర్నడోలు బీభత్సం సృష్టించడంతో భారీగా ప్రాణనష్టం జరిగింది. కొన్ని నివేదకల ప్రకారం రద్దీగా ఉండే రహదారిపై ఈ టోర్నడోలు ప్రారంభమై నగరంలో 20 చదరపు బ్లాక్‌ల ప్రాంతంలో విధ్వంసం సృష్టించినట్టు తెలుస్తోంది. ఈ కారణంగా మిస్సోరీలో ఐదువేల భవనాలకుపైగా దెబ్బతిన్నాయని మేయర్ కారా తెలిపారు. స్కాట్ కౌంటీలోనూ టోర్నడోల బీభత్సంలో ఇద్దరు మరణించడంతో పాటు అనేక ఇళ్లు ధ్వంసమైనట్టు తెలుస్తోంది. ఇవే కాకుండా ఇల్లినోయిలో కూడా టోర్నడోలు బీభత్సం సృష్టిస్తున్నట్టు యూఎస్ నేషనల్ వెదర్ సర్వీస్ తెలిపింది.

# ప్రపంచదేశాలకు మేం కూడా పంపిస్తున్నాం..

## భారత్‌ను కాపీకొడుతున్న పాకిస్థాన్



**ఇస్లామాబాద్, మే 18:** ఆపరేషన్ సిందూర్‌తో చావుదెబ్బ తిన్న పాకిస్థాన్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే ఉంది. ఉగ్రవాదానికి భారత్ వ్యతిరేకమనే సందేశాన్ని ప్రపంచ దేశాలకు పంపేందుకు కేంద్ర ప్రభుత్వం ఏడు బృందాలను విదేశాలకు పంపాలని నిర్ణయం తీసుకోవటంతో పాకిస్థాన్ కూడా తమ ప్రతినిధి బృందాన్ని పంపాలని ఆలోచిస్తోంది. పాకిస్థాన్ ప్రతినిధి బృందానికి సారథ్యం వహించాలని విదేశాంగ మాజీ మంత్రి బిలావల్ భుట్టోను పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కోరారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో బిలావల్ పోస్టు పెట్టారు. అంతర్జాతీయ సమాజానికి పాకిస్థాన్ వైఖరిని వివరించే బృందానికి నాయకత్వం వహించాలని ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ కోరగా అంగీకరించాను. నాపై పెట్టినబాధ్యతలనునిర్వర్తిస్తాను. ఇలాంటి కఠిన పరిస్థితుల్లో దేశానికి సేవ చేసేందుకు సిద్ధంగాఉన్నానని భుట్టో పోస్ట్ చేశారు.

# లష్కరే ఉగ్రవాది సైపుల్లా ఖలీద్ ఖతం



**న్యూఢిల్లీ :** పాకిస్తాన్‌లోని సింధ్ ప్రావిన్స్‌లో లష్కరే తోయిబా ఉగ్రవాది సైపుల్లా ఖలీద్ హతమయ్యాడు. ఆదివారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు సైపుల్లా ఖలీద్‌ను మట్టుబెట్టినట్లు అక్కడి అధికారులు పేర్కొన్నారు. ఇండియాలో జరిగిన మూడు ఉగ్రదాడుల్లో సైపుల్లా ఖలీద్ కీలకంగా వ్యవహరించాడు. 2001లో రాం పూర్‌లోని సీఆర్పీఎఫ్ క్యాంపుపై దాడి చేశాడు. బెంగళూరులో 2005లో నిర్వహించిన ఇం డియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశంలో దాడులకు పాల్పడ్డాడు. 2006లో నాగ్‌పూర్‌లోని ఆర్ ఎస్ఎస్ ప్రధాన కార్యాలయంపై దాడికి పాల్ప డడంలో కీలకంగా వ్యవహరించాడు సైపుల్లా ఖలీద్. ఐదేండ్ల వ్యవధిలోనే జరిగిన ఈ దాడుల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక ఖలీద్ నేపాల్‌లో స్థిరనివాసం ఏర్పరచుకున్నాడు. అక్కడ వినోద్ కుమార్ పేరుతో తప్పుడు ధృవ పత్రాలు సృష్టించి, స్థానిక మహిళ నగ్మా బానును వివాహం చేసుకున్నాడు. లష్కరే తోయిబా కార్యకలాపాలను నేపాల్ నుంచే ఖలీద్ సమన్వయం చేసినట్లు సమాచారం. ఇటీవల ఖలీద్ తన స్థావరాన్ని పాకిస్తాన్‌లోని సింధ్ ప్రావిన్స్ బాదిన్ జిల్లాలోని మట్లీకి మార్చాడు. లష్కరే తోయిబాతో పాటు దాని ప్రధాన సంస్థ జమాద్‌ఉద్‌దవా కోసం ఖలీద్ పని చేస్తున్నాడు. ఉగ్రవాద కార్యకలాపాలతోపాటు నియా మకా లు, నిధుల సేకరణపై సైపుల్లా దృష్టి సారించాడు.

# పూరీ జగన్నాథుని మహాప్రసాదానికి అపచారం

## డైనింగ్‌టేబుల్‌పై కూర్చుని తిన్న విడియో వైరల్



**పూరి, మే 18:** పూరీ జగన్నాథ ఆలయానికి చెందిన మహాప్రసాదాన్ని ఒక కుటుంబం డైనింగ్ టేబుల్‌పై కూర్చుని తింటున్న వీడియో వివాదానికి దారితీసింది. పూరీ జగన్నాథుడికి సమర్పించబడిన పవిత్ర ఆహారం మహాప్రసాదం, దీనిని సాంప్రదాయకంగా నేలపై కూర్చుని తింటారు. పూరీలోని ఒక బీచ్ రిసార్ట్‌లో డైనింగ్ టేబుల్ వద్ద పూజారి మహాప్రసాదం వడ్డిస్తుండగా పిల్లలతో సహా కనీసం 10 మంది కుటుంబ సభ్యులు తింటూ కనిపించారు. ఒక వ్యక్తి వారిని మహాప్రసాదం అలా తినకూడదు అని వారించారు. పూజారి మీరు అలా ఎందుకు వడ్డిస్తున్నారంటూ ప్రశ్నించాడు. ఈ వీడియో వైరల్ అవ్వడంతో జగన్నాథభక్తులలో ఆందోళనలు తలెత్తడంతో ఆలయ అధికారులు టేబుల్ వద్దమహాప్రసాదంతినడం సంప్రదాయానికి విరుద్ధమని పేర్కొంటూ ప్రకటన విడుదల చేశారు.

## జే. కే . సి .టి ఆధ్వర్యంలో గిరిజన కుటుంబాలకు ఇంటి నిర్మాణ సామగ్రి వితరణ




**చింతూరు మే 18 ప్రభాతవార్త.**
చింతూరు మండలం కేంద్రం లోని ఎస్టీ కాలనీ కు చెందిన మీడియం చంద్రమ్మ కు. కూనవరం మండలం పంద్రాజుపల్లి గ్రామానికి చెందిన ముచ్చిక శ్రావణి కి జేకే సిటీ ట్రస్ట్ చైర్మన్ ఎం డి జమాల్ ఖాన్ ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంట్ రేకులు ఇనుప పైపులను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రసూల్.బాబు తదితరులు పాల్గొన్నారు.
























## రైలు రోకోకు చట్టబద్ధత అనుమతులు లేవు



**డుంబ్రిగుడ, రూరల్, మే 18ప్రభాత వార్త :**
రైలు రోకోకు చట్టబద్ధత అనుమతులు లేవని ఆదివాసి సోషల్ డిసి సాధన కమిటీ ఈనెల 19న చేపట్టే రైలు రోకో కార్యక్రమాన్ని చట్టబద్ధత అనుమతులు లేవని డుంబ్రిగుడ ఎస్సై పాపి నాయుడు ఆదివారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొని ఉద్యమాలు చేస్తే వారిపై రైల్వే యాక్ట్ ఇతర చట్టల ప్రకారం యవజీవ కఠిన కారగార శిక్షతకుడిన చర్యలు తీసుకోబడుతుందని ఆయన హెచ్చరించారు. దీన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని ఆయన అన్నారు.

## చాపరాయిలో పర్యాటకుల తాకిడి



**డుంబ్రిగుడ రూరల్,మే 18ప్రభాత వార్త :**
ప్రముఖ పర్యటక కేంద్రం చాపరాయి జలపాతం వద్ద ఆదివారం మైదాన ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో పర్యటకులు తరలిరావడంతో సందడి నెలకుంది. విద్యార్థిని, విద్యార్థులకు వేసవి సెలవులు కావడంతో పర్యాటక ప్రాంతాలు తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. జలపాతం వద్ద స్నానాలు చేస్తూ ఉల్లాసంగా గడుపుతూ సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ ఉల్లాసంగా గడుపుతున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలల్లో ప్రభుత్వం విడుదల చేస్తున్న మార్గదర్శకాలు పాటించాలి

### జిల్లా పశు వైద్యాధికారుల సంఘం అధ్యక్షులు - డాక్టర్ సాగిరి గణేశ్వరరావు



**అరకులోయ, మే 18, ప్రభాతవార్త :-**
ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలల్లో ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలను అధికారులు కచ్చితంగా పాటించాలని జిల్లా పశువు వైద్యాధికారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ సాగిరి గణేశ్వరరావు అన్నారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ విడుదల చేసిన మార్గదర్శకాలు మరియు నిబంధనలు ప్రకారం బదిలీలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా, కౌన్సిలింగ్ పద్ధతిలో ఉద్యోగి సీనియారిటీ ప్రాతిపదికన ఎటువంటి రాజకీయ ప్రమేయం గాని , రాజకీయ జోక్యం గాని , పైరవీలు లేకుండా పారదర్శకంగా బదిలీలు చేపట్టాలని అన్నారు. పట్టణ ప్రాంతంలో పనిచేస్తున్న ఉద్యోగులను గ్రామీణ ప్రాంతాలకు బదిలీలు చేసి, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను పట్టణ ప్రాంతాలలో బదిలీలు చేయాలని చెప్పారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న సిబ్బందికి అధిక ప్రాధాన్యత ఇచ్చి రెండు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న ప్రతి ఉద్యోగికి బదిలీలలో అవకాశం కల్పించాలన్నారు. ప్రతిసారి ఉద్యోగుల బదిలీలలో గిరిజన ప్రాంతాలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు అన్యాయమే జరుగుతుందని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాలలో అత్యధిక శాతం పోస్టులు ఖాళీగానే ఉంటున్నాయని, దీనివలన ప్రభుత్వ సేవలు అందడం లేదని తెలియజేశారు. ఈ నేపథ్యంలో గిరిజన ప్రాంతాల్లోని అన్ని పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలలో అవకతవకలు జరిగితే సంబంధిత అధికారులే బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో తిరుపతి జిల్లా పశువైద్యాధికారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శివ రామకృష్ణారావు, అనకాపల్లి జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ ఎల్ రమేష్ పాల్గొన్నారు.

## కొయ్యూరు ఎంపీడీవోగా జీడివీ ప్రసాద్..!



**కొయ్యూరు మే 18 ప్రభాతవార్త**
కొయ్యూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జీడివి ప్రసాద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనకాపల్లి జిల్లా ఎలమంచిలి మండల పరిషత్ ఏవో గా పని చేస్తున్న జీడివి ప్రసాద్ పదోన్నతి పై కొయ్యూరు ఎంపీడీవో గా నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం బాధ్యతలు స్వీకరించిన ఆయనకు మండల పరిషత్ ఏవో బాలమురళీకృష్ణ, పలువురు పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ప్రకాష్ తదితరులు అభినందనలు తెలియజేశారు. కాగా ఇక్కడ ఎంతవరకు ఇన్చార్జి ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన కార్యాలయ ఈఓపిఆర్డి ఎస్ కె వి ప్రసాద్ ఇకపై ఈఓపిఆర్డిగానే కొనసాగనున్నారు.







## రంపచోడవరంలో తిరంగా ర్యాలీకి అనూహ్య స్పందన

### చింతూరు నుండి కదిలివెల్లిన జమాల్ బృందం.



**చింతూరు మే 18 ప్రభాతవార్త.**
ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసిన భారత సైనిక దళాలకు సంఘీభావంగా ఆదివారం రంపచోడవరంలో ఎమ్మెల్యే శిరీష, విజయభాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీకి అనూహ్య స్పందన లభించింది. కుల, మతాలకు అంతీ తంగా ప్రజలు భారీ గా ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి చింతూరు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు,తెలుగుదేశం పార్టీ నాయకులు ఏం డి జమాల్ ఖాన్, మండల మాజీ టిడిపి అధ్యక్షుడు ఎండి జహంగీర్, రియాజ్, పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరైనారు. వాతావరణం అనుకూలంగా లేకున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన తిరంగా ర్యాలీలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంబేద్కర్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. యుద్ధంలో చనిపోయిన వీర జవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ ను విజయవంతం చేసిన భారత సైనికులు అందరికీ మనమందరం రుణపడి ఉన్నామని అన్నారు. మన రాష్ట్ర జవాన్ మృతి పట్ల వారికి సంఘీభావం తెలుపుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఆర్మీ జవాన్ గోవిందరావుని పూలమాలలు వేసి యం ఎల్ ఏ శిరీష, డాక్టర్ జామల్ ఖాన్ చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్ , జీసిసి డైరెక్టర్ గొర్లె సునీత, రంపచోడవరం ముస్లిం మత పెద్దలు ఎమ్ డి గౌస్ మొహియుద్దీన్ , సాయిబాబా గుడి పంతులు అద్దంకి వెంకటేశ్వరరావు , సిఎస్ఐ చర్చి పాస్టర్ జ్ఞానానందం , పోలీసులు,ఇతర శాఖల అధికారులు, పలు మండలాల కూటమి పార్టీల శ్రేణులు ర్యాలీలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని, జాతీయ జెండాలతో సైనికులకు సంఘీభావం తెలిపారు.


















# సేంద్రియ మామిడి మేళా విజయవంతం

ఈ నెల 24, 25 తేదీ లలో తిరిగి సేంద్రియ మామిడి పండ్ల మేళా


విశాలాక్షి నగర్ బీవీకే కళాశాలలోనే

జలగం కుమారస్వామి, జాతీయ నేత, గో ఆదారిత ప్రకృతి ఆధారిత రైతుల సంఘం

11 లో..

### నియోజకవర్గ ప్రజలకు
## కొత్త తరహా పాలన అందిస్తాను...

**ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ..**
**నియోజకవర్గ జనసేన సమన్వయ కమిటీ సమావేశంలో...**
**ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..**




**ఎలమంచిలి, మే 18, ప్రభాతవార్త:**
నియోజకవర్గం రాంబిల్లి మండలం వెంకటాపురం జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కొత్త తరహా పాలను అందిస్తానని అన్నారు. మూడు పార్టీల నాయకులు ఐక్యంగా పనిచేయడం వల్ల విజయం సులభమైన అన్నారు. విజయానికి కృషి చేసిన కార్యకర్తలు, నాయకులు అందరికీ న్యాయం జరిగేలా ముందుకు వెళ్ళామని తెలిపారు. ప్రజలు చూపించిన అభిమానం మరిచిపోలేనిది అన్నారు. ప్రజలకు కష్టపడి కార్యకర్తలకు నిత్యం గ్రామాల్లో పథకాలపై మండలంలో నాయకులు వివరించాలని అన్నారు, నియోజకవర్గం అందుబాటులో ఉంటూ సుపరిపాలనవ్వడానికి ప్రతీ కార్యకర్త కలిసి పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. మున్సిపాలిటీలోని నాలుగు మండలాల్లోని ప్రజలకు కార్యకర్తలు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కార్యకర్తలకు పిలిపించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జనపరెడ్డి శ్రీను, బైలపూడి రాందాసు, మోటూరు శ్రీ వేణి, ద్వారపరెడ్డి బాబ్జి,ఎలమంచిలి మున్సిపాలిటీకి చెందిన జనసేన నాయకులు వి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, గుర్రాల శేఖర్, మండలం నుండి లవుడు లోవరాజు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనీ ట్రాప్ కేసులో...
# పురోగతి...

- జాయ్ జమిమా కేసులో సూత్రధారి గ్లోబల్ ఐటీసీ కంపెని సీఈవో రత్నరాజు అరెస్ట్
- ఇద్దరి మధ్య భారీ మొత్తం లో నగదు బదిలీ జరిగినట్టు గుర్తింపు
- నిందితుడి అరెస్టులో చాకచక్యత ప్రదర్శించిన భీమిలి పోలీసులకు ప్రశంసలు

**(విశాఖ క్రైమ్ – ప్రభాత వార్త)**
విశాఖ నగరంలో సంచలం సృష్టించిన హనీ ట్రాప్ జాయ్ జమీమా కేసులో పోలీసులు పురోగతి సాధించారు.. ఈ కేసులో మరో కీలక ముఠా సభ్యుడిని అరెస్ట్ చేశారు.జాయ్ జమీమా ధనవంతులు, అధికారులు, ఎన్నారైలను టార్గెట్ చేస్తూ.. అందమైన ఫోటోలను ఆయా వ్యక్తులకు పంపి వారిని ట్రాప్ చేయడం..ఆ తర్వాత రూమ్‌కు పిలిపించుకుని వారికి మత్తు మందు ఇచ్చి నగ్నంగా ఫోటోలు చిత్రీకరించి వారి నుంచి డబ్బులు వసూలు చేసినట్టు ఇప్పటికే పలువురు బాధితులు ఫిర్యాదు చేశారు. జాయ్ జమీమా మరి కొంతమంది వివాహితుల భార్యలకు విడాకులు ఇప్పించడం, తనని పెళ్లి చేసుకోమని బలవంతం చేయడం అందుకు అంగీకరించనిచో భారీగా నగదు, బంగారం వారి నుండి దోచుకోవడం, లేని పక్షం లో వారిని బందించి, హత్యాయత్నాలకు ప్రయతిన్ని%శీ%చిన ఘటనలు కూడా గతంలో వెలుగు చూస్తాయి., గత 5 ఏళ్ళు నుండి హనీ ట్రాప్ జాయ్ జమీమా ముఠా విశాఖ నగరంలో పలు వ్యవస్థీకృత నేరాలకు పాల్పడి, సంఘంలో ఉన్నతమైన స్టానంలో ఉన్న వ్యక్తులను టార్గెట్ చేస్తూ నేరాలకు పాల్పడగా ఇప్పటి వరకు ఆ ముఠాలో ప్రధాన నిందితులు జాయ్ జమిమా, బచ్చు వేణుభాస్కర్ రెడ్డి , అవినాష్ బెంజమన్ లను





అరెస్ట్ చేసి వారిని రిమాండ్ కు తరలించారు.. ఈ ముఠా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవస్థీకృత, ఆర్థికనేరాలకు పాల్పడినట్లు పోలీసులు దర్యాప్తులో తేలింది.. ఈ కేసులో మిగిలిన నిందితులను పట్టుకోవడానికి విశాఖ నగర పోలీసులు కృషి చేసి పురోగతి సాధించారు.. ఆ ముఠాలో మరో కీలక సూత్రధారుడు, పాత్రధారుడు గ్లోబల్ ఐటీసీ కంపెని సీఈవో పోలమరసేట్టి రత్నరాజు ను ఎయిర్పోర్ట్ ప్రాంతంలో భీమిలి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. వ్యవస్థీకృత నేరాలలో కీలక సూత్రదారి అయిన రత్నరాజు కు , పాత్రదారి అయిన జాయ్ జామిమా కు మధ్య భారీ మొత్తం లో నగదు బదిలీ జరిగినట్లుగా ఆర్థిక లావాదేవీలను పోలీసులు గుర్తించారు. వీరి చేతిలో మోసపోయిన చాలా మంది బాధితులు ఉన్నారు. ఈ కీలక ముఠా సభ్యులలో ఒకడైన రత్నరాజు అనే వ్యక్తిని భీమిలి పోలీస్ స్టేషన్ సి.ఐ ఆయన సిబ్బంది చాలా చాకచక్యముగా వ్యవహరించి అరెస్ట్ చేసి పక్కా సాక్ష్యాధారాలతో కోర్ట్ లో హాజరు పరిచారు.. ఈ మేరకు న్యాయస్థానం ముద్దాయికి రిమాండ్ విదించగా అతనిని విశాఖ సెంట్రల్ జైలు కి తరలించారు.. నగరం లో ఇప్పటికే పలు పోలీస్ స్టేషన్ లలో వీరి పై నమోదు అయిన కేసులు దర్యాప్తులో ఉన్నాయనీ పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసులలో దర్యాప్తు వేగవంతం కావడానికి ప్రత్యేక బృందాలను, నగర పోలీస్ కమీషనర్ డా.శంకబ్రత బాఘ్చి నియమించారు, ఈ ముఠా చేసిన వ్యవస్థీకృత నేరాలును లోతుగా దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు. బాధితులు ఎవరైనా ఉంటే సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ లను కలిసి పిర్యాదులు అందించవచ్చునని పోలీసులు తెలిపారు..

## "తిరంగా యాత్ర" లో పాల్గొన్న వీఎంఆర్‌డిఎ చైర్మన్ ప్రణవ్ గోపాల్



**విశాఖపట్నం , మే 18, ప్రభాత వార్త :**
ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ ఉగ్రవాదులకు గుణపాఠం చెప్పిన నేపథ్యంలో త్రివిధ దళాల సైనికులకు, భారత ప్రధాని నరేంద్ర మోడీ కి సంఘీభావంగా విశాఖలో నిర్వహిస్తున్న తిరంగా యాత్ర కు తన సంఘీభావం తెలుపుతూ వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ పాల్గొన్నారు. ఆదివారం విశాఖ నగరంలో బీచ్ రోడ్డు పార్క్ హొటల్ నుండి కాళీమాత ఆలయం వరకు తిరంగ యాత్రలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవాస వర్మ , బీజేపీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, దక్షణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ , తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహ రావు, మాజీ ఎమ్మెల్సీ పి వి ఎన్ మాధవ్, బీజేపీ నగర అధ్యక్షుడు పరశురామ రాజు, తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడ గండి బాబ్జి, కూటమి కార్పొరేటర్ లు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలతో కలిసి త్రివిధ దళాల సైనికులకు, భారత ప్రధాని నరేంద్ర మోడీ కు సంఘీభావం తెలిపారు.

## ఏకపక్షంగా సంస్థాగత ఎన్నికలా..?

**పీలా పై మరోసారి ఫిర్యాదు కు సమాయత్తం అవుతున్న**

### పార్టీ శ్రేణులు

వార్త 12లో..



















# రైల్ రోకో తాత్కాలిక వాయిదా



**పాడేరు,మే18 ప్రభాతవార్త:**
ఈ నెల 19 వ తేదీన నిర్వహించనున్న రైల్ రోకో పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఏజెన్సీ స్పెషల్ డీఎస్సి సాధన కమిటీ సమర్పించిన వినతిపత్రం పై రాష్ట్ర ప్రభుత్వం నివేదిక కోరింది. జిల్లా కలెక్టర్, పాడేరు ఐ. టి. డి. ఏ పి. ఓ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక పై పాడేరు సబ్ కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ చర్చలు జరిగింది. చర్చలు అనంతరం మే 19 న తలపెట్టిన రైల్ రోకో తాత్కాలిక వాయిదా వేసిన ఏజెన్సీ స్పెషల్ డీఎస్సి సాధన కమిటీ ప్రకటించింది
సబ్ కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ లో ఏజెన్సీ స్పెషల్ డీ ఎస్ సి సాధన కమిటీ ఆదివారం రాత్రి చర్చలు జరిపిన అనంతరం తాత్కాలిక వాయిదా ప్రకటించారు.




## పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని పరామర్శించిన మాజీ మంత్రి పుష్ప శ్రీవాణి:



**పాడేరు,మే18, ప్రభాతవార్త:**
పాడేరు మాజీ ఎమ్మెల్యే వైసిపి ఎస్టీ సెల్ అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాతృమూర్తి కీ.శే.కొట్టగుల్లి గంగాభవాని మృతి మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి పుష్ప శ్రీవాణి ఆదివారం పాడేరు లో ఉన్న మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి స్వగృహానికి వచ్చి కీ.శే.కొట్టగుల్లి గంగాభవాని చిత్రపటానికి పూల దండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పరామర్శించి ప్రగాఢ సంతాపం సానుభూతి తెలియజేస్తూ మాజీ మంత్రి పుష్ప శ్రీవాణి మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఓదార్చారు.అలాగే భాగ్యలక్ష్మి భర్త డా.తమర్భ నరసింగరావు, కుటుంబసభ్యులకు మాజీమంత్రి సంతాప సానుభూతి తెలియజేసారు.

**ఉమ్మడి జిల్లా పరిషత్‌చైర్మన్ సుభద్ర పరామర్శ:-**
మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ని విశాఖ జిల్లా ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొట్టగుల్లి సింహాచలం నాయుడు,వైసిపి అల్లూరి జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు డా.తెడబారికీ సురేష్ కుమార్,మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు తూటంగి సూరిబాబు, కోడా సుశీల,సత్యవతి, కూడా చిట్టిబాబు, నరసింహ మూర్తి,

## రైల్ రోకో కు ఎటువంటి అనుమతులు లేవు..

**ఎవరు పాల్గొన్న రైల్వే చట్ట ప్రకారం శిక్షార్హులు:**

**జిల్లా ఎస్పీ అమిత్ బర్డర్ హెచ్చరిక:**

**పాడేరు,మే18, ప్రభాతవార్త:**
ఆదివాసీ స్పెషల్ డిఎస్సి సాదన కమిటీ ఆద్వర్యంలో రైల్ రోకో కార్యక్రమానికి జిల్లా లో ఎటువంటి చట్టబద్ధమైన అనుమతులు లేవని అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్డర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ చట్ట వ్యతిరేఖ కార్యక్రమంలో ఎవరూ పాల్గొనవద్దని పోలీస్ శాఖ సూచించింది. ఎవరు అయిన ఈ చట్ట వ్యతిరేఖ రైల్ రోకో కార్యక్రమం లో పాల్గొంటే రైల్వే చట్ట ప్రకారం, ఇతర చట్టాల ప్రకారం మీ పై యావజ్జీవ కఠిన కారాగార శిక్ష తో కూడిన చట్టబద్ధమైన చర్యలు తీసుకోనున్నామని ఎస్పీ అమిత్ బర్డర్ హెచ్చరించారు.




## జడ్డంగి పిహెచ్‌సిలో స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ దివాస్ కార్యక్రమం



**రాజవొమ్మంగి, మే 18, ప్రభాతవార్త**
శనివారం జడ్డంగి పి. హెచ్. సి లో డా. నాగార్జున ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది నిర్వహించారు. పి. హెచ్. సి చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి దూరంగా వేశారు. పరిసరాలు పరిశుభ్రతతోనే ఆరోగ్యమని డా. నాగార్జున అన్నారు. ఈకార్యక్రమంలో యం. పి. హెచ్. ఇ. ఓ కోసూరి లక్ష్మణరావు, హెచ్. వి. లు చిన్నయ్యమ్మ, బి. వి. రమణ, హెల్త్ అసిస్టెంట్స్ గోవిందరాజు, పద్ధరాజు, శ్యామ్యూల్, రాజు, ఏ ఎన్. యం లు నూకరత్నం, మంగయ్యమ్మ, మల్లేశ్వరి, లీలావతి, కుమారి, రాజులమ్మ, నూకాలమ్మ, శేషారత్నం, లక్ష్మి, సింహాద్రి, స్టాఫ్ నర్స్ సత్యవేణి, నాగలక్ష్మి, పాప, రమణమ్మ, దుర్గ పాల్గొన్నారు. గడుఒకుర్తి పంచాయితీ దొనేలపాలెం గ్రామంలో శనివారం సర్పంచ్ సవిరాల చంద్రుడు అధ్యక్షతన పంచాయితీ కార్యదర్శి విజయలక్ష్మి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిపి పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. అంగన్వాడీ కేంద్రం వద్ద వైద్య శిభిరాన్ని నిర్వహించారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. త్రాగునీటి పథకాలు, చేతిపంపులు చుట్టూ ఉన్న చెత్త, పిచ్చి మొక్కలను తొలగించారు. అంగున్ వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చంద్రుడు, పంచాయితీ కార్యదర్శి విజయలక్ష్మి, వెల్ఫేర్ అసిస్టెంట్ లావణ్య, వ్యవసాయ సహాయకులు కమిలి ప్రసాద్, పశు వైద్య సహాయకులు చిన్నారావు, అంగన్ వాడీ వర్కర్ ఆదిలక్ష్మి, ఆశ వర్కర్ దేవి, మాజీ సర్పంచ్ చలుమర్తి సీతామహాలక్షి, రెడ్డి రమణ, వెలిశెట్టి భద్రం, చిర్లం నాగు, పడాల ఉమామహేశ్వరరెడ్డి, ముర్ల వీరబాబు,మహిళలు పాల్గొన్నారు










## పేకాట శిబిరంపై పోలీసులు దాడి.!

### ఆరుగురుపై కేసు నమోదు



**(నక్కపల్లి, ప్రభాతవార్త)**
మండలంలోని రాజయ్యపేట శివారు బోయపాడుకి సమీపంలో ఉన్న జీడి తోటలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై సీఐ కె. కుమారస్వామి ఆధ్వర్యంలో ఎస్సై సన్నీ బాబు తన సిబ్బందితో కలిసి ఆదివారం సాయంత్రం దాడులు నిర్వహించారు. సన్నీ బాబు పేకాట నడుస్తున్న శిబిరం విషయాన్ని తెలుసుకునేందుకు ముందస్తుగా ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని, రెండు కిలోమీటర్లు దూరం కాలినడకన చేరుకొని శిబిరంపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ముగ్గురు వ్యక్తులు పట్టు పడగా మరో ముగ్గురు వ్యక్తులు పరారయ్యారు. పట్టుబడిన ముగ్గురు పరారైన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి 39,810 రూపాయల నగదు స్వాధీన పరుచుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై సన్నీ బాబు మాట్లాడుతూ ఈ శిబిరంపై దాడి చేయడానికి చాలా చాకచక్యంగా వ్యవహరించాల్సి వచ్చిందని, తనతోపాటు ఈ దాడుల్లో పాల్గొన్న హెడ్ కానిస్టేబుల్ రమేష్, శ్రీనివాసరావు ,కానిస్టేబుల్ చంద్రమౌళి, హొంగార్డు లోవరాజు లను అభినందించారు.







## పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు.. ఎంపిడిఓ



**రాజవొమ్మంగి, మే 18, ప్రభాతవార్త**
పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని రాజవొమ్మంగి ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. రాజవొమ్మంగి సచివాలయం వద్ద సర్పంచ్ గొల్లపూడి రమణి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర. స్వచ్ఛ దివాస్ కార్యక్రమం జరిగింది. సచివాలయం ఆవరణలో. తహసీల్దారు సత్యనారాయణ, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు మొక్కలను నాటారు. చలివేంద్రాన్ని కూడా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ జి. రమణి, ఎంపిడిఓ ఎల్. యాదగిరేశ్వరరావు, తహసీల్దారు ఏ. సత్యనారాయణ, ఏ. ఓ చక్రధర్, పంచాయితీ కార్యదర్శి సంధ్యారాణి, సచివాలయ ఉద్యోగు లు పాల్గొన్నారు. మారేడుబాక పంచాయితీ కేంద్రంలో సర్పంచ్ తొంటా ఆదిరాజు అధ్యక్షతన స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ దివాస్ కార్యక్రమం జరిగింది. సచివాలయ ఉద్యోగులు, స్థానికులు పాల్గొన్నారు


















### పాడేరు ఇంచార్జి డిడిని వెనకేసుకొస్తున్న గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం

# తీరును డీఎల్ఓ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాం..

**డి.ఎల్.ఓ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కొండపల్లి కాంతారావు, డి. ఎల్. ఓ జిల్లా అధ్యక్షులు కిముడు కొత్తయ్య:**

పాడేరు,మే18, ప్రభాతవార్త:



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో గిరిజన విద్యార్థుల ప్రాణాలను పట్టించుకోకుండా.. విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నా.. ఆశ్రమ పాఠశాలల పరిపాలన అస్తవ్యస్తం చేస్తున్న పాడేరు గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జి డిడి రజని ని వెనకేసుకొస్తున్న గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం తీరును డీ.ఎల్.ఓ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామని డి.ఎల్.ఓ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కొండపల్లి కాంతారావు, డి. ఎల్. ఓ జిల్లా అధ్యక్షులు కిముడు కొత్తయ్య పేర్కొన్నారు. అల్లూరి జిల్లాలో ప్రభుత్వ యంత్రాంగం పై డి.ఎల్.ఓ విడుదల చేసిన కరపత్రంపై పేర్కొన్న అంశాలపై 2025 జనవరి 9న జిల్లా కలెక్టర్ తో స్వయంగా డి. ఎల్. ఓ, డీ. ఈ. ఓ, డీ.ఎస్. ఓ మిత్ర సంఘాలు గంటన్నర పాటు చర్చించి కరపత్రంలో పేర్కొన్న అవినీతి అధికారుల తీరుపై లిఖితపూర్వకంగా పిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇంచార్జి డీ.డీ రజని, సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి లపై ఎసిబి, సిబిఐ చే విచారణ చేయించాలని డీఎల్ఓ డిమాండ్ చేస్తున్నామన్నారు. డి. ఎల్. ఓ కరపత్రం విడుదల చేసి చేతులు దులుపుకోలేదు. కరపత్రంపై చర్యలు నిమిత్తం గిరిజన సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి ఎమ్. ఎమ్. నాయక్ , డైరెక్టర్ భార్గవితో పాటు రాష్ట్ర సి.ఎమ్.ఓ ముఖ్య కార్యదర్శి కార్యాలయానికి నేరుగా పిర్యాదు చేసి చర్చించామన్నారు. కరపత్రంపై స్పందించిన అధికార యంత్రాంగం ఇప్పటికే చింతపల్లి తహసీల్దార్ పై వేటు వేసిందన్నారు. చింతపల్లి లో దశాబ్దాలుగా గిరిజనేతరుల ఆక్రమణలో ఉన్న 3.21 ఎకరాలభూమిలో 2.20ఎకరాలు భూమి కాగు వెంకాయమ్మకు ప్రభుత్వం అప్పగించిందన్నారు. డి.డి.సెక్షన్ అవినీతి శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీషన్ పేరుతో టిసిఆర్అండ్టిఐ కి పంపించడం జరిగిందన్నారు. డి. డి. సెక్షన్ లో వీరిద్దరిపై సదరు రాష్ట్ర అధికారులు చర్యలకు ఉపక్రమిస్తుంటే డీ.డీ కి కితాభిస్తూ అలాంటి అధికారిని డీ.ఎల్.ఓ వారు తప్పుడు ఆరోపణలు చేస్తూ కరపత్రం విడుదల సరికాదని గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సంఘ నాయకులు ఖండించడాన్ని డీ.ఎల్.ఓ తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు.స్కూల్ అసిస్టెంట్స్ ను ఎట్టి పరిస్థితులలో డిప్యూటీ వార్డున్లు గా నియమించకూడదని డైరెక్టర్ ఇచ్చిన ఆదేశాలను డిడి రజని పాతరేసి హెచ్.ఎం అధికారాలను తొక్కి పెట్టి యాభై శాతం పై బడి స్కూల్ అసిస్టెంట్స్ ను తనకు నచ్చిన వారిని డిప్యూటీ వార్డున్లు గా నియమించడం,నిజం కాదా? రజనీ ఏ.టీ.డబ్ల్యూ ఓ గా నిర్వహిస్తున్న మండలాల్లో 15 మంది విద్యార్థుల మరణాలు నిజం కాదా? గత రెండేళ్లుగా 80మంది పై చిలుకు ఆశ్రమ విద్యార్థులు మరణించినట్టు ఆర్ టి ఐ రిపోర్టులో ఐ టీ డి ఏ వారిచ్చిన రిపోర్ట్ నిజం కాదా? పిల్లలు మరణిస్తే వార్డెన్ల చేత లక్షల రూపాయలు వసూలు చేయించి వార్డెన్లు, హెచ్.ఎమ్ లను వేధించడం నిజంకాదా? యాభై శాతం స్కూల్ అసిస్టెంట్స్ సబ్జెక్టు టీచర్ఛ్ ను డిప్యూటీ వార్డెన్లు గా నియమించడం వలన పదవ తరగతి ఫలితాలు రాష్ట్రంలో చిట్ట చివరి ఆఖరి స్థానంలో పడిపోవడం నిజం కాదా? అరవై శాతం ఆదివాసీ విద్యార్థులు పదవితరగతి ఫెయిల్డ్ అయ్యారు బాధ్యత ఎవరిది? మీరు పండితురాలిగా భావించే డీ.డీ కారణం కాదా? ఆదివాసీ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో విఫలం అయ్యారని వేసవి సెలవుల్లో కూడా ఉపాధ్యాయులను విధుల్లో వెళ్ళేటట్లు చేసి ఉపాధ్యాయ హక్కులు సహితం హరించడం కాదా? గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘ నాయుకుల్లారా ఇవి మీకు పట్టదా? గిరిజన ప్రాంతంలో నూటికీ నూరు శాతం ఉద్యోగాలు కల్పించాలనే డిమాండ్ తో పోరాటాలు ముమ్మరంగా జరుగుతున్న ఈ మూల సూత్రాన్ని మీరు మర్చిపోతున్నారన్నారు.శ్రీనివాస్ రెడ్డి ఎలా వెళ్ళిపోయారో.. కులాల మధ్య తగాదాలు సృష్టించడం ఆపి తక్షణమే మన్యం విడిచి వెళ్ళిపోవాలని రజనీ డీఎల్ఓ సూచించారు.


























































# రామాలయం వీధిలో మంచినీటి బోరుకు శంకుస్థాపన

## జడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య.



చింతపల్లి మే 18 ప్రభాతవార్త.

చింతపల్లి పంచాయతీ రామాలయం వీధిలో సర్పంచ్ దురియా పుష్పలత ఎంపీటీసీ ధర లక్ష్మితో కలిసి మంచినీటి బోరుకు జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య శంకుస్థాపన చేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాట్లాడుతూ ఎండాకాలం మొదలవు గాని చింతపల్లి మండలంలో నీటి సమస్య తీవ్రంగా ఉంటుందన్నారు. దీనిని అధిగమించడానికి అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతో ప్రణాళికలు తయారు చేసుకుని అందులో భాగంగానే మంచినీటి బోర్లను వేస్తున్నామన్నారు. చింతపల్లిలోని సాయి నగర్ లో మంచినీటి సమస్యపై జిల్లా పరిషత్ చైర్పర్సన్ మరియు సీఈవో తో మాట్లాడి పది లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. అలాగే రామాలయం వీధిలో మహిళలు వేసవికాలం వస్తే మంచినీటి కోసం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేయడంతో వెంటనే మంచినీటి బోరు మంజూరు చేయడం జరిగిందన్నారు. స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ తనకు సహకారం అందిస్తే తనకు కేటాయించిన నిధులతో రామాలయం వీధిలో మంచినీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తాను అన్నారు. తమ సమస్యకు పరిష్కారమార్గం చూపిస్తున్న జడ్పిటిసి సభ్యులు అలాగే సర్పంచ్, ఎంపీటీసీలను రామాలయం వీధి మహిళలు అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. బోరు మంజూరుకు విశేష కృషి చేసిన జడ్పిటిసి బాలయ్యకు రామాలయం వీధి మహిళలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు నాజరవల్లి ,మాజీ వైస్ ఎంపీపీ భూసరి కృష్ణారావు, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు హేమంత్ కుమార్, గ్రామ పెద్ద మీరా మరియు మహిళల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమ్మలగన్న అమ్మ... చింతాలమ్మ తల్లి..!

## నడింపాలెం చిన్న ఆతిథ్యంతో అతిధుల ప్రత్యేక పూజలు



కొయ్యూరు మే 18 ప్రభాతవార్త

"అమ్మలగన్న అమ్మ చింతాలమ్మ, భక్తుల మొక్కులతో కోర్కెలు తీర్చే కల్పవల్లి చింతాలమ్మ తల్లి" అంటూ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు,, రాజేంద్ర పాలెం సర్పంచ్ పీటా సింహాచలం తదితరులు భక్తిశ్రద్ధలతో కొనియాడారు. మండలంలోని నడింపాలెం చిన్న ఇచ్చిన ఆతిథ్యంతో ఆదివారం చింతాలమ్మ తల్లిని దర్శించుకొని, చింతాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అటుపై నడింపాలెం చిన్న ఇచ్చిన విందును స్వీకరించారు. ఈ సందర్భంగా చింతాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణం భక్తులు, అతిధులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుమర్ల సాంబశివ, టిడిపి నేత కూనిశెట్టి చందర్రావు, నడింపాలెం చిన్న కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.




మెగా ఏజెన్సీ డిఎస్సీలో ఏజెన్సీ ప్రాంత టీచర్స్ ఉద్యోగాలన్నీ

# స్థానిక ఆదివాసీలతోనే భర్తీ చేయాలి

## రాష్ట్ర సలహా దారులు పి. అప్పలనర్స



రాజవొమ్మంగి, మే 18, ప్రభాతవార్త

మెగా డిఎస్సీ లో ఏజెన్సీ ప్రాంత టీచర్స్ ఉద్యోగాలన్నీ స్థానిక ఆదివాసీలతోనే భర్తీ చేయాలని, 20 న జరిగే క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వారిని ఏజెన్సీడిఎస్సీ సాధన కమిటీ కోరుతున్నామని రాష్ట్ర సలహాదారులు పి. అప్పలనర్స అన్నారు. ఆదివారం రాజవొమ్మంగి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ సంఘాల సమావేశం ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పలనర్స మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలతోనే భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ ఉద్యమం ద్వారా సాధ్యమైందని పేర్కొన్నారు.. 2025 మెగా డిఎస్సీలో ఏజెన్సీ ఆదివాసీలకు నూరుశాతం టీచర్ పోస్టులు కేటాయిస్తూ ఉత్తర్వులు మే 15 నాటికి జారీచేయాలని కోరినా రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం అన్యాయమని అన్నారు. ఆదివాసీ చైతన్య జిల్లా వెదుళ్ల లచ్చిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్ల మెగా డిఎస్సీ లో అదివాసీలకు తీవ్రమైన అన్యాయం జరిగేలా వుందన్నారు. కార్యక్రమంలో ఆదివాసి నాయకులు, వంతు బాలకృష్ణ, కొండ్ల సూరిబాబు, గంప నాగరాజు, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, వజ్రపు అప్పారావు, తాము సూరిబాబు, వెంకటరమణ, సింగిరెడ్డి అచ్చారావు, కానేం శ్రీను, ఎల్లెం లక్ష్మణ్ రెడ్డి, ఈక శ్రీనుబాబు, కంచెం శ్యామ్యూల్, సర్పంచ్ లు దాసరి నాగేశ్వరరావు, సవిరాల చంద్రుడు, బూసరి సత్తిబాబు, కుంజం జగన్నాథం భారీ స్థాయిలో ఆదివాసీ యువకులు పాల్గొన్నారు.













# పశుసంవర్ధకశాఖ 'మహిళా డెయిరీ సహకార సంఘాలు'

## రత్నంపేటలో పశుసంవర్ధక శాఖాధికారులతో పాలకేంద్రం ప్రారంభం



కొయ్యూరు మే 18 ప్రభాతవార్త

పశుసంవర్ధక శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మహిళా డెయిరీ సహకార సంఘాలు" కార్యక్రమంలో భాగంగా మండలంలోని రత్నంపేట గ్రామంలో అల్లూరి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. సిహెచ్ నరసింహులు, అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నూతన పాల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డా. నరసింహులు మాట్లాడుతూ– జిల్లాలో మొట్టమొదటిగా ఈ రత్నంపేట గ్రామంలో పాల కేంద్రాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా గ్రామంలోని 45 మంది మహిళలు పాల కేంద్రంలో పాలు పోసేందుకు ముందుకు రావటం హర్షించదగ్గ విషయమన్నారు. అలాగే పాలలో వెన్న శాతం మరియు పాలు పెరగడం గూర్చి మెలకువలను పాడి రైతులకు వివరించారు. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ– ఈ కార్యక్రమాన్ని రెండు నెలల క్రితమే ప్రారంభించామని రిజిస్ట్రేషన్ లో కొన్ని ఇబ్బందులు కారణంగా ఆలస్యమైందని తెలియజేశారు ఇబ్బందులు వచ్చినప్పటికీ రైతులు చక్కగా సహకరించారని వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే రిజిస్ట్రేషన్ లో ఎన్నో ఇబ్బందులు వచ్చినప్పటికీ రైతులను ప్రోత్సహించి, ఎక్కడా నిరుత్సాహ పడకుండా రిజిస్ట్రేషన్ పూర్తిచేసిన స్థానిక ఏ హెచ్ ఏ నగేష్ ను అభినందించారు. అలాగే సర్పంచ్ పాటి నూక రత్నం మాట్లాడుతూ– గ్రామంలో పాల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే ఇటువంటి కార్యక్రమాన్ని రైతులు మరియు మహిళలు సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారులు డా. రాజేష్ కుమార్, ప్రసన్నకుమార్, దుర్గాప్రసాద్, విశాఖ డైరీ సూపర్వైజర్ ముద్దా జగదీష్, గ్రామ రైతులు మహిళలు సంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.






















# 18 మద్యం బాటిళ్లు స్వాధీనం

రాజవొమ్మంగి, మే 18, ప్రభాతవార్త

ఆదివారం రెండు ప్రాంతాల్లో పోలీసులు తనిఖీల్లో 18 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని ఇద్దరుపై కేసు నమోదు చేసినట్లు రాజవొమ్మంగి ఎస్. ఐ నరసింహామూర్తి తెలిపారు. మద్యం విలువ 3,197లు అని అన్నారు




# సబ్సిటీపై వరి విత్తనాలకు రిజిస్ట్రేషన్ చేయించుకోండి..

## ఏ. ఓ చక్రధర్

రాజవొమ్మంగి, మే 18, ప్రభాతవార్త



ఖరీఫ్ సాగులో వరి నారుమళ్ళు పెంపకానికి అవసరమైన సబ్సిటీపై వరి విత్తనాలు కోసం సంభందిత సచివాలయాలకు రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ జిరాక్స్ కాపీలు, ఒరిజినల్ కూడా తీసుకొని వెళ్లి రిజిస్ట్రేషన్ చేయిం చుకోవాలని మండల వ్యవసాయాధికారి చక్రధర్ రైతులకు తెలియజేస్తున్నారు మండలంలో రైతులు కోసం యం. టి. యు.. 1064 రకం, యం. టి. యు 1061రకం, నెల్లూరు సన్నాలు, ఆర్. జె. ఎల్, యంటి యు.. 1318 రకం కలిపి 1,350 క్వింటాళ్లు విత్తనాలు అవసరమని పాడేరు జిల్లా కేంద్రంలో గల ఏ. పి. సీడ్స్ డి. యం. కు ప్రతిపాదనలను పంపామని ఏ. ఓ చక్రధర్ అన్నారు.


















# ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తి మృతి

**ఇద్దరికి తీవ్ర గాయాలు. - మృతుడు పెంటపాడు బైక్ మెకానిక్ చంద్ర రావు.**

చింతపల్లి మే 18 ప్రభాతవార్త.

నర్సీపట్నం చింతపల్లి ప్రధాన రహదారి రౌరింతడ గ్రామ సమీపంలో ఎదురెదురుగా ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించగా ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రత్యక్ష సాక్షులు అందించిన కథనం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం పెంటపాడు గ్రామానికి చెందిన చంద్ర రావు(బైక్ మెకానిక్) భార్య కృష్ణవేణి అన్నయ్య కుమారుడు అఖిలేష్ తో కలిసి చిత్రాల గొప్పు లోజరిగిన వివాహానికి హాజరయ్యారు. వివాహానంతరం సాయంత్రం తిరిగి ప్రయాణమయ్యారు. రౌరింతాడ గ్రామ సమీపంలోకి వచ్చేసరికి భద్రాచలం ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో చంద్ర రావు అక్కడికక్కడే మృతి చెందారు. కృష్ణవేణి అఖిలేష్ రహదారికి ఐదు మీటర్ల దూరంలో పడిపోయారు. వీరిద్దరికీ తీవ్రమైన గాయాలు కావడంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన చంద్ర రావు, బైక్ మెకానిక్ చందు గా ఈ ప్రాంత వాసులకు చిరపరిచితుడు. ప్రమాదంలో మరణించిన చంద్రరావు మరణ వార్తను విని ఈ ప్రాంత ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు. అందరితో ఎంతో కలుపుగోలుగా ఉండే మనిషి అనంత లోకాలకు చేరడంతో పెంటపాడు గ్రామంలోని విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ సంఘటనపై చింతపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.









# సేంద్రియ మామిడి మేళా విజయవంతం

**ఈ నెల 24, 25 తేదీ లలో తిరిగి సేంద్రియ మామిడి పండ్ల మేళా**

**విశాలాక్షి నగర్ బీవీకే కళాశాలలోనే**

**జలగం కుమారస్వామి, జాతీయ నేత, గో ఆదారిత ప్రకృతి ఆధారిత రైతుల సంఘం**

విశాఖపట్నం, మే 18 ప్రభాతవార్త

ఈ నెల 24, 25 తేదీ లలో సేంద్రియ మామిడి పండ్ల మేళా ను మరో సారి విశాఖపట్నం విశాలాక్షీ నగర్ లోని బివికె కళాశాలలో నిర్వహించనున్నట్టు గో ఆధారిత ప్రకృతి ఆధారిత రైతుల సంఘం జాతీయ నేత జలగం కుమార్ స్వామి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం బివికె కళాశాలలో నిర్వహించిన మామిడి పండ్ల మేళా లో ఆయన మాట్లాడారు. రెండు రోజులుగా నిర్వహించిన మేళా నగరవాసులు సహకారంతో విజయవంతం అయ్యిందని అన్నారు. ఇంత జయప్రదంగా ఆరోగ్యకరమైన మామిడి పండ్ల మేళాకు సహకారం అందించిన వారిందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. విశాఖలో వచ్చే శని, ఆదివారాల్లో కూడా మేళాను ఏర్పాటు చేస్తామని చెప్పారు. అరుదైన మామిడి రకాలు ఈ మేళాలో అందుబాటులో ఉన్నాయని ఇవన్నీ రసాయనాలు లేకుండా సేంద్రియంగా పండించినవని కుమార్ స్వామి చెప్పారు. విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరి రామకృష్ణ మాట్లాడుతూ, మన దేశంలో అనేక రకాల దేశీయ మామిడి కాయలు ఉన్నాయని వాటిని కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు. పంచదార కలిశాలు, పండూరి మామిడి, కొత్తపల్లి కొబ్బరి, స్వాగతం, అమృతం, పాపారాజు గోవా, నాగులపల్లి ఇరసాలు, హైదర్ సాయిబు, జహంగీర్, పెద్ద రసాలు, చిన్న రసాలు, బంగినపల్లి, సువర్ణ రేఖ కొబ్బరి అంటు, ముంత మామిడి ,సన్నాకులు, దొండకాయ , ఇమామ్ పసంద్ తదితర రకాలు ఈ మేళాలో అమ్మకానికి అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ మేళా కు వచ్చే వారు గుడ్డ సంచులు, గోగు నార సంచులు తీసుకుని రావాల్సిందిగా కోరుతున్నామన్నారు . సేంద్రియ రైతు రిషికుమార్ మాట్లాడుతూ యువ రైతులు వ్యవసాయ రంగంలోనికి తీసుకు రావాలని కోరారు. దేశంలోని మామిడి రకాల అన్నింటిని ఒకే దగ్గర అందుబాటులో ఉంచటం అవసరం అన్నారు. ప్రాచీన కాలానికి చెందిన అన్ని రకాలను కాపాడుకోవడానికి ఇటువంటి మేళాలు ఉపయోగపడతాయని ప్రకటించారు. సంఘం కార్యదర్శి పాలెం నేచురల్స్ అశోక్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రకు చెందిన అన్ని రకాల మామిడి తో రెగ్యులర్గా మేళాలు నిర్వహించాలని అనుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నగరవాసులు, రైతులు పాల్గొన్నారు.





















## కార్పొరేటర్లు సామాజిక సేవ చేయాలి: మేయర్ పీలా

**గాజువాక,మే 18,ప్రభాతవార్త**



ప్రజాసేవతో పాటు సామాజిక సేవ చేసినప్పుడే ఏ నాయకుడికైనా సమాజంలో గుర్తింపు లభిస్తుందని నగర జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు పుట్టినరోజు సందర్భంగా దయాల్ నగర్ లోని ఆయన నివాసంలో వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మేయర్ పాల్గొని మాట్లాడుతూ విశాఖ నగరాభివృద్ధిలో కార్పొరేటర్ల పాత్ర చాలా కీలకమన్నారు. కూటమి పాలనలో విశాఖ నగరం మరింత ప్రగతి సాధించనుందని అన్నారు. నిరంతరం వార్డు అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న నరసింహ పాత్రుడు ప్రజా సేవలో మరింతగా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు,పల్లా శ్రీనివాస్,దల్లి గోవింద్,రాజాన రామారావు,తిప్పల వంశీరెడ్డి,ఉరుకూటి చందు,నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాస్, బొండా జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల వ్యాపార అభివృద్ధికి కరోమాండల్ సంస్థ ఆర్థిక చేయూత

**గాజువాక,మే 18,ప్రభాతవార్త**



జీవీఎంసీ 58వ వార్డులో స్థిర నివాసం వుంటూ వ్యాపారం చేసుకుంటా వ్యాపార అభివృద్ధికి సహకారం లేక అభివృద్ధి చెందలేని మహిళలుకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ సంస్థ ఆర్థిక చేయూత నందించింది. మహిళలు కు స్థిరమైన ఆర్థిక సాధికారత ను అందించేందుకు సుమారు 30 మంది మహిళలకు ఆదివారం వారి వ్యాపార అభివృద్ధి కి సుమారు ఇరవై వేల రూపాయలు విలువ గల వ్యాపారానికి ఉపయోగ పడే వస్తువులను అందచేశారు. మహిళలకు ఫ్రిడ్జ్ లు జ్యూట్ మెషిన్ లు,టైలరింగ్ మెషిన్స్, జిగజాగ్ మెషిన్స్, ఫ్లోర్ మిల్ ,వెట్ గ్రైండర్ ఇడ్లీ పాత్రలు మొబైల్ పాన్షాప్లు లు టీ వుడ్ షాప్, ఐరన్ బాక్స్ టేబుల్ వెజిటల్స్ వెయింగ్ మెషిన్, స్టవ్, ఫ్లాస్క్ తదితర సామాగ్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో కోరమాండల్ సంస్థ ప్రతినిధులు ఎం. జ్ఞానసుందరం, రెడ్డిపల్లి శ్రీనివాస్ రావు,జయగోపాల్ శేషపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## స్టూడెంట్స్ కమ్యూనిటీ సర్వీస్ పుస్తకాన్ని విడుదల చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి, మే 18, ప్రభాతవార్త**



నియోజవర్గం రాంబిల్లి మండలం వెంకటాపురం జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ స్టూడెంట్స్ కమ్యూనిటీ సర్వీస్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకం రాసిన జనసేన పార్టీ ఎలమంచిలి పట్టణ సెక్రెటరీ కెవిఎన్ రామకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. ఈ పుస్తకంలో ప్రధానంగా విద్యార్థులు ఎలా సర్వీస్ చేయవచ్చు పాఠశాల స్థాయి నుండి కాలేజీ స్థాయి వరకు ఎన్. సి. సి, ఎన్ ఎస్ ఎస్ ద్వారా కమ్యూనిటీ సర్వీసెస్ తెలుసుకోవచ్చని అన్నారు. ప్రధానంగా దేశంలో ఉన్న యువత ఎలా దేశానికి సేవ చేయడానికి ఉన్న అవకాశాలు ఈ కమ్యూనిటీ సర్వీసెస్లో ఎలా జాయిన్ అవ్వాలి , ప్రయోజనాల గురించి పూర్తిగా విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జనపరెడ్డి శ్రీను, బయలు పూడి రామదాసు, త్రివేణి, వి రమేష్ నాయుడు, కొట్టారు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## విస్తృత తనిఖీల్లో నకిలీ తూనిక యంత్రాలు స్వాధీనం

**అనకాపల్లి, మే 18, ప్రభాతవార్త**



అనకాపల్లిలో లీగల్ మెట్రోలజీ ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ సంయుక్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించి, 17 నకిలీ తూకపు యంత్రాలు స్వాధీనం చేసుకుని షాపులపై కేసులు నమోదు చేశారు. స్థానిక శారద నగర్, కొత్తూరు లో ఆదివారం లీగల్ మెట్రోలజీ శాఖ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు.ది నేషనల్ కన్జ్యూమర్ రైట్స్ కమిషన్ నేషనల్ చైర్మన్ డా. సాయి రమేష్, జిల్లా చైర్మన్ డా. హేమంత్ చరపాక ఫిర్యాదు మేరకు ఈ తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలను అనకాపల్లి అసిస్టెంట్ కంట్రోలర్ బి. రామచంద్రయ్య, గాజువాక ఇన్స్పెక్టర్ ఉమసుందరి సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా 17 నకిలీ తూకపు యంత్రాలను స్వాధీనం చేసుకొని సంబంధిత షాపులపై కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నకిలీ తూకపు యంత్రాలు వినియోగించిన వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి తూకపు యంత్రానికి లీగల్ మెట్రోలజీ శాఖ అధికార సీల్ ఉండటం తప్పనిసరి అని తెలిపారు.

## పీలా తీరు అవమానకరం: ఆవేదన వ్యక్తం చేస్తున్న సీనియర్లు

**అనకాపల్లి, మే 18, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ అనకాపల్లి నియోజకవర్గం ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ తీరు సరికాదని, సీనియర్లు ను అవమానించే విధంగా ఆయన తీరు ఉందంటూ పలువురు సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో వీరు మాట్లాడుతూ 42 సంవత్సరాలుగా పార్టీ కి అంకిత భావంతో పనిచేస్తున్న తమకు ఇపుడు అవమానాలు ఎదురౌతుండడం బాధగా ఉందన్నారు. పార్టీ లో ఇటీవల చేరిన వ్యక్తులకు రెండు మూడు పదవులు కట్టబెట్టి సీనియర్లు కు మొండిచేయి చూపుతున్నారని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సంస్థాగత ఎన్నికలు ఏకపక్షంగా జరుగుతున్నాయని, తన వర్గం వారికే పదవులు కట్టబెడుతూ సీనియర్లు కు కనీస సమాచారం కూడా ఉండడం లేదన్నారు. పీలా వ్యవహారం అధిష్టానం దృష్టికి తీసుకువెడతామని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు కుప్పిలి జగన్, బోడి వెంకట్రావు, యర్రా సత్యనారాయణ, శ్రీకాకుళం వెంకట్రావు, ఆనందరావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ గోందేశీ వెంకటరమణరెడ్డికి ఘన నివాళులు

**గాజువాక,మే 18,ప్రభాతవార్త**



పెదగంట్యాడ జంక్షన్ లో స్టీల్ వై ఎస్ ఆర్ టీ యూ సి ఆధ్వర్యంలో స్టీల్ వై ఎస్ ఆర్ టీ యూ సి అధ్యక్షులు సీనియర్ నాయకులు స్వర్గీయ గోందేశీ వెంకటరమణా రెడ్డి సంతాప సభలో అఖిలపక్ష కార్మిక నాయకులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రమణారెడ్డి కార్మిక హక్కులు కోసం అలుపెరుగనిపోరాటలు చేసారని,నిస్వార్ధ సేవకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో అఖిల పక్ష కార్మిక యూనియన్ నాయకులు సి హెచ్ నరసింగరావు, డి ఆదినారాయణ,మంత్రి రాజశేఖర్,మార్డుపూడి పరదేశి,ఎన్ రామారావు,పిట్టా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వం కార్డులు పంపిణీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**

నక్కపల్లి పట్టణంలోని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో పట్టణ అధ్యక్షులు అడ్దూరి లోవరాజు సారధ్యంలో పార్టీ సభ్యత్వం కార్డులను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సభ్యత్వం కార్డులు మాజీ సర్పంచ్ మీసాల ఉమామహేశ్వరరావు, సీనియర్ పార్టీ కార్యకర్త సుబ్బారావులు కలిసి కార్యకర్తలకు అందజేశారు.

## 17వ వార్డులో సామాజిక భవనాన్ని
# ప్రారంభోత్సవం చేసిన నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, మే 18 ప్రభాతవార్త**



విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం 3వ జోన్,17వ వార్డులో పెదవాల్తేరు దళయివారి వీధిలో ప్రజల వినియోగం, సౌకర్యం కొరకు జీవీఎంసీ సామాజిక భవనాన్ని నూతనంగా నిర్మించి నేడు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమైన దని, వార్డు ప్రజలందరూ ఈ సామాజిక భవనాన్ని అవస రాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగ పూడి రామకృష్ణ బాబు, విఎంఆర్‌డిఎ చైర్మన్ ప్రణవ గోపాల్, 17వ వార్డు కార్పొరేటర్ గేదెల లావణ్య తో కలిసి దళయివారి వీధిలో జీవీఎంసీ నూతనంగా నిర్మించిన సామా జిక భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నగర మేయర్ మాట్లాడుతూ మహా విశాఖ పట్నం నగర పాలక సంస్థ అన్ని వార్డులలో ప్రజల కొరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని, అలాగే ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయాల్లో భాగంగా ప్రజా అవసరాల నిమిత్తం 17వ వార్డు పెదవాల్తేరు దళయివారి వీధి లో 66 లక్షల రూపాయల జీవీఎంసీ నిధులతో నూతనంగా అన్ని సౌకర్యాలతో కూడిన సామాజిక భవనాన్ని ప్రజల కొరకు నిర్మించిందన్నారు. ఈ సామాజిక భవనంవార్డులో గల ప్రజలందరూ వార్డు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సామాజిక సమావేశాలకు, సమీక్షలకు వినియోగించుకోవాలని, ఇంటి మాదిరిగా సామాజిక భవ నాన్ని నిత్యం పరిశుభ్రతో పరిరక్షించుకోవాలని మేయర్ ప్రజ లకు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు మేయర్ గా పదవిని అధిరోహించినప్పటి నుండి జీవీఎంసీ పరిధిలో ప్రజల కొరకు చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమా లపై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నందుకు, అలాగే నేడు దళయివారి వీధిలో సామాజిక భవనం నూతనంగా నిర్మించి ప్రారంభించినందుకు మేయరుకు అభినందనలు తెలుపుతూ తూర్పు నియోజకవర్గంలో జీవీఎంసీ మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టుటకు సహాయ సహకారాలు అందించాలని మేయర్‌ను శాసనసభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో మూడవజోనల్ కమిషనర్ కె.శివ ప్రసాద్,కార్యనిర్వాహక ఇంజనీర్ గంగాధర్,ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ పద్మావతి, సహా య కార్యనిర్వాహక ఇంజనీర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## "తిరంగా" యాత్ర వైరి వర్గాల్లో వణుకు పుట్టిస్తుంది

**గోపాలపట్నం, మే 18, ప్రభాతవార్త**



భారతదేశ వ్యాప్తంగా చేపడుతున్న "తిరంగా" యాత్ర శత్రు దేశాల వెన్నులో కచ్చితంగా వణుకు పుట్టిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పి. గణబాబు అన్నారు. దేశ ప్రధాని మోడీ పిలుపుమేరకు ఆదివారం సాయంత్రం స్థానిక గోపాలపట్నం నుంచి ఎన్ఏడి కొత్త రోడ్డు వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ సైనిక అధికారులను, సైనికులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తి చేసి భారతదేశాన్ని విజయ పదంలో నడిపిన ప్రతి ఒక్క సైనికుడికి భారతీయ పౌరులంతా రుణపడి ఉంటారని తెలిపారు. పాకిస్తాన్ దేశం ఉగ్రవాదులను పెంచి పోషిస్తుంటే, భారతదేశం ప్రశాంత వాతావరణాన్ని, మతసామరస్యాన్ని పెంపొందించేలా కృషి చేస్తుండడం ప్రపంచ దేశాలు గుర్తించాయన్నారు. ముందుగా ఆపరేషన్ సింధూర్లో ప్రాణాలు కోల్పోయిన వీర సైనికులకు శ్రద్ధాంజలి ఘటించారు. తిరంగా యాత్రలో పెద్ద ఎత్తున ప్రజా సంఘాలు, వివిధ విభాగాల అధికారులు, కూటమి పార్టీ శ్రేణులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మినీ మహానాడుపై శ్రేణులకు దిశానిర్దేశం చేసిన "విప్" గణబాబు

**గోపాలపట్నం, మే 18, ప్రభాతవార్త;**

స్థానిక తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆదివారం మధ్యాహ్నం



విశాఖ వెస్ట్ మినీ మహానాడు ను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ పి. గణబాబు తెలుగుదేశం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తూ గత శాసనసభ ఎన్నికల్లో కూటమి పార్టీలు భారీ మెజారిటీతో గెలుపొందేలా కృషిచేసిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 27, 28, 29 తేదీలలో కడప జిల్లాలో జరుగనున్న రాష్ట్ర మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ముందుగా ఇటీవల కాలంలో మరణించిన తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో మోర్యసింహ, కార్పొరేటర్లు డివి రమేష్, గల్లా చిన్న, ఎస్. రాజశేఖర్, బి. రమణ పలువురు జిల్లా, వార్డు స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా బలోపేతానికి ప్రతీ కార్యకర్త సైనికుడులా పనిచేయాలి

**- శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స**

**గాజువాక, మే 18, ప్రభాతవార్త**



వైకాపా బలోపేతానికి ప్రతీ కార్యకర్త సైనికుడులా పని చేయాలని ఏపీ శాసనమండలి ప్రతిపక్షనేత,మాజీ మంత్రి బొత్స సత్యన్నారాయణ కార్య కర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం జీవీఎంసీ 87వ వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, గాజువాక తొలి శాసనసభ్యులు చింతలపూడి వెంకటరామయ్య ఆధ్వర్యంలో వైస్సార్సీపీ శాసనమండలి ప్రతిపక్ష నాయ కుడు బొత్స సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి మెమొంటో అందజేశారు.ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని అలాగే త్వరలోనే జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా కమిటీల నియామకం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సీనియర్ నాయకులు ప్రగడ వేణుబాబు, ఇల్లపు రాము, దుగ్గపు దానప్పలు తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి పదో తరగతి
## సప్లమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**నక్కపల్లి, ప్రభాతవార్త**

పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు సోమవారం నుంచి మొదలవుతున్నాయని అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంఈఓ నరేష్ తెలిపారు. ఆదివారం సప్లమెంటరీ పరీక్షలు జరుగుతున్న అంబేద్కర్ గురుకుల పాఠశాల నక్కపల్లి బాలికోన్నత పాఠశాల సెంటర్లను అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాల వరకు పరీక్షలు జరుగుతాయని, పరీక్ష కేంద్రానికి అరగంట ముందే చేరుకోవాలని సూచించారు. 220 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని, పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని సిఐ కె. కుమార్ స్వామి తెలిపారు పరీక్షలు సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు.

# ఏకపక్షంగా సంస్థాగత ఎన్నికలా..?

**- పీలాపై మరోసారి ఫిర్యాదుకు సమాయత్తం అవుతున్న పార్టీ శ్రేణులు**

**అనకాపల్లి, మే 18, ప్రభాతవార్త**

దేశంలో క్రమశిక్షణ గల పార్టీగా ముద్రపడిన తెలుగు దేశం పార్టీ పరిస్థితి అనకాపల్లిలో మాత్రం గందరగోళం గా కనిపిస్తుంది. పార్టీ పరంగా జరిగే ప్రతి ఎన్నికకు తెలుగు దేశం పార్టీలో విధి విధా నాలు ఉంటాయి. గత 40 ఏళ్లుగా పార్టీ నిర్ణయించిన విధంగానే సంస్థాగత ఎన్నికలు జరుగుతున్నాయి. పార్టీ లో సీనియర్ నాయకులు, సీనియర్ కార్యకర్తల సూచనలు పరిగణలోకి తీసుకొని ఎన్నికలు నిర్వహించేవారు. ఇదంతా గతం. ప్రస్తుతంలోకి వస్తే సంస్థాగత ఎన్నికలు అనకాపల్లి నియోజకవర్గంలో ఏకపక్షంగా జరుగుతున్నాయనే విమర్శలు పార్టీ శ్రేణులు నుంచి వినిపిస్తు న్నాయి. నియోజకవర్గ ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, సీనియర్లు కు కనీస గౌరవం ఇవ్వడంలేదని బాహాటంగానే విమర్శిస్తున్నారు. గతంలో అనకాపల్లి పురపాలక సంఘం గా ఉన్నపుడు 32 వార్డులు ఉండేవి. జీవీఎంసీ లో విలీనం అయ్యాక ఐదు వార్డులుగా రూపాంతరం చెందింది. ఒకొక్క వార్డులో సుమారు 8 వార్డులు ఉన్నాయి. ప్రస్తుతం సంస్థా గత ఎన్నికలు జరుగుతున్నాయి. జీవీఎంసీ వార్డు సమావేశం జరిగితే సుమారు రెండు వందల పార్టీ శ్రేణుల సమీక్షంలో జరపాలి. ఎందుకు పార్టీ శ్రేణులు దూరం గా ఉంటున్నారు ? దౌర్భాగ్యం ఏమటంటే 40 ఏళ్లుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలకు ఆహ్వానం లేకపోవడం నిజంగా బాధాకరం. కార్యకర్తల విషయం పక్కన పెడితే జిల్లాకు పెద్ద దిక్కుగా ఉన్న మాజీమంత్రి దాడి వీరభద్రరావు, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్ ను సంప్రదించకుండా సంస్థాగత ఎన్నికలు ఏకపక్షంగా జరుపుతున్నట్లు తెలుస్తోంది. సంస్థాగత ఎన్నికలకు విధిగా హాజరు కావాల్సిన నియోజకవర్గ ఇన్చార్జి గంటా నూకరాజు ఎక్కడ ? సంస్థాగత ఎన్ని కలకు హాజరు కాకుండా బిజీగా ఉన్న ఆయనను అధిష్టానం ఎం దుకు నియమించినట్లు? ఇప్పటికే అధిష్టానంకు అందిన పలు ఫిర్యాదులు పై తీసుకున్న చర్యలు ఏమిటి ? వైసీపీ నాయకులకు వత్తాసు పలుకుతూ వారితో కుమ్మక్కు అయిన కూటమి నాయకులపై చర్యలు ఏవీ ? అనకాపల్లి నియోజక వర్గంలో పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయిందన్న విషయం బాహాటమే. పీలా గోవింద రాకముందు పార్టీ లో వర్గపోరు కానీ, గ్రూపులు కానీ ఉండేవి కావన్న విషయం పార్టీ శ్రేణులకు తెలిసిన విషయమే. పీలా రాకతో తనకంటూ ఒక అనుచర వర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం, వారిని అందలం ఎక్కించడం, సీనియర్లు ను అవమానించడం వంటి కార్యక్రమాలు వరుసగా జరుగుతున్నాయి. 40 ఏళ్లగా పార్టీ కి పనిచేస్తున్న కార్యకర్తలకు గుర్తింపు లేకపోగా వేరే పార్టీ నుంచి వచ్చిన వారికి వార్డు ఇన్చార్జి, క్లస్టర్ ఇన్చార్జి, ఇతర నామినేటెడ్ పదవులు కట్టబెట్టె ప్రయత్నాలు చూసి సీనియర్ కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి బాగోలేదని, నియోజకవర్గ ఇన్చార్జి పీలా నియంతలా వ్యవహరిస్తున్నారంటూ ఇప్పటికే నారా లోకేష్, పల్లా శ్రీనివాస్ కు పార్టీ శ్రేణులు ఫిర్యాదులు చేసారు. అయినప్పటికీ పీలా ఏకపక్షంగా సంస్థాగత ఎన్నికలు నిర్వహిస్తుండడంతో పార్టీ శ్రేణులు మరోసారి అధిష్టానంకు ఫిర్యాదు చేసేందుకు సమాయత్తం అవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## రెండు రోజులపాటు ట్యాంకుల ద్వారా మంచినీటి సరఫరా చేస్తాం

**- ఏఈపీ కేదార్నాథ్**

**అగనంపూడి, ప్రభాతవార్త**

జీవీఎంసీ జోన్ జు,గాజువాక పరిధిలో ఉన్న 79, 85వ వార్డుల ప్రాంతాలు అయినటువంటి గల్లవానిపాలెం, శనివాడ, పాత అగనంపూడి, బి.సి. కాలనీ, ఉప్పర కాలనీ, అట్టవానిపాలెం, లేమర్తి ఈదులపాక భోనంగి ఎదురువానిపాలెం ఏడు మెట్ల మర్రిపాలెం మంత్రిపాలెం గంజిపేట గంగిరెడ్ల కాలనీ, శ్రీరామ నగర్ గొల్లపేట, వినాయక నగర్, హౌసింగ్ కాలనీ ప్రాంతాలకు వెళ్లినటువంటి మెయిన్ పైపులైను అగనంపూడి పినమడక వద్ద మరమ్మతుకు గురి కావడం వలన 19,20 తేదీలలో నీటి సరఫరాకు అంత రాయం కలగనుంది. ప్రత్యమ్నాంగా మంచినీటి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయుటం జరుగ ుతుంది. కావున ప్రజలందరూ సహకరించవల సిందిగా కోరుచున్నాము. సహాయ ఇంజనీర్ కేదార్నాథ్ తెలిపారు.

## మాధవధార సబ్‌స్టేషన్ పరిధిలో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం

**మాధవధార, మే 18, ప్రభాతవార్త**



మాధవధార ఇండోర్ సబ్ స్టేషన్ వద్ద కొత్త 5 మెగా వాట్స్ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. దీనిని విశాఖ ఎలక్ట్రికల్ సూపరింటెం డెంట్ ఇంజినీర్ శ్యామ్ బాబు చేతులు మీదుగా ప్రారంభించారు.ఎన్ ఎస్ టి ఎల్ విభాగం యొక్క నగర ప్రాంతాలలో తక్కువ వోల్టేజ్ సమస్యను నివారించడానికి మరియు విద్యుత్ అంతరాయాన్ని తగ్గించడానికి ఈ ట్రాన్స్ఫర్మర్ ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో మాధవధార, తేన్నేటి నగర్, సీతన్న గార్డెన్స్, కళింగనగర్ ప్రాంతా లలో వోల్టేజ్ సమస్య పరిష్కారం అవుతుంద న్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె నాయుడు, సిబ్బంది ఉన్నారు.

## సీ.బీ.ఎస్.సీ ఫలితాల్లో సత్తా చాటిన హరిణి

**చోడవరం, మే 18, ప్రభాతవార్త**



ఇటీవల విడుదలైన సీ.బీ. ఎస్.సి పదవ తరగతి ఫలి తాల్లో చోడవరంకు చెందిన ద్వారపురెడ్డి హరిణి 94 తో సత్తాచాటింది. ఈ సంద ర్భంగా ఆదివారం హరిణి మాట్లాడుతూ కొమ్మాది నవో దయ స్కూల్‌లో టీచర్ల బోధనతో పాటు ప్రిన్సిపల్‌ప్రోత్సాహంతో ఈమార్కులు సాధించ గలిగానని చెబుతూపాఠశాల యజమానికి ధన్య వాదాలు తెలిపింది.కాగా భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించి చోడవరం పట్టణంకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ పలు వురు పట్టణ వాసులు హరిణికి అభినందనలు తెలిపారు.


## వార్త CLASSIFIEDS వార్త

**CHANGE OF NAME**

★ I, PABBINEEDI SALOMI SUVARNA W/O KASIREDDY KOTESWARA RAO, previously called PABBINEDDI SALOMI SUVARNA R/O 31-29-75, SIVALAYAM VEEDHI, KURMANNA-PALEM, VIZAG now changed my name from PABBINEDDI SALOMI SUVARNA to PABBINEEDI SALOMI SUVARNA. Henceforth I will be called as PABBINEEDI SALOMI SUVARNA for all purposes.
(Ro.6427)

★ I, KASIREDDY SURIBABU S/O KASIREDDY THALUPULU, previously called KONDAKAPU SURIBABU R/O 31-29-75, SIVALAYAM VEEDHI, KURMANNAPALEM, VIZAG now changed my name from KONDAKAPU SURIBABU to KASIREDDY SURIBABU. Henceforth I will be called as KASIREDDY SURIBABU for all purposes.
(Ro.No.6445)

★ I, KASIREDDY ESWARAMMA W/O KASIREDDY SURIBABU, previously called KONDAKAPU ESWARAMMA R/O 31-29-75, SIVALAYAM VEEDHI, KURMAN-NAPALEM, VIZAG now changed my name from KONDAKAPU ESWARAMMA to KASIREDDY ESWARAMMA. Henceforth I will be called as KASIREDDY ESWARAMMA for all purposes.
(Ro.No.6446)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## ఘనంగా శ్రీమరల పోలమ్మ సంబర మహోత్సవం



కవిటి, మే 18 ప్రభాతవార్త: మండలం జగతి గ్రామంలో శ్రీమరల పోలమ్మ తల్లికి నిర్వహించిన సంబరం శ్రద్ధాభివందనలతో జరిగింది. అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని విశ్రాంత డిఎస్పి ఎస్.వి.వి.ప్రసాద్‌రావు, ఆయన సతీమణి ఉదయశ్రీ కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## మోటార్ బోర్‌వెల్‌కు శంకుస్థాపన



కవిటి, మే 18 ప్రభాతవార్త లండారిపుట్టుగ పంచాయతీ పొందూరుపుట్టుగ గ్రామంలో కవిటి మండల పరిషత్ 15 ఫైనాన్స్ నుండి సుమారు లక్షా అరవై వేల రూపాయల నిధులతో మోటార్ బోర్‌వెల్ వేయుటకు ఆదివారం శంకుస్థాపన చేశారు.

## పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక



సంతబొమ్మాళి, మే 18 ప్రభాతవార్త: మండల కేంద్రం సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన (2004-2005) బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ ఆత్మీయ కలయిక కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత కలుసుకున్న వీరంతా ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఆత్మీయంగా పలకరించుకొని సందడి చేశారు. పాఠశాల ప్రస్తుతం ప్రధానోపాధ్యాయులు బరాటం కామరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ జలుమూరు చిన్నవాడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ ఆత్మీయ కలయిక సందర్భంగా అప్పట్లో తమకు చదువులు చెప్పిన గురువులు కాళ్లకు నమస్కరించి పూలమాలలు దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ అపూర్వ కలయికకు పూర్వపు విద్యార్థులు ముందుగానే ప్రణాళిక రూపొందించుకొని సుదూర ప్రాంతాలలో స్థిరపడిన విద్యార్థులు కూడా హాజరయ్యారు. ఆటపాటలు, విందు భోజనాలతో పాఠశాల ఆవరణ ఆహ్లాదకరంగా మారింది. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామనికి చెందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## టిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే 'కూన'



ఆమదలవలస, మే 18 (ప్రభాతవార్త) క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆదివారం తోగారం గ్రామంలో టి.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు వేసవి సెలవుల్లో ఇటువంటి పోటీలను నిర్వహించడంపై నిర్వాహకులను అభినందించారు. యువతకు క్రీడలపై ఆసక్తి పెరగాలన్నారు. బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టి స్వాతంత్ర సమరయోధులుగా గుర్తింపు పొందారన్నారు. క్రికెట్ పోటీల్లో గెలుపు ఓటములు సమానంగా భావించాలని సూచించారు. యువత క్రీడలపై దృష్టి సారించి భవిష్యత్తులో ఉద్యోగాలు సాధించేందుకు అవకాశాలు కలుగుతుందన్నారు. గ్రామీణ స్థాయిలో అనుభవమైన క్రీడాకారులు ఉన్నారని అటువంటి క్రీడాకారులను గుర్తించేందుకు ఇటువంటి పోటీలు నిర్వహించడం వారి క్రీడాస్ఫూర్తిని వెలికి తీసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. అనంతరం క్రీడాకారులు పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మండల ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్ మూర్తి, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, సనపల డిల్లేశ్వరరావు, జనసేన మండల నాయకులు వీరగొట్టపు బాలమురళి, తమ్మినేని అమర్నాథ్, తమ్మినేని నాని, చేపాన సత్య రాజు, పొట్నూరు కొండయ్య, కోరుకొండ రమణమూర్తి, హనుమంతు బాలకృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కవిటి, మే 18 ప్రభాతవార్త



బొరివంక జెడ్పీహెచ్ పాఠశాలలో 2005-సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనాటి మధుర స్మృతులను నెమరువేసుకుని కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టారు. ఈ మేరకు హెచ్ఎం సనపల రామకృష్ణ మాట్లాడుతూ 20 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులందరు కూడా మళ్లీ కలుసుకోవడం ఆనందకరమని అలాగే ఉపాధ్యాయులను మర్చిపోకుండా ప్రతి ఒక్కరికి ఆహ్వానించడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు. అలాగే ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు మాట్లాడుతూ తమ అనుభవా లను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బల్లెడ శంకరరావు, జయరాం, పుష్పలత, మాణిక్యం తదితర ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు తమ ఆశీర్వచనాలు అందించారు. అనంతరం విద్యార్థులు తమ గురువులను సన్మానించారు.

## ఆపరేషన్ సింధూర్ విజయం ప్రతి భారతీయుడికి గర్వకారణం

### -ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ 'కూనఖి'

ఆముదాలవలస, మే 18 (ప్రభాతవార్త)



ఉగ్రవాదులపై కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం ప్రపంచ దేశాలకు భారత సత్తా తెలియటం ప్రతి భారతీయుడికి గర్వకారణమని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆదివారం సాయంత్రం వన్‌వే జంక్షన్ నుంచి కృష్ణాపురం జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లా డుతూ ప్రజల్లో దేశభక్తిని పెంపొందించుటకు చేపట్టిన ఈ యాత్రకు అద్భుతమైన స్పందన లభిస్తుందన్నారు. దేశ భద్రతకు త్రివిధ దళాలు కాపాడాయని ఈ విజయం సాధించడానికి అందించిన సైనికులకు రుణపడి ఉన్నామన్నారు. ప్రపంచ దేశాల్లో భారతదేశం కీర్తి మరింతగా విస్తరించిందని కూటమి ప్రభుత్వం ప్రజల ఆదరాభిమానాలను పొందుతుందని అన్నారు. ఈ దేశం కోసం త్యాగం చేసిన ఘనత అమరులైన సైనిక సోదరుల సేవలను, అమరులైన సైనిక సోదరుల త్యాగాలను స్మరించుకొని దక్కుతుందన్నారు. పాకిస్తాన్ దుశ్చర్యలను సమర్థవంతంగా తిప్పి కొట్టి భారత సైనికుల పోరాట పటిమను ప్రపంచానికి చాటిన త్రివిధ దళాల సైనిక సోదరులకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు ఎమ్మెల్యే రవికుమార్ తెలియజేశారు. అనంతరం పహల్గాంలో భారతీయులపై జరిపిన ఉగ్రదాడికి బదులుగా పాకిస్తాన్‌లో జరిపిన ఆపరేషన్ సింధూర్‌లో అమరులైన వీరులకి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శివాల సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, అనెపు రామకృష్ణ, తమ్మినేని విద్యాసాగర్, మొదలవలస రమేష్, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, కూన మంగమ్మ, పాతిన రమణ, పొట్నూరు కొండయ్య, తమ్మినేని శ్రీనివాసరావు, సనపల మురళి, రాడ విజయ్ కుమార్, కనితి విజయలక్ష్మిభాయ్, సిమ్మ మాధవి, బిజెపి నాయకులు పేడాద సూరపునాయుడు, మాజీ సైనిక ఉద్యోగులు, నియోజకవర్గం కార్యకర్తలు, వీర జవాన్ అభిమానులు, జవాన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తిరంగా యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

నరసన్నపేట, మే 18 ప్రభాతవార్త:



నరసన్నపేట పట్టణంలో ఆదివారం భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ మద్దతుగా స్థానిక జూనియర్ కాలేజ్ మైదానం నుండి పాతబస్ జంక్షన్ మీదుగా అంబేద్కర్ జంక్షన్ వరకు త్రివర్ణ జెండాలు పట్టుకొని భారీ తిరంగా యాత్ర చేపట్టారు. అనంతరం అంబేద్కర్ జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించి ఎమ్మెల్యే మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ భారత దళాల సేవలను పట్టుదలతో వద్ద చేపట్టిన ఆపరేషన్ సింధూర్ గర్వించదగ్గ ప్రస్థానంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి బలగ ప్రవీణ్ కుమార్, మాజీ సైనికులు, కూటమి నాయకులు, యువత, విద్యార్థులు,పౌరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డయాలసిస్ కేంద్రంలో వసతులు మెరుగుపర్చాలి



ఇచ్ఛాపురం, మే 18 ప్రభాతవార్త: ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌లో వసతులు మెరుగుపర్చాలని సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆయన డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో అనుమతులు పొందినప్పటికీ ఎట్టకేలకు 5 డయాలసిస్ యూనిట్‌లతో ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. నిత్యం కరెంట్ సరఫరా ఉండాలని అత్యవసర సమయంలో విద్యుత్ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని నెప్రోప్లస్ సంస్థ ద్వారా సేవలందించాలని, ఢిల్లీకి చెందిన నూతన సంస్థ సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. 2008లో అప్పటి మంత్రి ధర్మాన ప్రసాదరావు సిమాంక్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారని అదే భవనంలో డయాలసిస్ కేంద్రం కోసం గతంలో మిషన్లు మంజూరయ్యాయని చెప్పారు. నాణ్యమైన నీరు వాటర్‌ప్లాంట్ నుంచి పరీక్ష కొరకు ఢిల్లీ ల్యాబ్‌కు పంపి పరీక్షించేందుకు మూడు రోజుల సమయం పడుతుందని నాణ్యత లోపిస్తే రోగులు ఇబ్బందులు పడతారని చెప్పారు. ఈ పర్యటనలో కౌన్సిలర్ ప్రతినిధి పిలక విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా తిరంగా ర్యాలీ



ఇచ్ఛాపురం, మే 18 ప్రభాతవార్త: పాకిస్తాన్ ఉగ్రమూకలపై నిర్వహించిన దాడుల్లో భాగంగా దేశ సైనికులు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం పట్ల తిరంగా ర్యాలీ నిర్వహించారు. భారీ జాతీయ జెండాను బస్టాండ్‌లో ర్యాలీ చేపట్టారు. ఎర్రన్నాయుడు విగ్రహం నుంచి దాసన్నపేట, రథంవీధి, బస్టాండ్ మీదుగా ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి, జనసేన నాయకులు దాసరి రాజు, సాలిన ఢిల్లీ, పెదిని బాబ్జీ, లోహిదాసు, తిప్పన రమణారెడ్డి, నందికి జాని కాళ్ల దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చింతామణి అమ్మవారి శుభరాట వేడుకలు



కంచిలి, మే 18 ప్రభాతవార్త కంచిలి మండలం అర్జునాపురం గ్రామంలో ఆదివారం శ్రీచింతామణి అమ్మవారు సంబరం సందర్భంగా శుభరాట వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## 28 ఏళ్ల తర్వాత కలుసుకొని.... ఆనందం పంచుకుని...

### జరజాపుపేటలో ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



నెల్లిమర్ల, మే 18, ప్రభాతవార్త వారంతా 28 ఏళ్ల క్రితం జరజాపుపేట ఉన్నత పాఠశాలలో పదో తరగతి కలిసి చదువుకున్నారు. తర్వాత ఉన్నత చదువుల కోసం విడిపోయి ఆ తర్వాత ఉద్యోగాల వల్ల వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డారు. మళ్లీ వారంతా ఆదివారం నగర పంచాయితీ పరిదిలోని జరజాపుపేట లోని ఓ ఫంక్షన్హాలులో ఒకే చోట కలిసి ఆనందభరితులయ్యారు. వారంతా గతంలో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు జరజాపుపేట ప్రాదమిక పాఠశాలలోనూ, ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు అదే గ్రామంలోని ఉన్నత పాఠశాలలోనూ చదివి పదో తరగతి పూర్తి చేశారు.పాఠశాల విద్య పూర్తి చేసుకున్న తర్వాత గతంలో 2014లో ఒకే వేదిక పై కలిసి తమ ఉపాధ్యాయులను సత్కరించారు. ఇప్పుడు మళ్లీ ఆదివారం కలుసుకున్నారు. పాత గుర్తులు నెమరు వేసుకున్నారు. ఒకరి యోగక్షేమాలు వేరొకరు అడిగి తెలుసుకున్నారు. 1906-97 బ్యాచ్లో పదో తరగతి చదువుకున్న వారిలో వివిధ కారణాల రీత్యా ఏడుగురు మరణించడంతో వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ మౌనం పాటించారు. వారి కోసం నివాళులు అర్పించారు. ఈ బ్యాచ్ విద్యార్థుల్లో సుమారు 27 మంది ప్రభుత ఉద్యోగాలు సాదించి స్థి రపడ్డారు. మరి కొందరు సాఫ్ట్ వేర్ రంగంలోనూ స్థిరపడ్డారు. వారంతా ఒకే చోట కలుసుకోవడంతో ఉత్సాహం ఉప్పొంగింది. ఆనందంతో కేరింతలు కొట్టారు. నృత్యం చేశారు. తమ పాఠశాల విద్యా కాలాన్ని, ఉపాధ్యాయుల ఆదేశాలను గుర్తు చేసు కున్నారు. తమ బ్యాచ్లో ఉన్న పేద విద్యార్థులకు కష్ట సమయంలో సాయం చేసేందుకు ముందుకు రావాలని తీర్మానించుకున్నారు. ఈ అపూర్వ కలయిక కార్యక్రమ నిర్వహణలో ఆ బ్యాచ్ విద్యార్థులు టిడిపి ప్రొఫెషనల్ వింగ్ జిల్లా అధ్యక్షుడు కాళ్ల రాజశేఖర్, పంచాయితీ కార్యదర్శి బుగత లక్ష్మణరావు, రైల్వే ఉద్యోగి కాళ్ళ నారాయణరావు, వ్యాపారవేత్త అవనాపు మురళీకృష్ణ, స్టేట్ బ్యాంకు ఉద్యోగి తాలాడ లెనిన్ తదితరులు ప్రధాన భూమిక పోషించారు.

## జరజాపుపేట ఒకటో వార్డు సమస్యలను పరిష్కరించాలి

### ఎంఎల్ఏ నాగమాధవికి జనసేన నాయకుడు మురళీ వినతి



నెల్లిమర్ల, మే 18,ప్రభాతవార్త నగర పంచాయితీ పరిదిలోని జరజాపుపేట ఒకటో వార్డులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆ వార్డు జనసేన నాయకుడు మాత మురళీమోహన్ కోరారు. ఈ మేరకు నెల్లిమర్ల ఎంఎల్ .లోకం నాగమాదవిని కలుసుకుని వినతి పత్రం అందజేశారు. అలాగే వార్డులో కుళాయిలను ఏర్పాటుచేసి తాగు నీటి సమస్యను పరిష్కరంచేందుకు తగు ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. శిదిలావస్థలో ఉన్న గ్రంథాలయ భవనానికి మరమ్మతులు చేయించేందుకు తద్వారా యువకులు పోటీ పరీక్షలకు తర్ఫీదు తీసుకునేందుకు అవకాశం కల్పించాలని మురళీమోహన్ ఎంఎల్ఏ నాగ మాధవి దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు ఆమె సానుకూలంగా స్పందించినట్లు ఒకటో వారు జనసేన నాయకుడు మురళి మోహన్ తెలిపారు.

## మినీ మహానాడుకు స్థల పరిశీలన చేసిన ప్రభుత్వ విప్



కురుపాం, మే 18 ప్రభాతవార్త కురుపాం నియోజకవర్గంలో మినీ మహానాడు కు స్థాల పరిశీలన ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆదివారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఈనెల 20న కురుపాం నియోజకవర్గ మినీ మహానాడును గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు అందుకు సంబంధించి స్థల పరిశీలన చేసినట్లు ఆమె తెలిపారు .ఈ కార్యక్రమానికి నియోజవర్గ పరిధిలో గల అన్ని మండలాల కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు . ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్ రావు, ఏఎంసి చైర్పర్సన్ కద్రక కళావతి, నాయకులు కోలా రంజిత్ కుమార్, దాసరి రామారావు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలోనా రాష్ట్ర పరిధిలోనా..?

### ఉచిత బస్సు ప్రయాణంపై స్పష్టత రావాలస్సి ఉంది..

శృంగవరపుకోట, మే 18 ప్రభాతవార్త



ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటనపై మహిళల నుంచి హర్షం వ్యక్తమవుతుంది.ఆగస్టు15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంను ప్రారంభించనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు.అయితే ప్రకటన విషయంలో అంతా బాగానే ఉంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం జిల్లా పరిధిలోనా లేదా రాష్ట్ర పరిధిలోనా అనే విషయంపై ప్రభుత్వం నుంచి స్పష్టత రావాల్సి ఉంది.ఉచిత బస్సు ప్రయాణంపై తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో అమలవుతున్న విధానంపై రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమించి అధ్యాయనం చేపట్టింది.ఇందుకు సంబంధించి నివేదికలు తీసుకుంది.ఆగస్టులో ఉచిత బస్సు పథకం అమలు చేసిన తరువాత రాష్ట్ర ప్రభుత్వంపై ఏటా 3,182కోట్ల రూపాయల భారం పడనున్నట్లు తెలుస్తుంది.ఇంతకీ మహిళలకు కల్పించనున్న ఉచిత బస్సు ప్రయాణం పథకం జిల్లా పరిధిలోనా రాష్ట్ర పరిధిలోనా అనే విషయం ప్రస్తుతం చర్చాంశనీయంగా మారింది.అయితే ఉచిత బస్సు ప్రయాణంపై గతంలో ఒక సందర్భంలో గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఉచిత బస్సు ప్రయాణం కేవలం జిల్లాలకే పరిమితం చేయనున్నట్లు ప్రకటించినట్లు సమాచారం.మరి ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న ఉచిత బస్సు ప్రయాణం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఏనిర్ణయం తీసుకుంటారో మహిళలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు తెలుస్తుంది.

# శ్రీకాకుళం వార్త



## క్రికెట్ విజేత కొక్కిలిపుట్టుగ



కంచిలి, మే 18 ప్రభాతవార్త: కంచిలి మండలం కొక్కిలిపుట్టుగ గ్రామంలో జరిగిన జామి ఎల్లమ్మ క్రికెట్ టోర్నమెంట్లో కొక్కిలిపుట్టుగ విజేతగా నిలిచింది. ఆదివారం జరిగిన క్రికెట్ పోటీల్లో కొక్కిలిపుట్టుగ జట్టు విజేతగా నిలవగా, రన్నర్‌గా కంచిలి టీం గెలిచింది. ఈ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా వినీత్, మాన్ ఆఫ్ ది సిరీస్‌గా నవీన్‌లు ఎంపికయ్యారు. విజేతలకు కంచిలి మండలం టిడిపి అధ్యక్షులు మాదిన రామారావు, కొక్కిలి పుట్టుగ సర్పంచ్ ప్రతినిధి గంగాధర్ సాహు, శ్రీరామ్ బిసాయి, రూపచంద్ర మజ్జి తదితరులు బహుమతులు అందజేశారు.

## గణేష్‌పై దాడి కేసు నమోదు

సంతకవిటి, మే 18 ప్రభాతవార్త

మండలంలోని పొనుగుటివలస గ్రామంలో బొండాడ నారాయణపై తమ్ముడు కొడుకు బొండాడ గణేష్ శనివారం రాత్రి వెదురు కర్రతో దాడి చేయడంతో గణేష్‌పై కేసు నమోదు చేశామని ఎస్సై ఆర్.గోపాలరావు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బొండా నారాయణ, బొండాడ గణేష్ కుటుంబాలకు పాత తగాదాల నేపథ్యంలో శనివారం రాత్రి తాగిన మైకంలో గణేష్ నారాయణపై దాడి చేయడంతో నారాయణ చేతికి గాయమైంది. దీంతో నారాయణ ఆదివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు గణేష్‌పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నారాయణ ప్రస్తుతం శ్రీకాకుళంలోని ఓ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

## శ్రీ శ్యామలాంబ పండగ శోభ మొదలైంది : ఈఓ రమేష్



సాలూరు, మే 18, ప్రభాతవార్త గత ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న శ్రీ శ్యామలంబ అమ్మవారి పండగ ఉత్సవాలు మొదలయ్యావని ఆది వారం నుండి అమ్మవారి దర్శనానికి వచ్చే ప్రజలతో సందడి మొదలైందని ఎండోమెంట్ ఈవో రమేష్ స్థానిక విలేకరులు తెలిపారు. ఆయన మాట్లాడుతు ఈ మూడు రోజులు అమ్మవారి దర్శనానికి వచ్చే ప్రజలకు ఎటువం టి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. ఆదివారం ఉయ్యాల కంబాల, సోమవారం తొలేళ్లు అలాగే మంగళవారం సినిమాను తిరువీధి ఉత్సవం నిర్వ హించేందుకు సర్వం సిద్ధం చేశామన్నారు. అంతేకాకుండా 15 ఏళ్ల తర్వాత జరుగుతున్న ఈ ఉత్సవానికి రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వచ్చే అవకాశం ఉందన్నారు.అమ్మవారి పండగను కనులారా చూసేందుకు సుమారు 10 లక్షల మంది ప్రజలు వచ్చే అవకాశం ఉందన్నారు. అలాగే పండగ చూసేందుకు వచ్చే ప్రజలకు ప్రముఖ సినీ,టీవీ నటుల సంస్కృతి ప్రదర్శనలు ఆకట్టుకుంటాయని ఈ సందర్భంగా ఈవో రమేష్ తెలిపారు.

## వీరభద్రుడి ప్రభను దర్శించుకున్న మాజీ డిప్యూటీ సీఎం



సాలూరు, మే 18, ప్రభాతవార్త సాలూరు గ్రామదేవత శ్రీ శ్యామలంబ అమ్మవారి పండగ సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న మెంటాడవీధి వీరభద్రుడి ప్రభను మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ఆదివారం ఉదయం దర్శించుకున్నారు. సుమారు 75 అడుగుల ఎత్తు కలిగిన వీరభద్రుడి ప్రభను ఆ వీధి పెద్దలు కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. సాయంత్రం ఈ ప్రభను మెంటాడవీధిలో నిలబెట్టమన్నారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం మాట్లాడుతు 15 ఏళ్లుగా ఎదురుచూస్తున్న శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలన్నా రు.అలాగే ఉయ్యాల కంబాల ఇంకా తోలేళ్లు అలాగే ప్రధాన ఘట్టమైన సిరిమాను ఉత్సవంలో ప్రజలు పాల్గొని అమ్మవారి పండుగను విజయవంతం చేయాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పలనాయుడు,గిరిరఘు తదితరులు పాల్గొన్నారు.

## అడుగుకో మడుగు...మడుగు కో గొయ్యి...

### ఆ రహదారిపై ప్రయాణం నరకం



గరివిడి మే,18 ప్రభాతవార్త గరివిడి నడిబొడ్డు, గర్భాము వెళ్లే రహదారి అధ్వాన్నానికి అద్దం పడుతోంది. ఈ రహదారి అడుగు కో మడుగు, మడుగు కో గొయ్యి సాక్షాత్కరిస్తోంది. నిత్యం ప్రయాణీకులు పడిలేస్తూ తమ రాక పోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొంది. ఏళ్ల తరబడి ఇక్కడ రహదారి అధ్వాన్నంగా ఉన్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ప్రయాణం ఒక సాహసం గా నిలుస్తోంది.ప్రయాణీకులు నరకం అనుభవిస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు ఇక్కడ రహదారి మరమ్మతులకి తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు, ప్రయాణీకులు, వాహన చోదకులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్ పంపిణీ చేసిన ఎమ్ఎల్ఏ బేబీ నాయన

రామభద్రపురం, మే18, ప్రభతావార్త



స్థానిక మండల పరిధిలోని జన్నివలస గ్రామానికి చెందిన గెద్ద శరత్ గణేష్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 95వేల రూపాయల చెక్‌ను బొబ్బిలి శాసనసభ్యుడు ఆర్ వి యస్ యస్ కే రంగారావు బేబినాయన అందచేసారు. ఈ మేరకు శనివారం సాయంత్రం బొబ్బిలి కోట శాసనసభ్యుని కేంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైన లబ్దిదారులకు చెక్‌లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి ఆర్ధిక పరిస్థితిని బట్టి యన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందిస్తునే శాషనసభ్యుల సిఫార్సు మేరకు అవుసరమైన ఆర్ధిక సహాయం అందిస్తున్నారని దీనిని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.ఆర్ధిక సహాయం అందుకున్న కుటుంబాలు ముఖ్యమంత్రికి, శాసన సభ్యుడు బేబీనాయనకు క్రుతజ్ఞతలు తెలిపారు. స్థానిక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కరణం విజయభాస్కర్, ఉపాధ్యక్షుడు,జన్నివలస మాజీ సర్పంచ్ పత్తిగుళ్ళ యోగినాయుడు,పత్తిగుళ్ల రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న యువకుడు అరెస్ట్



నెల్లిమర్ల, మే 18, ప్రభాతవార్త మండలంలోని మోయుధ నారాయణ పట్నం వంతెన సమీపంలో గంజాయి సేవిస్తున్న ఓ యువకుడిని పట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్ఐ బి గణేష్ తెలిపారు. తమకు వచ్చిన సమాచారం మేరకు నారాయణ పట్నం వంతెన సమీపంలో తనిఖీలు చేయగా నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట గ్రామానికి చెందిన యశ్వంత్ అనే యువకుడు గంజాయి సేవిస్తూ పట్టుబడ్డాడని, అతనిని అదుపులోనికి తీసుకొని అతని వద్ద ఉన్న 100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. గత ఆరేళ్ల కాలంగా నిందితుడు యశ్వంత్ ఒడిశాలోని రాయగడ నుంచి గంజాయిని కొనుగోలు చేసి తెచ్చుకొని ఈ ప్రాంతంలో సేవిస్తున్నట్లు అంగీకరించాడని ఎస్ఐ వివరించారు.ఆయనపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు.గంజాయి సేవించిన, అమ్మకాలు, కొనుగోలు చేసిన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్సై గణేష్ తో పాటు,హెడ్ కానిస్టేబుల్ దామోదర్ వీఆర్వో వెంకటలక్ష్మి సచివాలయ ఉమెన్ పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# అనర్హులకు పట్టాలు.. అర్హుల ఆందోళన



**రామభద్రపురం, మే15, ప్రభతావార్త**

స్థానిక మండల కేంద్రంలోని పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని గత ప్రభుత్వం జగనన్న కాలనీ పేరిట లే అవుట్ ని మంజూరీ చేయడం,అక్కడ పట్టాలివ్వడం తెలిసిందే.అయితే స్థానిక రెవిన్యూ శాఖ సిబ్బంది అప్పటి వైకాపా నాయకులు, కొందరు పత్రికా విలేఖరులతో కలిసి డబ్బులు వసూలు చేసి సుమారు 150మందికి పట్టాలు మంజూరు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ సభ్యులు, యమ్పీటీసి పాత్ర ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.అప్పటి శాషనసభ సభ్యుడు సూచనలతో కొందరికి ఇస్తే చాలా మంది అనర్హులకు ముఖ్యంగా అప్పటికే రెండేసి ఇంటి బిల్లులు అయినవారికి, కార్లు,బంగళాలో వంటి ఇల్లు ఉన్నవారికి ఇచ్చారని దీనివలన పేదలకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తున్నారు. ఒకే కుటుంబానికి చెందిన అనర్హులు సుమారు ఆరుగురికి పట్టాలు మంజూరు చేయడం, స్థానికులు కాని వారికి కూడా కొందరికి అక్కడ పట్టాలు మంజూరు చేసారని తెలుస్తోంది.మరింత విశేషమేమిటంటే స్థానిక జనసేన నాయకుడునని చెప్పుకునే మహంతి ధనంజయ అనే వ్యక్తికి సొంత ఇల్లు ఉండగా అప్పటికే ప్రభుత్వ పధకం పొంది యుండగా తన భార్య రమాకుమారి పేరిట,మరొక అనర్హురాలైన పూడి స్వర్ణ పేరిట రెండు పట్టాలను అందరికీ ఇచ్చిన దగ్గర కాకుండా జాతీయ రహదారి పక్కనే అత్యంత విలువైన స్థలాన్ని కేటాయించడం వెనుక మతలబు ఏమిటో రెవిన్యూ అధికారులకే తెలియాలని అనుకుంటున్నారు.అయితే ఇప్పుడు ఆయన ఆ రెండు పట్టాలను వర్షిణి ఐస్ క్రీం యజమానికి 14లక్షల రూపాయలకు అమ్మేసాడని ఆరోపిస్తూ ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ పట్టాలను స్వాదీనం చేసుకుని పేదలకు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ స్థానిక జనసైనికులు కొందరు ఉప ముఖ్యమంత్రికి,అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.ఇదే మండలంలో స్థానిక విలేఖర్లకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వ స్థలం లేదని చెపుతూ డబ్బులు ఇచ్చిన వారికి పట్టాలివ్వడం, స్థలాలు కేటాయించడం జరిగిందని,స్థానికంగా అనర్హులకు మంజూరు చేసిన పట్టాలపై సమగ్ర విచారణ జరిపి అర్హులకు కేటాయించాలని పలువురు కోరుతున్నారు.

## శ్రీ శ్యామలాంబ పండుగలో ప్రజల ఆనందం : మంత్రి



**సాలూరు, మే15, ప్రభతావార్త**

సాలూరు పట్టణ ఆరాధ్య దేవత శ్రీ శ్యామలాంబ అమ్మ వారి ఆలయాని కుటుంబ సమేతంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెళ్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆదివారం గుడికి చేరుకున్న మంత్రికి పూర్ణ కుంబంతో అర్చకులు స్వాగతం పలికారు. అలాగే అమ్మవారి గర్భ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పుచ్చుకున్నారు.అలాగే జన్నివీధిలో ఉన్న గద్దె దగ్గరకు సంధ్యారాణి పట్టు వస్త్రాలు తీసుకువెళ్లి అందజేసి శ్రీ శ్యామలాంబ అమ్మవారి ఘటాలను దర్శించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 15 ఏళ్లుగా ఎప్పుడా ఎప్పుడా అని ఎదురుచూస్తున్న శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండగలో ప్రజలందరి కళ్ళల్లో ఆనందం కనబడు తుందన్నారు. అలాగే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఉత్సవ కమిటీ చక్కగా ఏర్పాట్లు చేసిందని అభినందించారు.ఎమ్మార్వో ఎన్వీ రమణ, కమీషనర్ కృష్ణారావు,శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ నిమ్మాది చిట్టీ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇక ఎండీయూ వాహనాలకు మంగళం పలికేనా...

### మంత్రి నాదెండ్ల ప్రకటనతోమరో రెండు రోజుల్లో స్పష్టత రానుంది




**శృంగవరపుకోట, మే15, ప్రభతావార్త**

ఇంటింటికి రేషన్ సరుకులను సరఫరా చేస్తున్న ఎండీయూ వాహనాలకు మంగళం పలికేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తుంది.ఈమేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇటీవల తెనాలిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఎండీయూ వాహనాలను కొనసాగించాలా లేదా రద్దు చేయాలా దానిపై వ్యాఖ్యాలు చేసినట్లు సమాచారం.దీనిపై మరో రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోనున్నారని తెలుస్తుంది. ఎండీయూ వాహనాలు వచ్చే సమయంలో కొంతమంది లబ్ధిదారులు ఇంటి వద్ద లేకపోవడం సరుకులు తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవ్వడం సరుకులు కోల్పోవడం తదితర సమస్యలు పలువురు లబ్ధిదారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని తెలుస్తుంది.అదే రేషన్ డిపో వద్ద అయితే ఏసమయంలో నైనా రేషన్ సరుకులు తీసుకోవచ్చని ఈవిషయాన్ని కూడా లబ్ధిదారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని తెలుస్తుంది.ఈవిధంగా ఎండీయూ వాహనాల కొనసాగింపు లేదా రద్దుపై మరో రెండు రోజుల్లో ప్రభుత్వం నుంచి స్పష్టత రానున్నట్లు సమాచారం.ఒకవేళ రద్దు జరిగితే ఇక ఎండీయూ వాహనాలకు మంగళం పలికినట్లే మరి.

## నియోజకవర్గంలో ఘనంగా మహానాడు




**పార్వతీపురం, మే18, ప్రభాతవార్త:**

గత 30 ఏళ్లు ఒక లెక్క ఇప్పుడు ఒక లెక్క అని, ప్రతి టిడిపి కార్యకర్త కాలర్ ఎగరేసుకొని ఉండాలని, ఎవరికి భయపడొద్దని, మన తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. స్థానిక రాయల్ కన్వెన్షన్ లో పార్వతిపురం నియోజకవర్గ మహానాడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రివర్యులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలోని నా తెలుగు తమ్ముని టచ్ చేయాలంటే ముందు నన్ను టచ్ చేయాలని అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు ప్రజల ఆత్మ అభిమానాన్ని ఒక స్థాయికి తీసుకొచ్చిన స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలను మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిలబెట్టారని, ముఖ్యమంత్రి అడుగుజాడల్లో మన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ బాబు నడుచుకుంటూ పార్టీ లో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత కల్పిస్తూ వివిధ రంగాల్లో వివిధ కేటగిరీల్లో పదవులు, నామినేటెడ్ స్థానాలు కల్పించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పట్టణ సమస్యలపై మాట్లాడు తూ ముఖ్యంగా పట్టణ శివారులో గల డంపింగ్ యార్డ్ తరలింపునకు తగిన చర్యలు చేపట్టడం జరుగుతుం దని అన్నారు. ఇదిలా ఉండగా సీతానగరం మండలం లచ్చయ్యపేట సుగర్ ఫ్యాక్టరీని మూత పడటానికి ప్రధాన కారణం వైసిపి ప్రభుత్వం అని, రైతుల నోట్లో మట్టి కొట్టి ఫ్యాక్టరీ మూత పడటానికి ప్రధాన కారణం జిల్లా జడ్పి చైర్మన్ చిన్న శీను, మాజీ ఎమ్మెల్యే, కబ్జాల రాయుడు అలజంగి జోగారావు అని అందరికీ తెలుసు అన్నారు. అనంతరం పార్వతీపురం వివిధ నాటక రంగాల కళాకారులకు సన్మానించి తగిన నగదు ప్రోత్సాహక బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వ్ బొడ్డు పైడి రాజు, మండల మరియు పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవారి పండుగ ఉత్సవ ఏర్పాట్లు పరిశీలన : జిల్లా ఎస్పీ



**సాలూరు, మే18, ప్రభాతవార్త:**

సాలూరు పట్టణంలో శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండగా ఉత్సవాలు ఆదివారం మొదలవ్వడంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా పోలీస్ శాఖ అధికారులు ఎటువంటి ఏర్పాట్లు చేసారో అని జిల్లా ఎస్పీ మాధవరెడ్డి పరిశీలించారు. పట్టణంలో అలాగే అమ్మవారి గుడి దగ్గర సీసీ కెమెరాలు అలాగే వాహనాల పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. క్యూలైన్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు అలాగే దొంగతనాలు జరగకుండా పటిష్ట ఏర్పాట్లు గురించి అడిగారు. అలాగే నాయుడువీధి రామమందిరం వద్దకు వెళ్లి సిరిమాను రూట్ మ్యాప్ గురించి, పాత భవనాల యజమానులకు నోటీసులు ఇచ్చారా అని ఆరా తీశారు. మూడు రోజులు పండగలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండకూడదని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. డీఎస్పీ రాంబాబు,టౌన్ సి.ఐ.అప్పలనాయుడు, ఎస్సై వెంకట సురేష్ ఇంకా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానస్పదంగా మహిళ మృతి

**శృంగవరపుకోట, మే18, ప్రభాతవార్త:**



మండలంలోని వెంకటరమణ పేట గ్రామంలో ఒక మహిళ అనుమానస్పదంగా మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది.ఇందుకు సంబంధించి సీఐ విఎన్.మూర్తి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామానికి చెందిన వివాహిత ఎర్రప్రగడ వెంకటలక్ష్మి(30) శనివారం రాత్రి తన తల్లితో కలిసి గ్రామ సమీపంలో బహిర్భూమికి వెళ్ళింది.అయితే ఎవరో కొంతమంది వ్యక్తులు ఆటోలో వచ్చి వెంకటలక్ష్మిని కిడ్నాప్ చేసి ఎత్తుకెల్లారని తెలిపారు.దీంతో తన కుటుంభ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఇక ఘటనపై దర్యాప్తు చేయగా వెంకటరమణ పేట గ్రామ సమీపంలోని రహదారి పక్కన ఒక నేల బావిలో వెంకటలక్ష్మి శవమై కన్పించిందని ఆయన తెలిపారు.ఈఘటనపై ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశామన్నారు.వెంకటలక్ష్మి మృతిపై ఇంకా పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని సీఐ మూర్తి తెలిపారు.

## కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపీపీ



**లక్కవరపు కోట, మే 18, పభాతవార్త**

లక్కవరపుకోట మండలం కల్లేపల్లి గ్రామంలోమండల పరిషత్ నిధులతో నిర్మించబడుతున్న నూతన కమ్యూనిటీ హాల్కి ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు ఆదివారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోకాడ ముసలి నాయుడు, మండల యువజన నాయకులు తూర్పాటి అప్పలరాజు, నక్క కృష్ణ, గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## 20న రాష్ట్ర వ్యాప్తంగా నిరసన రాస్తారోకో కార్యక్రమాలు



**పాచిపెంట, మే 18, పభాతవార్త**

20 తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ర్యాలీ చేయాలని రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు డివైఎఫ్ఐ పిలుపులో భాగంగా పాచిపెంట మండలం గోగాడవలస జంక్షన్ వద్ద శ్రామిక మహిళ నేత కొత్తకోట పార్వతీ సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు డివైఎఫ్ఐ నాయకులు జట్ల సంతోష్ వెలిసాయి కార్మిక సంఘం ఎస్ రామారావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలు వలన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని 11 సంవత్సరాలుగా మోడీ అవధాని అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు సేవలు చేస్తూ దేశసంపద లూటీ చేస్తున్నారని అన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం పాలకులపై పోరాడి సాధించుకున్న హక్కులు రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్పొరేట్ కంపెనీలకు కార్మికుల ను బానిసలుగా మారుస్తున్నారని అన్నారు. విశాఖ ఉక్కు రక్షణకై ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తునకదిలి నిరసనలో పాల్గొనాలని కోరారు.

## మెంటాడ రోడ్డు జలమయం

**గజపతినగరం, మే 18, పభాతవార్త**



శనివారం సాయంత్రం కురిసిన కొద్దిపాటి వర్షానికి మెంటాడ రోడ్డు జలమయంగా మారింది. దీంతో వాహన దారులు, పాదాచారులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. కొన్నిచోట్ల మోకాలి లోతు నీరు నిల్వ ఉండడంతో ఇబ్బందులు తలెత్తాయి. రోడ్డు పక్కన ఉన్న కొన్ని ఇళ్లల్లోకి నీరు వెళ్ళింది. మూడు నెలల క్రితమే ఈ రోడ్డు మరమ్మత్తు పనులు 38 లక్షలతో చేపట్టారు. పాడైన చోట ఏడు అంగుళాల ఎత్తులో రోడ్డు వేయడంతో రోడ్డు ఎత్తు, పల్లాలుగా తయారైంది. దీంతో వర్షం పడితే గతంలో కన్నా ఈ రోడ్డు పరిస్థితి మరింత అధ్వానంగా తయారైంది.ఈ విషయమై ఆర్ అండ్ బి ఇంజనీర్ అజయ్ వద్ద ప్రభాతవార్త ప్రస్తావించగా, డ్రైన్స్ రోడ్డు కన్నా ఎత్తులో కట్టి ఉండడం వల్ల ఈ పరిస్థితి తలెత్తుతుందని అన్నారు. డ్రైన్స్ మంజూరు అయితే సమస్య తలెత్తదన్నారు.

## వీర సైనికుల సేవలు మరువలేనివి.... తిరంగా ర్యాలీలో మంత్రి "కొండపల్లి"

**గజపతినగరం, మే 18 ప్రభాతవార్త**




ఆపరేషన్ సింధూర్ లో వీర సైనికుల సేవలు మరువలేనివని రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. వీర సైనికుల కు సంఘీభావంగా ఆదివారం సాయంత్రం గజపతినగరం పట్టణంలో "తిరంగా ర్యాలీ" చేపట్టారు. స్థానిక చంపావతి బ్రిడ్జి వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ జాతీయ రహదారి మీదగా విద్యుత్ సబ్స్టేషన్ కొరకు సాగింది. అనంతరం స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద జరిగిన సభలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆపరేషన్ సింధూర్ విజయవంతం లో భాగస్వాములైన త్రివిధ దళాలు సైనికుల సేవలను కొనియాడారు. ఈ ర్యాలీలో టిడిపి నాయకులు కొండపల్లి కొండలరావు, పి.వి.వి గోపాలరాజు, మక్కువ శ్రీధర్ గంట్యాడ శ్రీదేవి, బిజెపి నాయకులు రెడ్డి పావని, దుర్గాప్రసాద్, జనసేన నాయకులు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్.సి.నెం.70/2023-ఎ1, తే.17.05.2025 ది — నగర పంచాయితీ కార్యాలయం నెల్లిమర్ల.

**బహిరంగ వేలం నోటీసు**

నెల్లిమర్ల నగర పంచాయితీకి సంబంధించి 2025-26 సంవత్సరమునకు గాను రోజువారి రోడ్డు మార్జిన్ మరియు మార్కెట్ ఆశీలు వసూలు చేసుకునే హక్కును లీజుకు ఇచ్చుటకు తే.23.05.2025దీన శుక్రవారం నాడు నగర పంచాయితీ కార్యాలయం నందు ఉదయం 11.30 గంటకు కమీషనరు వారిచే గాని అనుమతి పొందిన అధికారి వారిచే గాని బహిరంగ వేలం పాట నిర్వహించబడును. వేలం పాటలో పాల్గొన దలచిన వారు నిర్ణీత ధరావత్తు పైకం చెల్లించి తే.31.05.2025 కి ముందు పొందినటువంటి రూ.1,00,000/-ల విలువ గల సాల్వెన్సీ సర్టిఫికేట్ మరియు ఇ.సి.లతో 2025-26 సంవత్సరము వేలం నోటిఫికేషనస్ నందలో షరతులకు లోబడి పాటలో పాల్గొనవలెను. ఇది వరకు గుత్తలు సక్రమముగా చెల్లించని వారు మరియు వారి కుటుంబసభ్యులు వేలం పాట నందు పాల్గొనుటకు అనర్హులు. మిగిలిన వివరములు పొందుగోరు వారు ఈ కార్యాలయం పనిచేయు వేళలో ఎ1 గుమాస్తా వారి నుండి పొందగలరు మరియు సదరు పాట దక్కించుకున్న పాటదారు సబ్ రిజిస్ట్రార్, నెల్లిమర్ల వారి కార్యాలయం నందు రిజిస్ట్రేషన్ చేయించి సంబంధిత కాపీలు ఈ కార్యాలయమునకు దాఖలు చేయవలెను.

| వ. నెం. | గుత్త వివరములు | కాల పరిమితి | ధరావత్తు | సాల్వెన్సీ విలువ | అగ్రీమెంట్ రిజిస్ట్రేషన్ కొరకు స్టాంప్ డ్యూటీ నిమిత్తం డిపాజిట్ | పాడిన పాటపై జిఎస్టి % |
|---|---|---|---|---|---|---|
| 1 | రోజువారి రోడ్డు మార్జిన్ మరియు మార్కెట్ ఆశీలు వసూలు చేసుకొనుటకు | తే. 01.06. 2025 ది నుండి తే.31.03. 2025 ది వరకు | రూ. 50,000/- లు | రూ. 1,00,000/- లు | రూ. 6,000/- లు | 18% |

కమీషనరు, నెల్లిమర్ల నగర పంచాయితీ

# 'థగ్ లైఫ్' యాక్షన్‌ప్యాక్డ్ ట్రైలర్ రిలీజ్



**ఇండియన్ సినిమా లెజెండరీస్** కమల్ హాసన్, మణిరత్నం పైలీ యాంటిసిపేటెడ్ గ్యాంగ్‌స్టర్ డ్రామా థగ్ లైఫ్ జూన్ 5న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ట్రైలర్ ఆరంభం నుంచే నమ్మకద్రోహం, ఈగో కూడిన వరల్డ్‌లోకి ఆడియన్స్‌ని తీసుకెళుతుంది. కమల్‌హాసన్ పవర్ ఫుల్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో అదరగొట్టారు. శింబు, కమల్ బాండింగ్ కథలో వెరీ క్రూషియల్. కమల్ హాసన్ ఫెరోషియస్ పాత్రలో కనిపించగా, సింబు పాత్ర యంగ్ ఎనర్జీ వుంది. ఇది మామూలు రివెంజ్ స్టోరీ కాదు ఒక సిద్ధాంత పోరాటం. మణిరత్నం ఈ భావోద్వేగ కథని అద్భుతంగా తీర్చిదిద్దారు. ప్రతి ఫ్రేమ్ న్యూయాన్స్‌తో ఎక్సయిట్మెంట్ పెంచింది. రవికె చంద్రన్ సినిమాటోగ్రఫీ అద్భుతంగా వుంది. ఏఆర్ రెహమాన్ బీజీఎం ఒక ఎపిక్ స్టోరీని వండర్ ఫుల్‌గా ప్రజెంట్ చేసింది. ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ రేజర్‌షార్ప్‌గా ప్రతి మూమెంట్ వాల్యుబుల్‌గా వుంది. రాజ్ కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, రెడ్ జెయింట్ మూవీస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం నిర్మాణ విలువలు ఉన్నత స్థాయిలో వున్నాయి. ట్రైలర్ సినిమాపై అంచనాలని భారీగా పెంచింది. థగ్ లైఫ్ థియేటర్లలో గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించనుందని ట్రైలర్ ప్రామిస్ చేస్తోంది. హీరో నితిన్ ఫాదర్ ఎన్ సుధాకర్ రెడ్డి శ్రేష్ మూవీస్ ద్వారా ఈ సినిమా తెలుగులో విడుదల కానుంది. గతంలో విక్రమ్, అమరన్ లాంటి బ్లాక్‌బస్టర్లు అందించిన ఈ సంస్థ ఇప్పుడు థగ్ లైఫ్ భారీగా విడుదల చేయబోతోంది.

# నవీన్ చంద్ర 'కరాలి' ఘనంగా ప్రారంభం

**మందలపు ప్రవల్లిక** సమర్పణలో విక్రాంత్ ఫిల్మ్ క్రియేషన్స్ బ్యానర్ మీద నవీన్ చంద్ర, రాశీ సింగ్, కాజల్ చౌదరి హీరో హీరోయిన్లుగా మందలపు శివకృష్ణ నిర్మిస్తున్న తొలి చిత్రం 'కరాలి'. ఈ మూవీకి రాకేష్ పొట్టా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాత సాహు గారపాటి, రాజా రవీంద్ర వంటివారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. చిత్ర యూనిట్‌కు సాహు గారపాటి స్క్రిప్ట్‌ను అందజేశారు. ముహూర్తపు సన్నివేశానికి సాహు గారపాటి క్లాప్ కొట్టగా, శ్రీహర్షిణి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ అధినేత గోరంట్ల రవికుమార్, యాస్పైర్ స్పేసెస్ మేనేజింగ్ డైరెక్టర్ తుమాటి నరసింహా రెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెర్సటైల్ స్టార్ నవీన్ చంద్ర మాట్లాడుతూ, కొత్త వారు కొత్తపాయింట్‌తో వచ్చినప్పుడు సినిమాలు నిర్మించేందుకు శివలాంటి ధైర్యం ఉన్న వాళ్లు ముందుకు రావాలి.'కరాలి' అనే టైటిల్ ఎంత కొత్తగా, డిఫరెంట్‌గా ఉందో సినిమా కూడా అంతే కొత్తగా ఉంటుంది. ఇంత వరకు నేను చేయని ఓ డిఫరెంట్ యాక్షన్ డ్రామా. కాజల్ చౌదరి నటించిన అనగనగా ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. మా సినిమాకు మంచి టీం దొరికింది. ఇంత వరకు నన్ను ఆడియెన్స్, మీడియా ఎంకరేజ్ చేస్తూనే వచ్చింది. ఈ మూవీని ఆడియెన్స్ అంతా ఎంజాయ్ చేసేలా రూపొందిస్తున్నామని అన్నారు.

చిత్ర నిర్మాత మందలపు శివకృష్ణ మాట్లాడుతూ, నేను కేంద్ర ప్రభుత్వ మాజీ ఉద్యోగిని. అక్కడ వీఆర్ఎస్ తీసుకుని సినిమాల మీద ప్యాషన్‌తో ఇంత వరకు కూడబెట్టుకున్న డబ్బులతో ఇక్కడకు వచ్చాను. నాకున్న ప్యాషన్‌తోనే ప్రొడక్షన్ స్టార్ట్ చేశాను. ఆ టైంలోనే రాకేష్ పొట్ట కథను చెప్పారు. నాకు ఆ కథ చాలా నచ్చింది. క్వాలిటీలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మిస్తాం. కొత్త యాక్షన్ మూవీని అందరి ముందుకు తీసుకు వస్తాం. నాకు ఇది ఫస్ట్ మూవీ అయినా సరే నా మీద నమ్మకంతో ముందుకు వచ్చి నవీన్ చంద్రకి థాంక్స్ అని అన్నారు. చిత్ర దర్శకుడు రాకేష్‌పొట్టా మాట్లాడుతూ,నవీన్ సర్‌తో పని చేయడం ఆనందంగా ఉంది. నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన ఆయనకు థాంక్స్. నేను చెప్పిన స్క్రిప్ట్ నచ్చడంతో నిర్మించేందుకు వచ్చిన శివకి థాంక్స్. ఈ సినిమా పెద్ద హిట్ అవుతుందని మేం చాలా నమ్మకంగా ఉన్నాం అని అన్నారు. హీరోయిన్ కాజల్ చౌదరి మాట్లాడుతూ, ఈ ప్రాజెక్ట్ అద్భుతంగా ఉండబోతోంది. నాకు స్క్రిప్ట్ చాలా నాకు నచ్చింది. నవీన్ చంద్ర సినిమాలు, ఆయన ఎంచుకునే కథలు ఎలా ఉంటాయో చెప్పాల్సిన పని లేదు. మళ్లీ ఈ మూవీతో మంచి కథతో మీ అందరి ముందుకు రాబోతోన్నాం. నాకు అవకాశం ఇచ్చిన శివకి, రాకేష్‌కి థాంక్స్ అని అన్నారు. కెమెరామెన్ అపూర్వ అనిల్ శాలిగ్రామ్ మాట్లాడుతూ,నవీన్ సర్‌తో రెండో సారి పని చేస్తున్నాను. ఇంతకు ముందు అమ్ము, సినిమా బండికి పని చేశాను. మళ్లీ నవీన్ చంద్రతో పని చేయడం ఆనందంగ ఉంది అన్నారు.



## మధ్య ప్రదేశ్ షెడ్యూల్ పూర్తి చేసుకున్న

# 'అమరావతికి ఆహ్వానం'

**ప్రజెంట్ హారర్ సినిమాల** ట్రెండ్ నడుస్తోంది మంచి కథాబలంతో తెరకెక్కిన హారర్, థ్రిల్లర్ చిత్రాలకు థియేటర్స్‌లోనే కాకుండా ఓటీటీల్లోనూ మంచి డిమాండ్ ఉంది. ఆ కోవలోనే ఉత్కంఠభరితమైన కథ, కథనంతో తెరకెక్కుతోన్న హారర్ థ్రిల్లర్ 'అమరావతికి ఆహ్వానం'. శివ కంఠంనేని, ఎస్తర్, ధన్య బాలకృష్ణ, సుప్రిత, హరీష్ ప్రధాన పాత్రలతో తెరకెక్కుతోన్న ఈ మూవీలో సీనియర్ నటులు అశోక్ కుమార్, భద్రమ్, జెమిని సురేష్, నాగేంద్ర ప్రసాద్ కీలకపాత్రలు పోషించారు. టాలెంటెడ్ డైరెక్టర్ జీవికె ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బేనర్‌పై కేఎస్ శంకర్‌రావు, ఆర్ వెంకటేశ్వర రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో షూటింగ్ పూర్తి చేసుకున్న చిత్ర యూనిట్ తాజాగా మధ్యప్రదేశ్ షెడ్యూల్ కంప్లీట్ చేశారు. మధ్య ప్రదేశ్ చింద్వార జిల్లాలోని తామ్య హిల్స్, పాతాళ్ కోట్, బిజోరి, చిమ్‌తీపూర్ వంటి పలు అందమైన లొకేషన్స్‌లో దాదాపు 20 రోజుల పాటు చిత్రీకరణ జరిపారు. ఈ సందర్భంగా హీరో శివ కంఠంనేని మాట్లాడుతూ, అమరావతికి ఆహ్వానం టైటిల్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రజెంట్ ట్రెండ్‌ని దృష్టిలో పెట్టుకుని దర్శకుడు జీవీకే ఒక మంచి హారర్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. టెక్నికల్‌గా కూడా ఈ సినిమా చాలా బాగుంటుంది.



# జూన్‌లో రిలీజ్‌కు 'ఫణి' సిద్ధం

**టాలెంటెడ్ డైరెక్టర్** డాక్టర్ వీఎన్ ఆదిత్య రూపొందిస్తున్న గ్లోబల్ మూవీ 'ఫణి'. ఈ థ్రిల్లర్ సినిమాను ఓఎంజీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై, ఏయు ఐ స్టూడియో సమర్పణలో డాక్టర్ మీనాక్షి అనిపిండి ఇంగ్లీషు, తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఒక నల్ల పాము (బ్లాక్ పైన్) ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ విజువల్ వండర్ మూవీలో కేథరిన్ ట్రెసా, మహేష్ శ్రీరామ్, నేహాకృష్ణ, తనికెళ్ల భరణి, కాశీ విశ్వనాథ్ ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ రోజు నిర్మాత, మ్యూజిక్ డైరెక్టర్ డాక్టర్‌మీనాక్షి అనిపిండి పుట్టినరోజు సందర్భంగా ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మూవీ టీమ్...సినిమా రిలీజ్ అప్డేట్ ఇచ్చారు. జూన్ నెలాఖరులో ఫణి చిత్రాన్ని గ్లోబల్ మూవీగా రిలీజ్ చేయబోతున్నట్లు వెల్లడించారు. సంగీత దర్శకురాలైన డాక్టర్ మీనాక్షి అనిపిండి అమెరికాలో మీనాక్షి సుస్వర అకాడెమీ ద్వారా లైట్ మ్యూజిక్, కర్ణాటిక్ మ్యూజిక్, లలిత సంగీతం నేర్పిస్తూ నేటి తరానికి మన సంగీత వారసత్వాన్ని అందిస్తున్నారు. మరోవైపు 'ఫణి' చిచిత్రంతో ఒక విభిన్న ప్రయత్నం చేస్తూ నిర్మాతగా తన అభిరుచి చాటుకుంటున్నారు డాక్టర్ మీనాక్షి అనిపిండి. ఈ చిత్రానికి ఆమె నిర్మాణ బాధ్యతలతో పాటు సంగీతాన్ని అందించారు. డాక్టర్ మీనాక్షి అనిపిండి 'ఫణి' చిత్రానికి అందించిన సంగీతం ప్రధాన ఆకర్షణ కాబోతోంది. ప్రేక్షకులకు ఒక సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేందుకు 'ఫణి' చి మూవీ సిద్ధమవుతోంది.



నటీనటులు : కేథరీన్ ట్రెసా, మహేశ్ శ్రీరామ్, నేహా కృష్ణ, తనికెళ్ల భరణి, కాశీ విశ్వనాథ్, రంజిత, యోగిత కొటద్ది, ప్రశాంతి హారతి, సాన్య, ఆకాష్ ఇంటి, ఫీబూఫీ, అనిల్ శంకరమంచి, కిరణ్ గుడిపల్లి, బాల కర్రి, దయాకర్, శాంఢ్రా, కెల్లీ, కార్లా, తదితరులు. టెక్నికల్ టీమ్: బ్యానర్, ఓ.ఎం.జీ ప్రొడక్షన్స్, సమర్పణ ఏయు ఐ స్టూడియో పద్మ నాభరెడ్డి, కాస్ట్యూమ్ డిజైనింగ్, మీరా జగన్నాధ రాజు, ప్రొడక్షన్ డిజైనింగ్ ప్రత్యూష మికినేని పీఆర్ఓ జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), బ్లిసిటీ ఇంచార్జ్ డిజిటల్ మమతా రెడ్డి కాసం, వర్షా జైన్, ,మ్యూజిక్ డైరెక్టర్, నిర్మాత : డాక్టర్ మీనాక్షి అనిపిండి, రచన: పద్మావతి మల్లాది,ఎడిటర్ : కెమెరామెన్ : బుజ్జి.కె., సాయికిరణ్ : అయినంపూడి సీజీ వి.ఎఫ్.ఎక్స్, హెన్రీలిపటోవ్, శ్రీకాంత్ శాఖమూరి, స్టంట్స్: జాన్ కాన్, కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: డాక్టర్ వీఎన్ ఆదిత్య.

## జూన్ 6న విడుదల కానున్న

# 'శ్రీశ్రీశ్రీ రాజావారు'

**నార్నే నితిన్,** చిత్ర పరిశ్రమలోకి ఎన్టీఆర్ బావమరిదిగా ఎంట్రీ ఇచ్చి వరుస విజయాలు అందుకుంటున్న యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరో. తనకంటూ ఓ పందాన్ని ఏర్పరచుకుని ప్రేక్షకుల మదిలో నటన పరంగా మంచి మార్కులు సంపాదించుకుంటున్నారు నార్నే నితిన్.అలాగే జాతీయ అవార్డు విన్నర్ , 'శతమానం భవతి' దర్శకుడు సతీష్ వేగేశ్న దర్శకత్వంలో నార్నె నితిన్' 'శ్రీ శ్రీ శ్రీ రాజావారు" జూన్ 6న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన సరసన సంపద హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీవేధాక్షర మూవీస్ పతాకంపై చింతపల్లి రామారావు నిర్మించారు. అన్నికమర్షియల్ ఎలిమెంట్స్‌తో యూత్ ఫుల్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ చిత్రం అత్యధిక థియేటర్లలో 6న ప్రేక్షకులకు ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్మాత చింతపల్లి రామారావు మాట్లాడుతూ, ఒక మంచి కమర్షియల్ ఎలిమెంట్స్‌తో బిగ్ హిట్ మూవీని నిర్మించాలని నార్నె నితిన్, వేగేశ్న సతీష్ కాంబినేషన్లో ఈ చిత్రాన్ని రూపొందించాం. మా చిత్రహీరో నార్నె నితిన్ ఇటీవల మంచి యూత్ ఫుల్ ఎంటర్టైనర్ మూవీస్‌తో వరుస విజయాలు అందుకుంటున్నారు. ఇక 'శ్రీశ్రీశ్రీ రాజావారు' విషయానికొస్తే మంచి గ్రామీణ నేపథ్యంలో సాగే వెరైటీ ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఇది.పూర్తి కమర్షియల్ ఫార్మాట్‌లో భారీ తారాగణంతో తెరకెక్కించారు దర్శకుడు సతీష్ వేగేశ్న. అలాగే ఎన్టీఆర్ ఎంతో మెచ్చి, ఈ కథను ఎంపిక చేశారు.



# 'ఎన్టీఆర్,నీల్' మూవీ నుంచి నో అప్డేట్

**ప్రపంచవ్యాప్తంగా** భారీ క్రేజ్‌ను దక్కించుకున్న మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్.. కెజియఫ్ సిరీస్, సలార్ వంటి సంచలనాత్మక బ్లాక్‌బస్టర్‌లను అందించిన మావెరిక్ మేకర్ ప్రశాంత్ నీల్‌తో కలిసి సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కి వర్కింగ్ టైటిల్‌గా 'ఎన్‌టిఆర్ నీల్' అని పేరు పెట్టారు. ఇప్పటికే ఈ మూవీకి సంబంధించిన ఫస్ట్ షెడ్యూల్ పూర్తయింది. ఎన్టీఆర్ పుట్టినరోజు (మే 20) సందర్భంగా అప్డేట్ ఉంటుందని అభిమానులు ఆశించారు. కానీ బర్త్ డే సందర్భంగా ఎన్‌టిఆర్.నీల్ నుంచి ఎటువంటి అప్డేట్ ఉండదని మేకర్లు క్లారిటీ ఇచ్చారు. ఎందుకంటే ఎన్టీఆర్ నటించిన 'వార్ 2'నుంచి అప్డేట్ రానుండటంతో మేకర్లు ఎన్‌టిఆర్.నీల్ అప్డేట్‌ను పోస్ట్ పోన్ చేశారు. మళ్లీ సరైన సమయాన్ని చూసి మాస్ మిస్సైల్‌ను దించుతామని మేకర్లు హామీ ఇచ్చారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్న ఈ యాక్షన్‌ప్యాక్డ్ మూవీని జూన్ 25, 2026న రిలీజ్ చేయనున్నారు. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం, ఇతర భాషలలో విడుదల కానున్న ఈ చిత్రం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. భారీ యాక్షన్ సన్నివేశాలతో, అత్యంత భారీ ఎత్తున ఈ చిత్రాన్ని ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ హిట్‌లకు ప్రసిద్ధి చెందిన ప్రశాంత్ నీల్ ఈ ప్రాజెక్ట్‌కు తన ప్రత్యేకమైన మాస్ విజన్‌ను తీసుకువస్తాడని, ఎన్టీఆర్‌లోని మరో కోణాన్ని తెరపై తీసుకువస్తాడని అభిమానులు భావిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై కళ్యాణ్ రామ్ నందమూరి, నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని గుల్షన్ కుమార్, భూషణ్‌కుమార్, టి. సిరీస్ ఫిల్మ్ సమర్పిస్తున్నారు. రవిబస్రూర్ సంగీతం అందిస్తున్నారు.






# 'షష్టిపూర్తి' నుంచి మరోపాట విడుదల

**ఇప్పటి వరకూ మూడు** రొమాంటిక్ పాటలు విడుదల చేసిన 'షష్టిపూర్తి' సినిమా బృందం, ఇప్పుడు టైటిల్ జస్టిఫికేషన్ చేస్తూ 'షష్టిపూర్తి' నేపథ్యంలో పాటను విడుదల చేసింది. ఈ పాటను ప్రముఖ దర్శకుడు నాగ్ అశ్విన్ విడుదల చేసి, యూనిట్ కి బెస్ట్ విషెస్ తెలిపారు. డా. రాజేంద్ర ప్రసాద్, అర్చన కాంబినేషన్‌లో రూపేష్,ఆకాంక్షసింగ్ హీరో హీరోయిన్లుగా పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి (ఎమ్ ఎఎఎ ఎల్ఇ) ప్రొడక్షన్స్ పతాకంపై రూపేష్ నిర్మించిన 'షష్టిపూర్తి' చిత్రం ఈ నెల 30న విడుదల కానుంది. ఈ రోజు



విడుదల చేసిన షష్టిపూర్తి నేపథ్యంలో వచ్చే గీతాన్ని చైతన్య ప్రసాద్ రచించగా, కార్తీక్, విభావరి ఆప్టే జోషి పాడారు. స్వర్ణ మాస్టర్ నృత్య దర్శకత్వం చేశారు. ఈ పాట గురించి దర్శకుడు పవన్ ప్రభ మాట్లాడుతూ,'వేయి వేణువుల నాదం మోగే హాయి హాయి హృదయా! ప్రేమ మంత్రముల గానం' అంటూ సాగే ఈ గీతాన్ని చైతన్య ప్రసాద్ అద్భుతంగా రాశారు. ఇకపై ఎవరు 'షష్టిపూర్తి' జరుపుకున్న ఈ పాటను ప్లే చేసి తీరాల్సిందే. ఇళయరాజా స్వరాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సింది ఏముంటుంది? ఈ పాట రికార్డింగ్‌ని ప్రత్యక్షంగా వీక్షించి పులకించి పోయాను. సీనియర్ కళా దర్శకులు తోట తరణి ఓ మండువ లోగిలిని ఈ పాట కోసం అత్యద్భుతంగా తీర్చిదిద్దారు. నిజంగా ఓ పెళ్లి వేడుకలో ఉన్నపుడు మనకు ఎలాంటి ఫీలింగ్ కలుగుతుందో, ఈ పాట చూస్తున్నపుడు అలాంటి ఫీలింగ్ కలుగుతుంది. రాజేంద్ర ప్రసాద్, అర్చన, మా హీరో హీరోయిన్లు రూపేష్, ఆకాంక్ష సింగ్‌లు ఈ పాటలో నిజంగా జీవించారు. చాలాకాలం గుర్తుండి పోయే పాట ఇది" అని తెలిపారు.

# 'కేసరి ఛాప్టర్ 2' తెలుగు ట్రైలర్ రిలీజ్

**బాలీవుడ్ స్టార్** అక్షయ్ కుమార్ నటించిన హిస్టారికల్ కోర్ట్ డ్రామా 'కేసరి ఛాప్టర్ 2: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ జలియన్‌వాలా బాగ్' థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శించబడుతూ, ఇప్పటికే సుమారు రూ.100 కోట్ల వసూళ్లు సాధించింది. కరణ్ సింగ్ త్యాగీ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ప్రస్తుతం నాలుగో వారంలోను హౌస్ ఫుల్ గా రన్ అవుతుంది. అక్షయ్‌కుమార్, ఆర్. మాధవన్, అనన్య పాండే నటించిన ప్రధాన పాత్రలు, ఎమోషన్స్ తో నిండిన కోర్ట్ సన్నివేశాల్లో వారి నటనకు విశేష ప్రశంసలు లభించాయి. ఇప్పుడు ఈ చిత్రం తెలుగులోకి డబ్ చేయబడి మే 23న విడుదల కాబోతుంది. ఇప్పటికే హిందీ వర్షన్‌కు విమర్శకుల ప్రశంసలతో పాటు భారీ వసూళ్లు రావడంతో, తెలుగు ప్రేక్షకుల్లో ఈ సినిమాపై భారీ ఆసక్తి నెలకొంది.

తాజాగా తెలుగు ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. జలియాన్‌వాలా బాగ్ హత్యాకాండ తరువాత జరిగిన సంఘటనలు, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి, అక్షయ కుమార్ పాత్ర చేసిన న్యాయపోరాటాన్ని అద్భుతంగా ప్రజెంట్ చేసిన ఈ ట్రైలర్ అదిరిపోయింది. అక్షయ్‌కుమార్ తన పాత్రలో ఒదిగిపోయారు. తన కెరీర్‌లోని అత్యుత్తమ నటన ప్రదర్శించారు. ఆర్. మాధవన్, అనన్య పాండే పాత్రలు కూడా ఆకట్టుకున్నాయి. దర్శకుడు సమగ్ర పరిశోధనతో పాటు భావోద్వేగంతో నిండిన కోర్ట్ సన్నివేశాలకు రియలిస్టిక్‌గా, ఆకట్టుకునేలా చూపించాడు. డబ్బింగ్ క్యాలిటీ అద్భుతంగా వుంది. తెలుగు ట్రైలర్‌కు అన్ని వైపుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది.ఈ చిత్రాన్ని ధర్మా ప్రొడక్షన్స్, లియో మీడియా కలెక్టివ్, కేప్ ఆఫ్ గుడ్ ఫిలిమ్స్ సంయుక్తంగా నిర్మించారు. సురేష్ ప్రొడక్షన్స్ లాంటి ప్రముఖ సంస్థ ఈ సినిమాను విడుదల చేయడంవల్ల, తెలుగు రాష్ట్రాల్లో దీన్ని భారీ స్థాయిలో విడుదల చేయను న్నారు. 'కేసరి ఛాప్టర్ 2' తో ప్రేక్షకులకు పవర్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ అందించబోతుంది.





# పావోలినికి ఇటాలియన్ టైటిల్

## మాజీ ఛాంపియన్ గౌఫ్ ఓటమి

**న్యూఢిల్లీ:** ఇటాలియన్ ఓపెన్ టైటిల్-2025ను ఇటలీకి చెందిన జాస్మిన్ పావోలిని కైవసం చేసుకుంది. రోమ్‌లో జరిగిన ఫైనల్లో జాస్మిన్ పావోలిని 6-4, 6-2 తేడాతో కోకో గౌఫ్‌ను ఓడించి ఇటాలియన్ ఓపెన్‌ను గెలుచుకుంది. ఇటీవల రోలాండ్ గారోస్‌ను ఓడించి తన రెండవ 1000 సిరీస్ టైటిల్‌ను సాధించింది. 1985లో మాజీ యూఎస్ ఓపెన్ ఛాంపియన్ గౌఫ్‌ను ఓడించి రాఫెల్లా రెగ్గీ తర్వాత రోమ్ ఈవెంట్‌ను గెలుచుకున్న తొలి ఇటాలియన్ మహిళగా పావోలిని నిలిచింది. ఇక 29 ఏళ్ల ఆమె ఓపెన్ ఎరాలో తన తొలి రోమ్ టైటిల్‌ను గెలుచుకున్న మహిళ కాగా, పావోలిని కంటే ఎనిమిది సంవత్సరాలు చిన్నదైన గౌఫ్, 2002లో సెరెనా విలియమ్స్ తర్వాత కిరీటాన్ని గెలుచుకున్న అతి పిన్న వయస్కురాలిగా అవతరించే అవకాశాన్ని కోల్పోయింది. కాగా జెంగ్ క్విన్వెన్‌పై జరిగిన సెమీఫైనల్ విజయంలో లాగానే, గౌఫ్ 55 అన్‌ఫోర్స్‌డ్ ఎర్రర్‌లు చేసి, సర్వ్‌లో ఏడు డబుల్ ఫాల్ట్‌లతో ముందుకు సాగింది, దీంతో పావోలిని విజయం సులభతరం అయింది. అయితే పావోలిని ఇంకా సింగిల్స్ మరియు మహిళల డబుల్స్ టోర్నమెంట్‌లను గెలుచుకోలేకపోవడం విశేషం.




# వరల్డ్ ఛాంపియన్‌గా షెర్బిని

## రికార్డు స్థాయిలో 8వ టైటిల్ సొంతం

## రెండో రౌండ్‌లోనే ఇంటికి భారత్ ప్లేయర్లు

**న్యూఢిల్లీ:** స్క్వాష్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో షెర్బిని రికార్డు స్థాయిలో 8వ టైటిల్‌ను గెలుచుకుని తొలి కిరీటాన్ని కైవసం చేసుకుంది. చికాగోలో జరిగిన స్క్వాష్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఈజిప్షియన్లు మహిళల విభాగంలో ఛాంపియన్‌గా నూర్ ఎల్ షెర్బిని, పురుషుల విభాగంలో మోస్తఫా అసల్ ఛాంపియన్‌లుగా నిలిచారు. ఈ ఈవెంట్‌లో వరుసగా 10వ ఫైనల్ ఆడుతున్న 29 ఏళ్ల ఎల్ షెర్బిని, స్వదేశీయురాలు మరియు ప్రపంచ నంబర్ త్రి హనియా ఎల్ హమ్మామిని 3-1 (11-5, 11-9, 4-11, 11-7) తేడాతో ఓడించి తన ఎనిమిదో టైటిల్‌ను గెలుచుకుంది. ప్రపంచ నంబర్ టు షెర్బిని ఎనిమిది ప్రపంచ ఛాంపియన్‌షిప్ కిరీటాల నికోల్ డేవిడ్ యొక్క ఆల్‌టైమ్ రికార్డును సమం చేసింది. కాగా పురుషుల ఫైనల్లో, ప్రపంచ నంబర్ వన్ అసల్ ప్రపంచ నంబర్ టు మరియు స్వదేశీయుడు అలీ ఫరాగ్‌ను 3-0 (11-7, 11-8, 11-3) తేడాతో ఓడించి తన తొలి టైటిల్‌ను గెలుచుకున్నాడు. 24 ఏళ్ల అసల్ ఇప్పుడు పిఎస్ఎ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లు మరియు బ్రిటిష్ ఓపెన్ టైటిళ్లతో పాటు, ప్రపంచ నంబర్ 1 స్థానాన్ని కూడా కైవసం చేసుకున్నాడు. ఈ టోర్నీ ఫైనల్‌లో 33 ఏళ్ల ఫరాగ్ చేతిలో ఓడిపోయి ఉంటే అతను ఈ స్థానాన్ని కోల్పోయేవాడు. ఇక ఈ ఎడిషన్ ఈవెంట్‌లో భారత్‌లో ఐదుగురు పాల్గొన్నారు. పురుషుల విభాగంలో వేలవన్ సెంథిల్‌కుమార్ ప్రారంభ రౌండ్‌లోనే ఓడిపోగా, అభయ్ సింగ్, భారత నంబర్ 1 రమిత్ టాండన్ మరియు అరంగేట్ర వీర్ చోత్రాని రెండవ రౌండ్‌లోనే నిష్క్రమించారు. మహిళల డ్రాలో, 17 ఏళ్ల అరంగేట్ర ఆటగాడు అనాహత్ సింగ్ రెండవ రౌండ్‌లోనే నిష్క్రమించాడు.












# టెస్ట్‌లలో డబుల్ హీరోస్

## సెంచరీల్లో టాప్ 5 భారత్ బ్యాటర్లు

## అద్భుతమైన విజయాలు అందించిన ప్లేయర్లు

**న్యూఢిల్లీ:** రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి వైదొలగడంతో టీమ్ ఇండియా పరిస్థితి పూర్తిగా మారిపోయింది. జట్టులో ముఖ్యంగా బ్యాటింగ్‌లో అనుభవజ్ఞులైన బ్యాటర్లు లేరు. జట్టు పూర్తిగా యువ, కొత్త ఆటగాళ్లతో నిండిపోయింది. టెస్టు క్రికెట్‌లో కేవలం సెంచరీలు మాత్రమే కాదు డబుల్ సెంచరీల మోత మోగించి భారత్‌కు అద్భుతమైన విజయాలు అందించిన ప్లేయర్లు చాలా మంది ఉన్నారు. టెస్ట్ క్రికెట్‌లో ఎన్నో మంది దిగ్గజ భారతీయ బ్యాటర్లు సెంచరీల మీద సెంచరీలు సాధించి చరిత్ర సృష్టించారు. విరాట్ కోహ్లీ నుండి సునీల్ గవాస్కర్ వరకు చాలా మంది ప్లేయర్లు డబుల్ సెంచరీలతో భారత్ కు ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించారు. అటువంటి టాప్ 5 హీరోల్లో టెస్టు క్రికెట్ లో అత్యధిక డబుల్ సెంచరీలు సాధించిన భారత ప్లేయర్ల లిస్టులో మొదటి స్థానంలో కింగ్ కోహ్లీ ఉన్నాడు. కోహ్లీ 123 టెస్టులలో 46.85 సగటుతో 9230 పరుగులు సాధించాడు. ఇందులో 30 సెంచరీలు, 31 అర్ధసెంచరీలు ఉన్నాయి. అలాగే, 7 డబుల్ సెంచరీలు కూడా బాదాడు. ఇక ఈ ప్లేయర్ల జాబితాలో టీమిండియా మాజీ దాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ రెండో స్థానంలో ఉన్నాడు. 103 టెస్టులలో 49.43 సగటుతో 8503 పరుగులు కొట్టాడు. ఇందులో 23 సెంచరీలు, 31 అర్ధసెంచరీలు ఉన్నాయి. సెహ్వాగ్ టెస్టు 6 డబుల్ సెంచరీలతో పాటు రెండు ట్రిపుల్ సెంచరీలు కూడా సాధించాడు. అత్యధిక డబుల్ సెంచరీలు బాదిన భారత ప్లేయర్ల లిస్టులో మూడో స్థానంలో సచిన్ టెండూల్కర్ ఉన్నాడు. 200 టెస్టులలో 53.78 సగటుతో 15921 పరుగులు సాధించిన సచిన్ టెండూల్కర్ 51 సెంచరీలు, 68 అర్ధసెంచరీలు సాధించాడు. టెస్టు క్రికెట్ లో అత్యధిక సెంచరీలు బాదిన రికార్డు సచిన్ పేరిట ఉంది. టెండూల్కర్ టెస్టుల్లో 6 డబుల్ సెంచరీలు సాధించాడు. ప్రపంచ క్రికెట్ లెజెండరీలలో ఒకరైన రాహుల్ ద్రవిడ్ భారత జట్టు కోసం ఎన్నో మారపురాని ఇన్నింగ్స్ లను ఆడాడు. అత్యధిక డబుల్ సెంచరీలు బాదిన భారత ప్లేయర్ల లిస్టులో రాహుల్ ద్రవిడ్ నాల్గవ స్థానంలో ఉన్నాడు. ద్రవిడ్ 163 టెస్టులలో 52.63 సగటుతో 13265 పరుగులు సాధించాడు. ఇందులో 36 సెంచరీలు, 63 అర్ధసెంచరీలు ఉన్నాయి. ద్రవిడ్ టెస్టు క్రికెట్ లో 5 డబుల్ సెంచరీలు చేశాడు. కాగా భారత్ తరపున టెస్టు క్రికెట్‌లో అత్యధిక డబుల్ సెంచరీలు బాదిన ప్లేయర్ల లిస్టులో ఐదవ స్థానంలో సునీల్ గవాస్కర్ ఉన్నాడు. సన్నీ 125 టెస్టులలో 51.12 సగటుతో 10122 పరుగులు సాధించాడు. ఇందులో 34 సెంచరీలు, 45 అర్ధసెంచరీలు ఉన్నాయి. అలాగే, టెస్టుల్లో 4 డబుల్ సెంచరీలు సాధించాడు.



# హాకీ టోర్నీలో 4 దేశాలతో భారత్ ఢీ

## 25న చిలీతో పోరు

**న్యూఢిల్లీ:** ఈ ఏడాది డిసెంబరులో జరిగే మహిళల జూనియర్ ప్రపంచ కప్ టోర్నమెంట్‌కు సన్నాహాల్లో భాగంగా భారత్ జట్టు ఈ నెలలో నాలుగు దేశాల టోర్నీలో పోటీపడనుంది. అర్జెంటీనాలోని రొసారియా నగరంలో ఈ నెల 25 నుండి జూన్ 2 వరకూ జరిగే ఈ టోర్నీలో భారత్‌తో పాటు, అర్జెంటీనా, చిలీ, ఉరుగ్వే జట్టు పాల్గొంటున్నాయి. ఈ టోర్నీలో ఆడనున్న భారత్ జట్టును హాకీ ఇండియా ప్రకటించింఇ. 24 మంది సభ్యులతో కూడిన భారత్ జూనియర్ మహిళల హాకీ జట్టుకు గోల్‌కీపర్ నిధి నాయకత్వం వహిస్తుంది. డబుల్ రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో జరిగే ఈ టోర్నీలో భారత్ జట్టు తమ తొలి మ్యాచ్‌ను ఈ నెల 25న చిలీతో ఆడుతుంది. ఆ తర్వాత టీమిండియా వరుసగా ఈ నెల 26న ఉరుగ్వేతో, అర్జెంటీనాతో 28న, చిలీతో 30న, ఉరుగ్వేతో జూన్ 1న, అర్జెంటీనాతో 2న తలపడుతుంది. భారత్ జూనియర్ మహిళల హాకీ జట్టులో నిధి (కెప్టెన్, గోల్‌కీపర్), ఏంజిల్ హర్షరాణి మింజ్ (గోల్‌కీపర్), మమితా ఓరమ్, లాల్‌తట్లుయాంగి, మనీషా, పూజా సాహూ, పార్వతి టొప్నో, నందిని, సాక్షి శుక్లా (డిఫెండర్లు), ప్రియాంక యాదవ్, అనీషా సాహూ, రజని కెర్కెట్టా, బినామా ధన్, ఖైదెమ్ షిలీమా చాను, సంజన హోరో, సుప్రియా కుజుర్, ప్రియాంక డోగ్రా (మిడ్ ఫీల్డర్లు), హీనా బానో, సోనమ్, సుఖ్‌వీర్ కౌర్, గీతా యాదవ్, లాల్‌రిన్‌పుయ్, కనిక సివాచ్, కర్మన్‌ప్రీత్ కౌర్ (ఫార్వర్డ్లు), స్టాండ్‌బై విద్యశ్రీ, హుదా ఖాన్, మనీమని దాస్, సెలెస్టినా హోరో ఉన్నారు.





# పంజాబ్ కింగ్స్ హ్యాట్రిక్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025లో కీలక మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ హ్యాట్రిక్ విజయం సాధించింది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 10 పరుగుల తేడాతో గెలుపొందింది. దీంతో 12 మ్యాచ్‌ల్లో 8 మ్యాచ్‌ల్లో విజయం అందుకున్న పంజాబ్ ప్లే ఆఫ్స్‌కు అడుగు దూరంలో నిలిచింది. జైపూర్‌లో ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 219 పరుగులు చేసింది. ఈ లక్ష్య ఛేదనలో రాజస్థాన్ 7 వికెట్లు నష్టానికి 209 పరుగులకే పరిమితమైంది. యశస్వి జైస్వాల్ 25 బంతుల్లో 50 పరుగులు, 9 ఫోర్లు, 1 సిక్స్‌తో చెలరేగిపోయాడు. అలాగే వైభవ్ సూర్యవంశీ 15 బంతుల్లో 40 పరుగులు, 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో మరోసారి మెరుపు ఆరంభం ఇచ్చినా రాజస్థాన్‌కు ఓటమి తప్పలేదు. ఆ తర్వాత వచ్చిన సంజు శాంసన్ 16 బంతుల్లో 20 పరుగులు, 1ఫోరు, 1సిక్స్, రియాన్‌పరాగ్ 11బంతుల్లో 13పరుగులు, 1సిక్స్ కొట్టి దూకుడుగా ఆడలేకపోయారు. ధ్రువ్ జురెల్ 31 బంతుల్లో 53 పరుగులు, 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో అర్ధ సెంచరీ చేసి పోరాడినా మిగిలిన బ్యాటర్ల నుండి సరైన సహకారం అంద లేదు. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన పంజాబ్ స్పిన్నర్ హర్ ప్రీత్ బ్రార్ కీలక సమయంలో వికెట్లు తీసి రాజస్థాన్‌ను దెబ్బతీశాడు. యన్సెన్, ఒమర్జాయ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. యశస్వి జైస్వాల్, సూర్యవంశీ ఇన్నింగ్స్ ఆరంభం నుంచే ఫోర్లు, సిక్సర్లతో పంజాబ్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. అర్ష్‌దీప్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో జైస్వాల్ వరుసగా 4 పోర్లు, 1 సిక్స్ బాది 22 పరుగులు పిండుకున్నా ఫలితం లేకుండా పోయింది. అంతకు ముందు ప్లే ఆఫ్స్ రేసులో ఉన్నపంజాబ్ కింగ్స్ బ్యాటింగ్ చేసి భారీ స్కోర్ చేసింది. టాపార్డర్ విఫలమైనా యువకెరటం నేహల్ వధేరా(70) అర్ధ శతకంతో రెచ్చిపోయాడు. పవర్ ప్లేలోనే మూడు వికెట్లు పడినా కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(30)తో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. డెత్ ఓవర్లలో ఆఖర్లో శశాంక్ సింగ్(59 నాటౌట్), అజ్మతుల్లా ఒమర్‌జాయ్(21 నాటౌట్) విధ్వంసంక బ్యాటింగ్‌తో అలరించారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లను ఉతికారేస్తూ బౌండరీలతో విరుచుకుపడ్డారు. అయితే ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య(9)ను తక్కువ స్కోర్‌కే ఔట్ చేసిన తుషార్ దేశ్‌పాండే రాజస్థాన్‌కు రెండో ఓవర్లోనే బ్రేకిచ్చాడు. కాసేపటికే ఈ మ్యాచ్‌తో అరంగేట్రం చేసిన మిచెల్ ఓవెన్(0)ను క్వెనా మఫాకాడకౌట్ చేశాడు. అయినాసరే ప్రభ్‌సిమ్రన్‌సింగ్(0) దూకుడుగాఆడాడు. శ్రేయాస్ అయ్యర్(30) జతగా పంజాబ్ స్కోర్ బోర్డును ఉరికించాడు. అయితే దేశ్‌పాండే మరోసారి షాకిస్తూ ప్రభ్‌సిమ్రన్‌ను ఔట్ చేశాడు. దాంతో, పవర్ ప్లే 3.1 ఓవర్‌కే పంజాబ్ కీలకమైన 3 వికెట్లు కోల్పోయింది. దేశ్‌పాండే విజృంభణతో34కే మూడు కీలక వికెట్లు పడిన పంజాబ్‌ను అయ్యర్, నేహల్ వధేరా(70)లు ఆదుకున్నారు. క్రీజులో కుదురుకున్నాక జోరు పెంచిన ఇద్దరూ బౌండరీలతో హడలెత్తించారు. దాంతో, 10 ఓవర్లకు పంజాబ్ స్కోర్ 97కు చేరింది. అయితే దంచికొడుతున్న అయ్యర్ రియాన్ పరాగ్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. ఆ తర్వత గేర్ మార్చిన వధేరా ఆకాశ్ మధ్వాల్ బౌలింగ్‌లో రెండో ఫోర్లతో అర్ధ శతకం సాధించాడు.


# లాంచ్ కాబోయే 'ఇవి' కార్లు ఇవే!

**ముంబై, మే 18:** ఎలక్ట్రిక్ వాహనాల విభాగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. అగ్రశ్రేణి కార్ల తయారీ సంస్థలన్నీ ఐసీఈ నుంచి నుండి 'ఇవి' వాహనాలవైపు వేగంగా మారుతున్నారు. కియా, మహీంద్రా, మారుతి సుజుకి, టాటా ఎంజీ వంటి కంపెనీలు కొత్త కార్లను లాంచ్ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది రిలీజవ్వబోయే 'ఇవి' కార్ల గురించి తెలుసుకుందాం. కియా క్లావిస్ 'ఇవి' కియా క్లావిస్ 'ఇవి' త్వరలో లాంచ్ కానుంది. కియా కంపెనీ ఇప్పటికే ఈ మోడల్ ఇంధన వెర్షన్‌ను ప్రవేశపెట్టింది. ఈ మోడల్‌లో భవిష్యత్‌లో ఈవీ వెర్షన్ లాంచ్ కానుందని నిపుణులు చెబుతన్నారు. ఈ మోడల్ హాట్ సెల్లింగ్ ఉత్పత్తిగా ఉంది. క్రెటా ఎలక్ట్రిక్ నుండి చాలా కీలకమైన హార్డ్‌వేర్‌ను తీసుకుంటుందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి మోడల్ రెండు బ్యాటరీ కాన్ఫిగరేషన్‌లలో అందించే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నారు. ఎంజీ ఎం9 భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో ప్రదర్శించిన జేఎస్‌డబ్ల్యూ ఎంజీ ఎం9ని భారత మార్కెట్‌కు త్వరలో తీసుకురానుంది. ఎంజీ ప్రీమియం శ్రేణిలో ఉన్న ఈ కారు 90 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. అలాగే ఈ కారును ఓ సారి ఛార్జ్ చేస్తే దాదాపు 430 కి.మీ. మైలేజ్ అందిస్తుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్ఓ మహీంద్రా కంపెనీ ఎక్స్‌యూవీ 3 ఎక్స్ఓ కారును ఈవీ వెర్షనలో త్వరలో లాంచ్ చేయనుంది. ఈ కారు 2025 చివర్లో మార్కెట్‌లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఈ లాంచ్ గురించి కంపెనీ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. అధికారికంగా లాంచ్ అయిన తర్వాత, ఈ మోడల్ టాటా పంచ్ 'ఇవి'కు నేరుగా పోటీగా ఉంటుందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. టాటా హారియర్ 'ఇవి' 2025 బీఎంజీఈ సమయంలో టాటా కంపెనీ హారియర్ 'ఇవి'ను ప్రదర్శించింది. టాటా కంపెనీ ఈ కారుకు సంబంధించిన అన్ని పరీక్షలను దాదాపు పూర్తి చేసిందని, త్వరలోనే హారియర్ 'ఇవి'మార్కెట్‌ను పలుకరించనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2025 ముగిసేలోపు ఈ కారు మార్కెట్‌లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది.




# కార్ల కోసం వేసవి చిట్కాలు

**ముంబై, మే 18:** దేశంలోనిదాదాపు అన్ని ప్రాంతాల్లో ప్రస్తుతం 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇలాంటి సమయంలో కార్లను కూడా చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. ఎండలో డ్రైవింగ్ చేయడం వల్ల మీకు అసౌకర్యం కలగడంతో పాటు కారుకూ నష్టం వాటిల్లుతుంది. ముఖ్యంగా విండ్ షీల్డ్ పగుళ్లు తీస్తుంది. పెయింట్ వాడిపోయే ప్రమాదం ఉంది. అధిక వేడి కారణంగా టైర్లు హీటెక్కిపోతాయి. ఇలాంటి సమయంలో ఈ కింద తెలిసిన విధంగా కార్లను సంరక్షించుకోవాలి. ఎండా కాలంలో కారును వాడకుండా ఇంటిలోనే ఉంచడం కుదరదు. మన అవసరాలకు అను గుణంగా దాన్ని ఉపయోగించు కోవాలి. కాబట్టి సాధ్యమైనంత వరకూ కారును నీడ కింద పార్కు చేయాలి. ఎందుకంటే సుమారు 30 నిమిషాల పాటు కారు ఎండలో ఉంటే లోపలి ఉష్ణో గ్రతలు గణనీయంగా పెరుగుతాయి. ప్రయాణం సమయంలో ఒక అరగంట పాటు చెట్ల కింద ఆపడంవల్ల మీతోపాటు కారుకు మంచి జరుగుతుంది. క్యాబిన్ చల్లబడడమే కాకుండాపెయింట్, డాష్ బోర్డులో పగుళ్లు రాకుండా ఉంటాయి. పార్కింగ్ చేసే ప్రదేశాల్లో నీడ లేనప్పుడు సన్ షేడ్‌లు, విండో షైజర్లను ఉపయోగించుకోవాలి. ఇవి సూర్యరశ్మిని నిరోధించి, కారు లోపలి భాగాన్ని చల్లగా ఉంచుతాయి. ముందు వెనుక ఉన్న కిటికీలపై వీటిని ఉంచడమంచిది. అదే సమయంలో స్టీరింగ్ వీల్, సీట్లపై తువాళ్లు కప్పడం మర్చిపోవద్దు. తువాళ్లపై నీటిని చల్లడం వల్ల మరింత చల్లదనం అందుతుంది. ఈ పద్ధతులు కారు లోపల భాగం వేడెక్కకుండా చూడటానికి ఎంతో సహాయపడతాయి. బయట గాలి కారు లోపలకు వెళ్లడానికి వీలుగా, లోపలి భాగం వేడెక్కకుండా ఉండేందుకు కొద్దిగా కిటికీల తెరవడం చాలా మంచిది. దీనివల్ల లోపలి గాలిబయటకు, బయట గాలి లోపలకు వెళ్లి ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. ఇటీవల సౌరశక్తితో పనిచేసే ఫ్యాన్లు ఎక్కువగా తయారవుతున్నాయి. వాటిని కారులో ఏర్పాటు చేసుకోవడం వల్ల ప్రయోజనం కలుగుతుంది. ఇంజిన్ ఆఫ్‌లో ఉన్నప్పుడు క్యాబిన్ ఉష్ణోగ్రతను సరిచేస్తాయి. ఎండలో పార్కు చేసిన సమయంలోనూ ఉపయోగపడతాయి.



వాణిజ్యం

# ఆన్‌లైన్ మోసాలకు ఎయిర్‌టెల్ చెక్

**ముంబై, మే 18:** భారతదేశంలో ప్రముఖ టెలికం కంపెనీ భారతీ ఎయిర్‌టెల్ అన్ని కమ్యూనికేషన్ ప్లాట్‌ఫామ్స్‌లో హానికరమైన వెబ్‌సైట్లను రియల్ టైమ్‌లో గుర్తించి బ్లాక్ చేసేలా కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఏఐ ఆధారంగా తీసుకున్న ఈ పరిష్కార చర్యలు ఎస్ఎంఎస్, ఈమెయిల్, ఓటీటీ మెసేజింగ్ యాప్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌తో సహా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ ద్వారా యాక్సెస్ చేసే ప్రమాదకరమైన లింక్లను గుర్తించి బ్లాక్ చేస్తుంది. ముఖ్యంగా ఆన్‌లైన్ మోసాల నుంచి వినియోగదారులను రక్షించడం లక్ష్యంగా ఈ కీలకచర్యలు తీసుకున్నారు. ఎయిర్టెల్‌మొబైల్, బ్రాడ్‌బ్యాండ్ నెట్వర్క్స్‌లో ఇంటిగ్రేట్ చేసిన ఈ సేవ అదనపు ఖర్చు లేకుండా అందరు వినియోగదారు లకు ఆటోమేటిక్‌గా అందుబాటులో ఉంటుంది. హానికరమైన వెబ్ సైట్ గుర్తించినప్పుడు వినియోగ దారులు బ్లాక్‌ను వివరించే నోటిఫికేషన్ పేజీకి మళ్లించి ఆ పేజీ క్లోజ్ అవుతుంది. భారతదేశం అంతటా సైబర్ మోసం బాగా పెరిగిపోతున్న నేపథ్యం లో ఈ చర్య తీసుకున్నామని ఎయిర్‌టెల్ ప్రతినిధులు చెబుతున్నారు. ముఖ్యం గా డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్‌ను ఉపయోగించి స్కామర్లు ఎక్కువగా దోపిడీ చేస్తున్నారు. సాంప్రదాయ ఓటీపీ దొంగతనం, స్పామ్ కాల్స్‌కు అతీతంగా హానికరమైన లింక్లను ఉపయోగించే అధునాతన పథకాలు ఇప్పుడు మిలియన్ల మంది వినియోగదారులను లక్ష్యంగా చేసుకుంటున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ మోసాలను అరికట్టేందుకు ఎయిర్టెల్ ఇంజనీర్లు ఏఐను ఉపయోగించి రియల్‌టైమ్ డొమైన్ ఫిల్టరింగ్‌ను నిర్వహించే మల్టీలెవల్ నిఘా వ్యవస్థను అభివృద్ధి చేశారు. ఇది వెబ్ ట్రాఫిక్‌ను గ్లోబల్ రిపోజిటరీలతో ఎయిర్టెల్ అంతర్గత డేటాబేస్లో క్రాస్‌రిఫరెన్స్ చేస్తుంది. ఇలాంటి చర్యలతో వినియోగదారులు మోసపోతామనే ఆందోళన లేకుండా ఇంటర్నెట్ బ్రౌజ్ చేయడమే తమ లక్ష్యమని ఎయిర్‌టెల్ ప్రతినిధులు చెబుతున్నారు. ఆరు నెలల ట్రయల్స్ తర్వాత కచ్చితత్వంతో కూడిన బ్లాకింగ్ సిస్టమ్‌ను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొచ్చారు.




# ఈ వారం కొత్త ఐపిఓలు ఇవే..

**న్యూఢిల్లీ, మే 18:** ఆటో విడిభాగాల కంపెనీ బెల్‌రైజ్ ఇండస్ట్రీస్ పబ్లిక్ ఇష్యూ ఈ నెల 21న ప్రారంభం కానుంది. 23న ముగియనున్న ఇష్యూకి రూ.85-90 ధరల శ్రేణిని ప్రకటించింది. ఇష్యూలో భాగంగా రూ.2,150 కోట్లుగా నమోదైంది. కంపెనీ ప్రధానంగా ఆటోరంగంలోని సేఫ్టీ క్రిటికల్ సిస్టమ్స్‌ను రూపొందించడంతో పాటు, ఇతర ఇంజినీరింగ్ సొల్యూషన్స్ అందిస్తోంది. టెక్స్‌టైల్ తయారీ కంపెనీ బొరానా వీవ్స్ పబ్లిక్ ఇష్యూ ఈ నెల 20న ప్రారంభం కానుంది. 22న ముగియనున్న ఇష్యూకి రూ.205-216 ధరల శ్రేణి ప్రకటించింది. ఇష్యూలో భాగంగా 67.08 లక్షల ఈక్విటీ షేర్లను కొత్తగా జారీ చేయనుంది. తద్వారా రూ.145 కోట్లు సమీకరించే యోచరలొఓ ఉంది. 19న యాంకర్ ఇన్వెస్టర్లకు షేర్లను విక్రయించనుంది. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం 69 షేర్లకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇష్యూ నిధులను కొత్త తయారీ యూనిట్ ఫైనాన్స్ వ్యయాలతో పాటు, వర్కింగ్ కేపిటల్, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వెచ్చించనుంది. గుజరాత్‌లోని సూరత్ వద్ద ఏర్పాటు చేస్తున్న యూనిట్ ద్వారా గ్రే ఫ్యాబ్రిక్‌ను ఉత్పత్తి చేయనుంది.




# సాలరీ అకౌంట్‌తో ప్రయోజనాలెక్కువే..

**ముంబై, మే 18:** చాలా మందికి బ్యాంకు అకౌంట్లు ఉంటాయి. అయితే కొన్ని ఖాతాల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. కానీ చాలా మందికి తెలియవు. బ్యాంకు అందించే వివిధ రకాల ఖాతాలు ఉన్నాయి. వీటిలో కరెంట్ ఖాతా, ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతా, సేవింగ్స్ ఖాతా మొదలైనవి ఉన్నాయి. సాధారణంగా చాలా మందికి పొందుపు ఖాతాల ఉంటాయి. మీరు ఆ అకౌంట్‌ను సాలరీ అకౌంట్‌గా మార్చుకోవచ్చు. ఇదిలా ఉండగా, సాలరీ అకౌంట్‌తో చాలా ప్రయోజనాలు ఉంటాయంటున్నారు నిపుణులు. ఆ ప్రయోజనాలు చాలా మందికి తెలియవు. దీనివల్ల ప్రజలు సాలరీ అకౌంట్‌ను నిర్వహించడానికి భయపడుతుంటారు. సాలరీ అకౌంట్ కింద ఓవర్‌డ్రాఫ్ట్ ప్రయోజనం ప్రజలకు లభిస్తుంది. ఓవర్‌డ్రాఫ్ట్ అంటే అత్యవసర పరిస్థితుల్లో మీరు ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకోవచ్చు. అంటే మీ అకౌంట్‌లో డబ్బులు లేకున్నా ఓవర్ డ్రాఫ్ట్ ద్వారా కొంత అమోంట్‌ను పొందవచ్చు. ఓవర్‌డ్రాఫ్ట్ సద్వినియోగం చేసుకున్న తర్వాత అత్యవసర పరిస్థితుల్లో మీరు డబ్బు అప్పుగా తీసుకోవాల్సిన అవసరం ఉండదు లేదా క్రెడిట్ కార్డును ఎక్కువగా ఉపయోగించాల్సిన అవసరం ఉండదు. చాలా బ్యాంకులు సాలరీ అకౌంట్‌లకు బీమా కవరేజీని కూడా అందిస్తున్నాయి. మీరు దీని కింద ఆరోగ్య బీమా తీసుకుంటే ఆకస్మిక వైద్య ఖర్చుల గురించి మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఆరోగ్య బీమా వల్ల కూడా అనేక ప్రయోజనాలు ఉన్నాయి. నేటి కాలంలో వైద్య ఖర్చులు పెరుగుతున్నాయి. ఈలోగా బీమా మాత్రమే ఉపయోగపడుతుంది. అయితే, దీని కోసం మీరు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. మీ వేతనం అంత కాకపోతే ప్రభుత్వం రూ. 5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమాను కూడా అందిస్తుంది. ఇది ఆయుష్మాన్ యోజన ద్వారా లభిస్తుంది. అయితే, ఈపథకం ప్రయోజనాలను పొందడానికి ఒక జీతం నిర్ణయించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.